రక్తజ్వాల

రెండవ భాగము

మొదటి ప్రకరణము.

శాంత వాఙ్మూలము.

వేంకటేశ్వరుని వాఙ్మూలము పూర్తియైన తరువాత, శాంత పిలువఁబడెను. ఆమె, భీతినందిన మొగముతోడను, తొట్రుపడుచుండిన పాదములతోడను, వచ్చి నిలువఁబడెను. ఆమె విపరీతభయమొందిన స్థితిని గాంచి యచ్చటనున్న వారందఱును జాలిపడిరి. ప్రభుత్వన్యాయవాది సకరుణముగ నామెను గాంచి యిట్లనియెను.

"అమ్మా! సహజముగ బలహీనవును, భీతచిత్తవును అగు నిన్ను చాల శ్రమపెట్టి యీస్థలమునకు బిలువనంపి, నీ సాక్ష్యమును కోరి శ్రమపెట్టవలసినందులకు మేము చాల విచారపడుచున్నాము. ఐనను ఈకార్యము మాకనివార్యమగుటచే నిట్లు గావింపవలసివచ్చినది. చౌదరిగారి హత్యాసందర్భములు మిగుల నభేద్యములై యుండుట వలన, తగినంత సాక్ష్యమును విచారించిన యెడల ఎవరిసాక్ష్యమువలనైన కొంతరహస్యము భేదింపఁబడఁగలదేమోయను నాశతో నున్నాము. కావున మీకు తెలిసిన విషయములను దాచకుండ మా కెఱిగింప వేడుచున్నాము."

శాం—అచ్చటచ్చట లోకులు చెప్పుకొనుచున్న వదంతులను వినుట తప్ప నాకీవిషయ మేమియుఁ దెలియదు.

న్యా—చౌదరిగారు హత్యచేయఁబడినమాట మీ కెప్పుడు తెలిసినది?

శాం—శనివారమునాటి యుదయమున సత్యవతి స్వయముగా నావద్దకు వచ్చి తనమేనమామ హత్యచేయఁబడెనని చెప్పునంతవఱకును నా కేమియుఁ దెలియదు.

న్యా—అంతకు పూర్వమందు మీరేవార్తను లేశమైనవిన లేదా?

శాం—నే నెట్లు వినఁగలను? అంతవఱకును నేను నా శయ్యనుండి లేవనైన లేదే?

న్యా—అప్పటికెన్నిగంటలైనది?

శాం—సుమారు తొమ్మిదిగంటలు దాటియుండును?

న్యా—మీరు ప్రతిదినమును అంత ప్రొద్దెక్కినదాక నిద్రించుచునేయుందురా? లేక ఆదినమున మాత్రమే నిద్రలేచుటకు ప్రొద్దెక్కెనా?

శాం—ఆదినమున మాత్రమే యంత ప్రొద్దెక్కెను.

న్యా—అందులకేమైన కారణము గలదా?

శాం—ఆ పూర్వపురాత్రి నాకు సరిగ నిద్రపోకపోవుటయే కారణము.

న్యా—పూర్వపురాత్రి మీ కేల సరిగ నిద్రలేదు?

శాం—నిద్రపట్టలేదు. అంతేకారణము!

న్యా—అంతే కారణమా? మీ రెచ్చటికైన నరిగియుంటిరా?

శాం—ఎచ్చటికేగుదును? నా కెచ్చటికేగవలసిన పనులును లేవు.

న్యా—శుక్రవారము నాటి సాయంత్రము మీరును వేంకటస్వామి రావుగారును కలసి యెచటికైన వాహ్యాళి కరుగఁ దలంచియుంటిరా?

శాం—ఔను. తలంచియుంటిమి.

న్యా—తుదకు వెళ్ళితిరా?

శాం—లేదు.

న్యా—ఏల వెళ్ళలేదు?

శాం—ఆసమయమున నాతఁడు వేరొకపనిమీద నగరమునకుఁ బోయియుండెను.

న్యా—వేరొకపనిమీదననగా - లక్ష్మీనగరమునకా?

శాం—ఏమో—నాకు తెలియదు.

న్యా—అమ్మా! మీరు నన్ను మోసగింపఁదలంచి అబద్ధమాడు చున్నారు. అతఁ డెచ్చటి కేగెనో మీరు బాగుగ నెఱింగియుంటిరి! మీరును ... ...

శాం—నేనా?—ఆయన పోబడి నెఱుఁగుదునా? అబద్ధము! పర్యాబద్ధము!

న్యా—కాదు. అబద్ధ మెన్నఁడును కాదు. మీరు వేంకటేశ్వర రావుగా రెచ్చటి కరిగినదియు నెఱింగియుంటట మాత్రమే కాక ఆయ నను రహస్యముగ నెంబడించికూడ నుంటిరి, ఆయన యేమిచేసెనో దాని నెల్ల తెలిసికొనియుంటిరి!

శాం—మీరు కేవల మన్నృతాలాపముల నాడుచున్నారు! అసహాయురాలను నాయందు నానిన్నై న నాపై నభూతకల్పనలను గావించు చున్నారు. ఇది యంతయు కల్పనకథ- ప్రమాణరహితమైన పుక్కిటి పురాణము! ఇట్లు చెప్పుటవలన మీ యుద్దేశమేమి?

న్యా—మీరు ఊరక లేనిపోని గంద్రగోళముచేయుచు బుకా యించి తప్పించుకోనఁ జూచినందువలన లాభమేమియును లేదు. ఇవి యన్నియు ప్రమాణరహితములని మీరు తలంచినట్లున్నారు. కాని అది వట్టిభ్రమ—నాపలుకుల కన్నిటికి, కావలసినన్ని ప్రమాణ ములు గలవు! మీరు రహస్యమును దాచినందువలన లేనిప్రమాద మును స్వయముగ దెచ్చుకొందురు. ఇప్పటికే మేమీ యభియోగము నకు సంబంధించిన సాక్షులను చాలమందిని విచారించితిమి. అంద రును సత్యమును వచించిరి. మీరుమాత్రము దాచినందువలన నేమి లాభము! మీరు సత్యమును దాచుటకు ప్రయత్నించినందువలన, నిర్దోషియగు మీసన్నిహితబంధువుఁ డొకఁడు నిష్కారణముగ నురి కంబమున కెక్కింపఁబడును. అప్పుడు మీరు పొందు పశ్చాత్తాపము వలన నెట్టిశుభమును గలుగబోదు. ఎఱింగినంతవఱకు — చూచినంత వఱకు—సత్యమును వక్కాణింతురేని, మేము నిజమైన హంతకుని గన్గొని నిరపరాధులపైనుండి నేరమును తొలగింపఁగలము. ఆలోచించు కొని, నిజమైనసంగతుల నెఱిగింపుఁడు,

న్యాయవాది ప్రయోగించిన యీదారుణాస్త్రము శాంతపై బాగుగ పనిచేసెను. ఆమె యాతని పలుకులు విని గడగడ వణకి పోయెను. ఆమె యావేగముతో,

"ఎవరు? ఎవరరికింబడుమున కెక్కింపబడుదురు? నా బంధువుఁడగు నానిర్దోషి యెవ్వఁడు!" అని యడిగెను.

న్యా—ఆ నిర్దోషులెవ్వరని యడుగుచున్నారా? మీ సోదరుఁడగు నాథునిని కావచ్చును, వేంకటేశ్వరరావు కావచ్చును. లేక ఇరువురను కావచ్చును.

శాం—(గద్గదదుఃఖ స్వరమున) అన్యాయము! వారేమియు నెఱుంగరు! వారు ద్రోహులు కారు! వారు నిష్కారణముగ నురికంబమున కెక్కుదురా? ఇందులకు ప్రతిహాతము లేదా?

న్యా—అందులకు ప్రతిహాతముగలదు అది మీసాక్ష్యముపై నాధారపడియున్నది. మీ రెంత నిజమైన వర్తమానమును మాకెఱిగింతురో అంతసులభముగ వారిపైగల హత్యాద్రోహము తొలగింపబడఁగలదు.

శాంత యాపలుకులను విని మొగమునకు చేలాంచలమునడ్డము చేసికొని లోలోన శోకింపఁదొడఁగెను. ఆమెస్థితినిఁగాంచి యందఱును జాలిపడిరి. ఆసమయమున, వేంకటేశ్వరరావు లేచి, వినయముతో, న్యాయవాదినిఁ గాంచి

"అయ్యా! శాంతను మీరు నిర్నిమిత్తముగ శ్రమపెట్టి నందువలనఁ బ్రయోజనమేమి? ఆమె కేమియుఁ దెలియదు. ఇంతటితో వదలి వేసిన శ్రేయముగ నుండును." అనిపలికెను.

న్యా—మీరు కూర్చుండుఁడు. శాంత యన్నివిషయముల నెఱుంగును. ఆమె తననోటనే—సర్వవృత్తాంతము నెఱిగింపఁగలదు. కొంచె మామెకు శ్రమయగుననుట నిజమే. కాని ఆమె యూరక శ్రమపడుట అవివేకము, నిజమును వెల్లడించినందువలనఁ గలుగు నష్టమేమి?

అనతికాలములోనే శాంత, దుఃఖమునుండి తెప్పరిల్లెను. ఆమె కన్నులు తుడుచుకొని ప్రశాంతస్వరమున, "అయ్యా! నేను నిజము

వచించినయెడల నాబంధువులు శిక్షనుండి తప్పింపఁబడుదురా?" అని యడిగెను.

న్యా—ఏలతప్పింపఁబడరు? నిశ్చయముగ తప్పింపఁబడుదురు.

శాం—అట్లయిన మీప్రశ్నలకన్నిటికి సదుత్తరములనిచ్చెదను

న్యా—ఆసాయంత్రము వేంకటేశ్వరరావు మిమ్ము విడిచి పోయినపిదప మీ రేమి చేసితిరి!

శాం—ఆయన నన్ను విడిచి వెళ్లుచుండఁగా, జేబులోని యొక చిన్న చీటి క్రిందఁబడెను. ఆసమయమునం దాతఁడు తనచేతిరుమాలును దీసి మొగము తుడుచుకొనుచుండఁగా క్రిందఁబడినది. కాని యాయన దానిని గమనింపకుండగనే వెడలిపోయెను. తరువాత నేను దానిని దీసి చదివి యాశ్చర్యపడితిని. ఆచీటి వేంకటేశ్వరునకు సత్యవతిచే వ్రాయబడియుండెను. ఒకానొక ముఖ్యమైన రహస్యవిషయమును తా నాతనితో ప్రసంగింపదలచియుండెనుగనుక ఆసాయంకాలము తప్పక తన్ను వచ్చి కలసికొమ్మని యామె వ్రాసినది. నాయన్నను ప్రేమించి ఆయనను చేపట్టఁదలఁచిన సత్యవతి—వేంకటేశ్వరునితో రహస్యముగ నాసాయంకాలమునం దేమి సంభాషించునో తెలిసికొనవలయునను కుతూహల ముదయింపగా, నేనును ఆయన ననుగమించి, చౌదరిగారి యింటికిఁబోయితిని. అప్పుడు గాలియు వానయు వచ్చుటనంభవించెను. ఉపవనమునందలి డాబాయింటిలోని ముందరిభాగమున వారు సంభాషించుచుండగా, వెనుకభాగమునుండి నేను వారి సంభాషణమునందలి ప్రత్యంశమును, ఆలకించితిని.

న్యా—మీ రేమి యాలకించితిరో దాని నంతను, నెమ్మదిగా జ్ఞాపకముచేసికొని నాకు చెప్పఁగలరా?

శాం—మొత్తముమీఁద వారు ప్రసంగించిన ప్రత్యంశమును, నాసోదరుని గుఱించియే యైయుండెను.

న్యా—ఆయంశము లేవో మాకు విపులముగా తెలుపవలెను.

శాం—అంతకుపూర్వమే నాయన్న సత్యవతి కొకలేఖ వ్రాసి, యుండెను. తన్ను వివాహమాడుటకు సత్యవతి యభిలషించినయెడల,

ఇంటియందు బహిరంగ వివాహము జరుగుటకు మేనమామగారి యాటంకము గలదు గావున రహస్యముగ ఇల్లు విడిచివచ్చి ఆనాటిరాత్రి 9 గంటలకు తన్ను దుమ్మగూడెము కాలువయొద్దను కలసికొమ్మనియు అచ్చటనుండి రహస్యముగ పారిపోయి కుమారస్వామి యాలయము నందు వివాహ మొనరించుకొనవచ్చుననియు నాయన్న వ్రాసియుండె నని సత్యవతి వేంకటేశ్వరునితో జెప్పుటను నేను వినియుంటిని.

న్యా—తరువాత?

శాం—ఆయుత్తరమునందు నాయన్న సూచించిన నిర్ణయ మున కంత శీఘ్రముగ దేనినిగాని, సత్యవతి నిర్ణయించుకొనం జాలక పోయెను. ఆమె యారాత్రి కాలువయొద్దను తాను వెళ్ళి నాయన్నతో సంభాషించుటకు మారుగా తన యభిప్రాయముల నాతని కెఱింగించి శాంతచిత్తునిగాం జేయుటకై వేంకటేశ్వరుని వెళ్ళి మాటాడవల సినదని ప్రార్థించెను.

న్యా—అందుల కాతం డనుమతించెనా?

శాం—లేదు; ఆతం డామెనుగాంచి తానువెళ్ళి మాటాడుటకు మారుగా సత్యవతియే వెళ్ళుట సముంజసమనియును, జన్మదినోత్సవము నాడు సత్యవతిచే గూడ కొంతవఱ కవమానింపంబడిన నాయన్న, తానుకోరినను సత్యవతివచ్చి కలుసుకొన్న యెడల తాను సంకల్పించిన దారుణకార్యము నొనర్ప సాహసింపవచ్చు ననియును వేంకటేశ్వరుం డామెకు బోధించెను.

న్యా—"తాను సంకల్పించిన దారుణకార్య" మనుమాట కర్థ మేమి? అప్పటికి నీయన్న యెట్టి దారుణకార్యమును సంకల్పించి యుండెను?

శాం—ఆత్మహత్య—

న్యా—అట్లు నీవే యర్థము చేసికొంటివా, వారిసంభాషణమున నట్టి యర్థము వివరింపంబడియెనా?

శాం—లేదు, నే నట్లుతలంచితిని, తలంచుట మాత్రమే కాదు నాయన్న నిజముగా నట్టి భావములోనే యుండెను.

న్యా—దారుణకార్యమను మాటకు "చౌదరిని హత్యచేయుట అను నర్థమేల కాంగూడదు.

శాం—కాదు. ఎన్నటికిని కాంజాలదు; నాయన్న యట్టి సంకల్పమును స్వప్నమునందైన నొనర్పలేదని చెప్పంగలను. ఆ దినమున నలువురిలో అనమానింపంబడినప్పటి నుండియును, అతండు చాల విరక్తుండై యుండెను. సత్యవతి తన్ను వివాహమాడుట యందొకటి స్వల్పనిరాకరణమును జూపినను నా శోపమునం డాత్మహత్య చేసికొనం గృత నిశ్చయుండై యుండెను.

న్యా—సత్యవతి జన్మదినోత్సవమునాడు నీ యన్నతోపాటుగా, మరియొక రెవ్వరైనను చౌదరిని చంపెదనని భయపెట్టినట్లు నీవు వినియుంటివా?

ఆ ప్రశ్న నాలకించి శాంత ముఖమున భయలక్షణములను గన్పరచెను. ఆమె యొకమారు వేంకటేశ్వరుని ముఖము వంకనుం జూచెను. కాని యాతండప్పుడు తలవంచుకొనియుండెను. ఇదియంతయు జూచి న్యాయవాది, "అమ్మాయీ! అతని యభిప్రాయము నెఱుంగవలయునను వృథాప్రయత్నము నీ కేల? నీ వెఱింగిన దానిని మాత్రమే నీవు చెప్పవలెను!" అనిపలికెను.

శాం—(కంపిత స్వరమున) ఆ సమయమునందు, నా యన్నయు, ఆయనతోపాటుగా ఆయన మిత్రుండైన వేంకటేశ్వరుండునుగూడ చౌదరి యెడల మిగుల క్రోధముం బూనియుండిరి. అందుచేత, తాత్కాలికమైన క్రోధావేశముచే నొడలు తెలియని స్థితియందు వేంకటేశ్వరుండు గూడ అట్లే పలికియుండెనని నాకు జ్ఞాపకము.

న్యా—అట్లయిన పరిస్థితులను బాగుగ నాలోచించిన యెడల చౌదరిని చంపెదనని పలికియుండిన వేంకటేశ్వరుండు చౌదరి యింట నుండిన సమయమునందే అతండు హత్యచేయంబడుట సంభవించి యుండెను గదా! దీని కెట్టి యర్థమును చెప్పవలసి యున్నది?

శాం—(గద్గదకంఠముతో) ఏమేమీ! అట్లయిన, ఆరాత్రి వేంకటేశ్వరుండు చౌదరిని ఖూనీచేసెనని మీరు సర్ధారణ చేయుదురా?

న్యా—నే నెట్టి నిర్ధారణయును చేయుటలేదు. సంఘటనములను బట్టి భావించుటకు వీలుగలదా లేదా యని నీయభిప్రాయము నడుగు చున్నాము.

శాం—అసంభవము — అన్యాయము—అట్లు భావింపవీలు లేదు. ఈమణ్మాత్రమైనను వీలులేదు.

తరువాత న్యాయవాది రెండు రివాల్వరులను దీసి యామెకు జూపుచు "ఇవి యెవ్వరితుపాకులో గుర్తింపఁగలవా?" అని యడిగెను. శాంత ఆశ్చర్యముతో వానిని గాంచి "ఇందొకటి నాది; రెండవది వేంకటేశ్వరునిది. నా రివాల్వరును నేను పోగొట్టుకొనియుంటిని. అది మీ కెచ్చట లభించెనో నా కాశ్చర్యకరముగ నున్నది.

న్యా—వీనిలోని యొక్కొక్కదానియం దొక్కొక్కతూటా ఖర్చుపడియున్నది. తన తుపాకిలోని యొకతూటాను తా నుపయోగించినట్లు వేంకటేశ్వరరావుగారు సమ్మతించియున్నారు. ఇఁక నీ తుపాకిలోని తూటా యేసందర్భమున ఖర్చుపెట్టఁబడెనో దానిని నీవే చెప్పవలెను.

ఈ ప్రశ్నకు శాంత యేమియుఁ బ్రత్యుత్తర మొసంగలేదు. ఆమె దుఃఖముతో తల వంచుకొని నిలువఁబడెను.

న్యా—వేంకటేశ్వరుడు తుపాకి ప్రేల్చుటచేతనే చౌదరి మరణము మేల సంఘటిల్లియుండఁగూడదని నే నడుగుచున్నాను.

శాం—తటాలున తల యెత్తి యుత్తేజితస్వరమున 'అది యెన్నడును సంభవము కాఁజాలదు; సత్యవతీ వేంకటేశ్వరుల సంభాషణానంతరమున సత్యవతి, నాయన్నను కలసికొనుటకు సమ్మతించి కాలువ దగ్గఱకు వెళ్లెను. వేంకటేశ్వరుఁడు కొంతసేపటివఱకందే కూర్చుండి తరువాత వెడలిపోవుటకై లేచి, నాల్గడుగులు వేసినతోడనే చౌదరి గారి యింటియందుంటలి శునకము వచ్చి యాతని వెంబడించెను. వేంకటేశ్వరుఁడు శునకమునకు భీతిల్లి, స్వప్రాణరక్షణార్థమై తుపాకిని ప్రేల్చెను. అంతవరకును చౌదరి బ్రతికియుండుటను నేను స్వయముగాఁ జూచితిని.

న్యా--అప్పుడు చౌదరి యేమిచేయు చుండెను, ఎచ్చటనుండెను?

శాం—కుక్క మొఱుగుటయు, తుపాకి చప్పుడగుటయు నాలకించి, చౌదరి తన కిటికీ తలుపును దెఱచుకొని, బయటకుఁ జూచు చుండెను.

న్యా—ఆసమయమున, వేంకటేశ్వరుఁడు ప్రేల్చిన తుపాకి గుండు—అప్పుడే కిటికీతలుపును తెఱచి బయటకుఁ జూచుచుండిన చౌదరికి తగులుటచేత ఆతఁడేల మరణించి యుండఁగూడదు?

శాం—లేదు—లేదు—వేంకటేశ్వరుని తుపాకిదెబ్బ చౌదరికి తగిలి యుండలేదు. అది కిటికీ కమర్పఁబడిన అద్దమునకు తగులుటచేత అది స్వల్పముగ బ్రద్దలయి యుండెను.

న్యా—వేంకటేశ్వరుఁడు తుపాకి ప్రేల్చిన సమయమున నీ వాతని నంకకుఁ జూచు చుంటివా?

శాం—లేదు. అప్పటికి నేనింకను డాబా యింటి గదిలోనే యుంటిని.

న్యా—అట్లయిన నాతఁడు శునకముపైననే తుపాకిని గుఱిపెట్టి కాల్చియుండెనో—చౌదరిపైననే గురిపెట్టి కాల్చి యుండెనో నీవెటు చెప్పఁగలవు?

శాం—చెప్పఁగలను. నేను ధృఢముగా చెప్పఁగలను. ప్రమాణముచేసి చెప్పగలను. వెంకటేశ్వరుఁడు చౌదరినంకకు గుఱిపెట్టి కాల్చి యుండలేదు. వేంకటేశ్వరుని దెబ్బకు చౌదరి మరణించి యుండలేదు.

న్యా—ఎట్లు చెప్పఁగలవు? అందుల కేమి ప్రమాణము గలదు?

న్యాయవాది యొక్క తీవ్రమైన నిర్బంధసహిత వాదము నాలకించి శాంత మిగుల నాందోళితయై దుఃఖితయై పోయెను. గద్గదకంఠయై మిగుల నావేశముతో—మహోన్మాదయుతురాలువలె వణకినపుష్పాంకురసుమలతవలె వణకుచు,

"అయ్యా! అందులకు నేనెట్టి ప్రమాణమును చెప్పలేను—కాని—వేంకటేశ్వరుని తుపాకి దెబ్బవలన చౌదరి మరణింపలేదని చెప్పగలను! అందులకు కారణ మేమనఁగా—ఇప్పుడు మీరు వాదించు

విధమును బట్టిచూడగా—ఎట్లయినను వేంకటేశ్వరునిపై నీ హత్యాపరాధమును మోపదలంచినట్లున్నారు. అందువలన గత్యంతరము లేక సర్వమును వెల్లడించుచున్నాను. చౌదరి కిటికీ తలుపును తెఱచి బయటకుఁ జూచి, శునకభీతిచే పలాయితుడగుచున్న వేంకటేశ్వరునిపై తుపాకిని పేల్చెను. ఆ ఘోరకార్యమును నా కన్నులతో,జూచి సహింపజాలక—నేను—నేను...(మరింత దుఃఖముతో) నా తుపాకిని గుఱిపెట్టి చౌదరిపైఁగాల్చితిని. అందువలన చౌదరి మరణించియుండెను. చౌదరిని హత్యచేసినది నేనుతప్ప మరియెవ్వరును కారు, కారు—" ఇంతవఱకు మాటాడి ఇక మాటాడజాలక శాంత పొంగి పొరలివచ్చు దుఃఖము చేతను ఆవేశముచేతను గడగడ వణకుచు—నేలపైఁ బడి మూర్ఛనందెను.

రెండవ పరిచ్ఛేదము.

విశ్రాంతి సమయము.

శాంత పలికిన పలుకులతో—న్యాయవాది సుంతయు, తలక్రిందులైపోయెను. ఆమె చౌదరిని నేనే ఖూనీచేసితినని యొప్పుకొనిన యొప్పుదల, యచ్చటనున్న పరిషజ్జను లందఱి చెవులలోను మారుమోగుచుండెను. వారి భావములు వివిధమార్గములంబోవుచు, అనేక యోచనలకు తావొసంగెను. శాంత వాక్యములమువలన వారికి గల్గిన తత్తరపాటు శాంతినందినపిదప శాంత స్థితి వారికి గోచరించెను. సమయమునకు డాక్టరు గూడ సమీపముననే యుండుటచేత వేంకటేశ్వరుని సహాయముతో— శాంతకు తగు చికిత్సనొనరింప డాక్టరును రావుసాహేబుగారు ప్రార్థించిరి.

అప్పటికి మూడుగంటల సమయమయ్యెను. నవనాగరిక సాంప్రదాయానుసారముగ వారి కందఱకును తేనీటిని సేవింపదగిన వేళ యయ్యెను. రావుసాహేబుగారే వారి యందఱను తేనీటి ఫలాహారములచే సత్కరించెను. రావుసాహేబుగారును, గోవిందరాయ జనార్ధ

నులును, ప్రభుత్వన్యాయవాదియు, ప్రత్యేకస్థలమునఁగూర్చుండి తేసీరు సేవించుచుండిరి. అప్పుడు వారికీ క్రింది సంభాషణ జరిగెను.

రావు—శాంత యొప్పుదల విషయమై మీయభిప్రాయ మేమి?

న్యా—ఆమె చెప్పిన తుది వాఙ్మూలమంతయు సత్యబద్ధమై యున్నదనియే నా నమ్మకము. చౌదరిని తానే ఖూనీచేసినట్లీ బాలిక మొదటినుండియు నమ్మియున్నది. ఈయాందోళనమునకు—ఈమనో దౌర్బల్యమునకును ఆనమ్మకమే కారణము. తన తప్పుసాక్ష్యమువలన తాను హృదయపూర్వకముగ ప్రేమించిన వేంకటేశ్వరరావునకును, తనసోదరునకును శిక్ష కలుగునేమోయను ననుమానముచేత, వారిని రక్షించునిమిత్తమై—తాను శిక్షకు బాల్పడుటకైనను సమ్మతించి నిజము నెఱింగించి—తానే హత్యచేసినట్లామోదించినది. వేంకటేశ్వరు నీబాలిక నిర్వ్యాజముగ ప్రేమించియున్నదనుట మాత్రము నిజము.

గోవిం—అట్లయిన శాంతవలననే చౌదరి ఖూనీచేయఁబడెనని మీరు తలంచుచున్నారా?

న్యా—ఆసంగతిని తామే సిద్ధాంతపఱుపఁగల సమర్థులు.

గో—శాంత, తుపాకిని ప్రేల్చిన కారణమున ఖూనీజఱిగి యుండ లేదని నేను నిశ్చయముగ వచింపఁగలను. ఈ బాలిక సహజముగ దుర్బలహృదయ. తన ప్రియుని చౌదరి చంపునేమోయని భీతిల్లినందువలనఁ గల్గిన తాత్కాలిక సాహసమువలన నీమె చౌదరిని ప్రేల్పఁగల్గినది. కాని యాదెబ్బ చౌదరికి తగిలెనో లేదోకూడ ననుమానమే! శాంతమాత్రము తనదెబ్బకే చౌదరి మరణించెనని నమ్మియున్నది. ఆదినమునుండియు నీమె యస్తిమిత హృదయముతో తల్లడిల్లిపోవుచున్నది. పాపభీతి యీమెను బట్టుకొన్నది. సాహసముచాలని యొక యబల ఖూనీచేయుటయనిన సామాన్యవిషయము కాదు.

న్యా—ఈమె కాల్చిన దెబ్బకు చౌదరి మరణింపలేదనుటకు నిర్ధారణకలదా?

గో—కావలసినంత యున్నది. మృతవ్యక్తి శరీరమునందు రెండు గాయములు కలవు. అందుచేత ఒకదెబ్బకే యాతఁడు చావ

లేదనుట స్పష్టమేకదా! ఐనను దుస్తులపై నొక్క రంధ్రమేయున్నది. మృతవ్యక్తి ఒక్కదెబ్బతినినపిదప దుస్తులనుమార్చెనని మన మింత వఱకు నిర్ధారణ చేసితిమి. డాక్టరుగారికి శోధనవలన దెబ్బతగిలిన వెంటనే మరణము కలిగెనని తెలిసినది—శాంత దెబ్బవలననే మరణము కల్గియుండినయెడల; వెంకటేశ్వరుని దెబ్బతగిలినతరువాత, మృతవ్యక్తి తనదుస్తులను మార్చుటకును, తరువాత శాంత దెబ్బతిని మరణించుట కును సావకాశ మెక్కడనున్నది? ఈపరిస్థితులకు సంబంధమును కలుప వలసివచ్చినయెడల తొమ్మిదిగంటలకు పూర్వమే మృతవ్యక్తి యొక సారి దెబ్బతినియుండెననియును, నడుమ కాల్పబడిన వేంకటేశ్వరుని దెబ్బ చొదరికి తగులనే లేదనియు, ఈలోపల నాతడు దుస్తులను మార్చియుండుననియును తరువాత శాంత తుపాకి పేల్చిన వెంటనే వ్యక్తి మరణించి యుండుననియును నిర్ధారణ చేయవలసియున్నను. కానను, అందుల కొక బలవత్తరమైన ప్రతిబంధకము గలదు. లక్ష్మీదేవి రాజారావును, ఇచ్చట సాయంత్రమునుండి యున్నారు. తొమ్మిది గంటల కొకసారి తుపాకి పేల్చినట్లయిన అధ్వనిని. లక్ష్మీదేవిగాని, రాజారావుగాని, వినియుండవలెను. వారివాఙ్మూలములయందు దీనికి సూచన లేవియు మనకు తెలిసి యుండలేదు. తొమ్మిది గంటలకు పూర్వమున మృతవ్యక్తి కెట్టిదెబ్బయు తగిలియుండ లేదనుట నిక్కము. వ్యక్తి మరణించుటకు కారణము—శాంత తుపాకి పేల్చిన పిదప జఱిగి యుండవలెను గాని, మనము వినిన రెండు దెబ్బలును వ్యక్తికి మరణమును గల్గింప సమర్థములు కావు.

న్యా—అట్లయినచో మనకు మఱికొంత సాక్ష్యము లభించిననే కాని, నిజము బయల్పడ దనుటయే కదా!

గో—ఔను.


న్యా—అట్లయిన, రావుసాహెబుగారి కెట్టి యభ్యంతరమును లేనియెడల ఈ దినమే విచారణపూర్తిచేసి యేదియో యొక నిర్ధార ణమునకు వచ్చుట నాయభిమతము.

రావు—నా కేట్టి యభ్యంతరమును లేదు. ఇంకను విచారణకు కావలసినంత ప్రొద్దున్నది.

న్యా—అట్లయిన మరల విచారణమందిరమునకు దయచేయుఁడు. అందఱును ఫలాహారములనుపూర్తి చేసి మరలవిచారణకుఁ గూర్చుండిరి



నాల్గవ ప్రకరణము.



సత్యవతి వాఙ్మూలము.

సత్యవతి సాక్ష్యమునకై పిలువఁబడెను. ఆమె సహజముగ గంభీరముఖభావములు గలకాంత. ఆమెకడ తగినంత యాత్మసంయమనశక్తి గలదు. వివేకమునతో ప్రత్యుత్తరముల నొసంగుబలమును. ఆమె వ్యక్తియందుకొంతస్వతంత్రస్వభావము గూడ స్ఫురించుచుండును. పిలువఁబడినతోడనే సత్యవతి ధైర్యసాహసములతోవచ్చి సభ్యుల యెదుట నిలువఁబడి, న్యాయవాదిచే నడుగఁబడు వివిధవిషయ ప్రశ్నాపరంపరలను ప్రతిఘటింపఁ గంసిద్ధురాలై నిలువఁబడియెను. అప్పుడీ క్రిందవిధముగ విచారణ జరిగెను.

న్యా—హత్యజరిగిన నాఁడు—అనగా లక్ష్మీవారమునాఁడు మీ యింట మీ మేనమామయు నీవును దప్ప నింకెవ్వరును లేరా?

సత్య—లేరు—మే మిద్దఱము దప్ప వేరెవ్వరును లేరు.

న్యా—ఆ రాత్రివేళ నెట్టిదైన నుపాకిశబ్దమును నీవు వినియుంటివా?

సత్య—లేదు.

న్యా—ఆ రాత్రి నీ వింట నుంటివా?

సత్య—లేను.

న్యా—నీవు బయటి కెన్నిగంటలకుఁ బోయితివి? తిరిగి యెన్ని గంటలకు మరలి వచ్చితివి?

సత్య—ఇట్టి విషమప్రశ్నలకు బ్రత్యుత్తరముల నొసంగవలసి యుండునని నే నెఱింగియున్న యెడల గడియారమును జూచుకొని జాగ్రత్తపడి యుందును.

న్యా—ఆ సాయంకాలమున, నీ వెవ్వరితో సంభాషించితివి?

సత్య—వేంకటేశ్వరునితో సంభాషించి యుంటిని.

న్యా—ఏమి సంభాషించితివి?

స—అది నా స్వవిషయమైన రహస్యము. దానిని నేను వెల్లడింప నభిలషింపను.

న్యా—ఇది నరహత్యాభియోగము. ఇట్టి భీషణ వ్యవహారమునందు నీ స్వవిషయ రహస్యమునైనను దాచుకొనుటకు వీలు లేదు. అంతయును వెల్లడి చేసియే తీరవలయును.

స—ఆ విషయము హత్యతో సంబంధించినది కాదు. దానిని నెఱింగించినను మీ కెట్టి ప్రయోజనమును కలుగదు.

న్యా—ప్రయోజనము కలుగుటయు కలుగకపోవుటయు నిర్ణయింపవలసినవారము మేము కాని నీవు కాదు. ఆరాత్రి యెట్టి తుపాకి శబ్దమునైనను నీవు వినియుంటివా?

స—వినలేదు.

న్యా—నీవు శుక్రవారమునాటి రాత్రి తొమ్మిదిగంటలకు పూర్వమున మీ డాబాయింటిలో వేంకటేశ్వరునితో, సంభాషించితివి! తరువాత నీ వెచ్చటి కరిగితివి?

స—కాలువదాటి యావలిగట్టునకుం బోయితిని.

న్యా—అచట నెవ్వరితో సంభాషించితివి?

స—ఆ సంగతి రహస్య మగుటచే నేను చెప్పజాలను.

న్యా—నీవు చెప్పుటకు నిరాకరించిన యారహస్యమును నేను చెప్పఁగలను. ఆ రాత్రి నీవు నాధమునితో సంభాషింపనరిగితివి!

స—రహస్యము నంతను మీ రెఱిఁగియుండియు న న్నేల తిరిగి ప్రశ్నించుచున్నారో నా కర్థమగుట లేదు.

న్యా—మేము రహస్యమునంతను ఎట్లు తెలిసికొనగలము? నిరూపణచేత గ్రహింపఁగల్గిన దానిని మాత్రమే గ్రహించితిమి! మేము గ్రహింపఁజాలని విషయములనే నీ వలన దెలిసికొనఁ గోరితిమి! ఆ రాత్రి నాథమునితో సంభాషించిన యనంతరమున, ఎన్నిగంటలకు నీవు మరలి యింటికి వచ్చితివి?

స—ఈ ప్రశ్న మీ రెట్లుపయోగించునో తెలియఁజేసినఁ గాని నేను ప్రత్యుత్తరము నొసంగఁ దలంచుట లేదు.

న్యా—నీవు కాలువదాటి యావలికి వెళ్ళినపిదప మీయింటి యావరణమునందు కొన్ని తుపాకులు పేలియుండెను. కాని వాని వలనమాత్రము హత్య జఱుగలేదని స్థిరపరచుకొనియున్నాము. అందు చేత హత్యకు కారణమైన దెబ్బ తొమ్మిదిదాటినపిదపనే జఱిగియుండ వలెను. నీవు మరలి యెన్నిగంటలకు వచ్చియుంటివో తెలిసినయెడల కొంత యన్వేషణమునకు వీలు కలుగఁగలదు. కావున నట్లడిగితిని.

ఆ—నేను మరలివచ్చినప్పటికి పదిన్నర దాటియుండెను.

న్యా—వచ్చినతరువాత నీమామ గదిలోనికి వెళ్ళితివా?

స—లేదు. వంటయింటిలోనుండి నాగదిలోనికిఁ బోయి పరుం టిని.

న్యా—అప్పటికి నీమామ యేస్థితియం దుండెనో నీవు గమనిం చితివా?

స—లేదు.

న్యా—తరువాత, నీమామ గదియం దెట్టి ధ్వనియైన నగుటను నీవు వింటివా?

స—లేదు. నేను పరుండినతరువాత అతిశీఘ్రముగ నిద్రపట్టెను.

న్యా—మఱునాటి యుదయమున, నీగదిలోనికి అపరాధపరి శోధకులు వచ్చియుండిరిగదా?

స—ఔను.

న్యా—వారు వచ్చుటకు పూర్వమే నీవు హత్యావిషయము నెఱింగినట్లు వారితో చెప్పినమాట నిజమేనా?

స—నిజమే!

న్యా—అవగా, శవపరీక్షాసమయమునాటి యుదయమునందు నీ వాయన శవమును తొలుత వీక్షించిన దానవు కావే? జ్ఞాపకముందువా?

స—ఆ దినమున మూడుగంటలకే నిద్రావస్థను వారనుకొన్నారని నే నెఱిగియుండుటచేత వారిని గౌరవించుటకెట్టి యేర్పాటులను చేయవలసియున్నదో అడిగి తెలిసికొనుటకై నేను నాయనగారిగదిలోనికి తెల్లవారు సరికి వెళ్లియుంటిని. ఆగదిలో నాకు మృతకళేబరము కాన్పించెను.

న్యా—అప్పుడు ఆ గదిలోని వస్తువులనేమైన సంగ్రహించి దాచితివా?

స—ఔను—నాతండ్రిగారి వ్రాతను ఒకటి దాచితిని.

న్యా—ఎచ్చటనుండెను?

స—శవసమీపమున బల్లపై నుండెను. దాని మూలమున నావిలాసము గలదు. ఎవరైనను ఆస్తికొఱకు నా తండ్రిని చంపితినని నాపై సిద్ధాంతముచేయగ అనుమానించుటకు కారణమగునని భావించి దానినితీసి దాచితిని.

న్యా—దానియందుగల మాటలుగలవా?

స—కలవుగాపుననే, నేను దాచుటకు కారణము కలిగెను.

న్యా—అందొక్కమాటయైనను జ్ఞప్తియందున్నదా?

స—జ్ఞప్తియందున్నది. ఒక్కటిమాత్రము.

న్యా—అది యెవ్వరు వ్రాసియుండెనో నీవు తెలిసికొంటివా?

స—తెలియదు. ఏదో కారణముచేత నాయనగారు [illegible] దానిని వ్రాసియుంచినారని భావించితిని.

న్యా—అది యాగదిలోని బల్లపైనుండిన వస్తువా?

స—ఆ దినమున నే నా వస్తువు చూచితిని.

న్యా—అదిగాక మఱియేదైన వస్తువును గ్రహించియుంటివా?

స—లేదు—

న్యా—అది యెట్టి వస్తువు?

స—అది నాబాల్యకాలమునందు తీయఁబడిన నాఛాయపటము గల చట్రము.

న్యా—ఎచ్చటినుండి గ్రహించితివి?

స—మృతవ్యక్తి పిడికిటినుండి—

న్యా—అనగా నీవు చూచినప్పు డా ఛాయాపటము శవముచేతి యందుండెనా?

స—ఔను.

న్యా—ఆ ఛాయాపట మిప్పుడు నీవద్దఁగలదా?

స—కలదు.

అనిపలికి సత్యవతి యొక చట్రము కట్టఁబడిన ఛాయా పటమును తన చేలాంతరమునుండి బయటకుఁ దీసి న్యాయవాది కొసంగెను. న్యాయవాది దానిని పరిశీలించి చూచి తనవద్ద దాచెను.

న్యా—ఇది యెక్కడిది?

స—ఇది నాది. నాకు జ్ఞానము వచ్చినప్పటినుండియు నిది నా వద్దనే యుండెను. నేను చిన్నదానినిగా నుండినప్పుడును, మాయమ్మ బ్రదికియుండినప్పుడును నామీదఁ గల ముద్దుచేత దీనిని తీయించెనని నా మామ నాతో బల్కుచుండువాఁడు.

న్యా—నీవద్ద నుండిన పటము మృతవ్యక్తి చేతిలోనికిఁ బోవుట యెట్లు సంభవించెను?

స—కొన్నిదినములకు పూర్వమందు దీనిని నేను పోఁగొట్టుకొనియుంటిని. కాని దీనిని నేను మృతవ్యక్తి చేతిలోఁ జూచిన పిదప అది నేను తలంచియున్నట్లు పోలేదనియు, నామామ దానిని భద్రపఱచెననియుఁ దెలిసికొంటిని.

న్యా—దానిని నీ వేల తీసి దాచితివి?

స—ఆ పటముపై నాకు చాల ప్రీతి గలదు. నా చిన్ననాటి రూపమును తెలియఁజేయగల పట మిదితప్ప యింకొకటి లేదు. నా మామ మరణము అస్వాభావికమైన హత్యవలన ఘటిల్లిన దగుటచేత

హత్యావిషయమై ముందుముందుగఁబోవు విచారణలో యిది యన్యాయహస్త గతమై పోవుననియును నాకు మరల లభించుట సులభసాధ్యము కాదనియు నూహించి దీనిని ముందుగ నాగ్రత్తి పెట్టుకొంటిని. అది గాక—నా స్వకీయమైన వస్తువును నేను దాచుకొనుట నేరమగునని నేను భావించియుండ లేదు.

న్యా—నీవు కాలువగట్టున, నాథమునితో సంభాషించిన యనంతరము నీ వాతని నచ్చట వదలివేసి యొంటిరిగనే మరలి వచ్చితివా? కాక, నీతో నాతఁడును కాలువ దాటి మీ యింటికి వచ్చెనా?

స—అతఁడు నాతో రా లేదు. నేనొక్కతెనె యింటికివచ్చితిని

న్యా—అతఁడచ్చటనుండి యెటకుఁబోవుదునని నీతో చెప్పెను?

స—గౌరీదేవి పేటకు—

న్యా—వెళ్ళుటను నీవు చూచియుంటివా?

స—వెళ్ళుచుండఁగా నేను చూడ లేదు. తరువాత వెళ్ళియుండు నని భావించితిని.

న్యా—గౌరీదేవిపేటకు వెళ్లుదునని నీతో చెప్పిన యాతఁడు వెళ్ళుటకు మారుగా మీ యింటి కేల వచ్చెను?

స—మా యింటి కాతఁడు వచ్చెనని యెవ్వరు చెప్పిరి?

న్యా—నేను చెప్పుచున్నాను.

స—ఏ యాధారములచేత?

న్యా—కాలిగుఱ్ఱుల యాధారముచేత. అవి కొంతవరకు స్పష్టముగఁ గాన్పించెను. తరువాత చెదరిపోవుటచేత అతఁడు మీ యింటి యావరణమునఁ బ్రవేశించెనో లేదో నిర్ణయింపఁజాలకున్నాను. అతనిని కాలువగట్టున వదలినతరువాత నీవు తిరిగి యాతని దర్శింప లేదా?

స—లేదు. అతనిని నేను మరల చూడ లేదు. అతఁడు మా యింటికి వచ్చియుంటినయెడల నాకొఱకే వచ్చియుండును. నన్ను కలిసికొనియుండును. అట్లాతఁ డొనరించియుండ లేదు. అతఁడు నా వెనుకనే వచ్చియుండినయెడల నాకు, కొంచెమైనను తెలిసియుండదా?

తరువాత న్యాయవాది యొక్క కాగితమును దీసి, సత్యవతికిఁ జూపుచు—"దీనిని నీ విదివఱ కెన్నడైనఁ జూచియుంటివా?" అని యడిగెను.

స—చూచియుంటిని.

న్యా—ఎక్కడ?

స—మృతవ్యక్తి సమీపమునందు చూచియుంటిని.

న్యా—ఈయక్షరములు నీమామ వ్రాసినవేనా?

స—(పరిశీలించి చూచి) అట్లే యని తలంచుచున్నాను.

న్యా—కాదు. ఇది నీమామ వ్రాసిన కాగితము కాదు. నీ మామవ్రాసినదానికి, నకలు సృష్టిచేయఁబడినది! అసలు కాగితమును నీవు చూచియుందువు. తీసియుందువు?

స—అసత్యము! అసత్యము! మీరు నాపై నన్యాయపుమాటల నాడుచున్నారు. దానిని నేను చూడ లేదు. తీయ లేదు.

న్యా—నీవు తీసితివని నేను నిశ్చయముగ వచింపఁగలను. అది యిప్పుడు శతవిధములచేత నీ చేలాంచలాంతరమునందే గుప్తముగ నుండియుండును, దానిని నీవు చూపక తప్పదు.

స—అది నావద్ద లేదు; మీరు నిర్బంధించినందువలనఁ బ్రయోజన మేమియును లేదు.

న్యా—మంచిది. నీవద్దనుండి మేము దాని నెప్పటికైన గ్రహింపఁగలము. నీతో కాలయాపన మొనరించినందువలన మాకుఁ బ్రయోజన మేమి? మఱియొక సాక్ష్యమును విచారించెదము. అయ్యా! రావుసాహెబుగారూ! నాథముని సాక్ష్యమును విచారించెదము అతనిని బిలిపింపుఁడు.

నాథమునిని పిలుచుకొనివచ్చుటకై మనుష్యుఁడు పంపఁబడెను.

నాల్గవ ప్రకరణము.

నాధముని వాజ్మూలము.

న్యాయవాదిచే నాధముని యీక్రిందివిధమున ప్రశ్నింపఁబడెను

న్యా—సత్యవతి జన్మదినోత్సవమునాఁడు చౌదరిగారి యింటజరిగిన సంగతులు మీకుజ్ఞప్తియందున్నవా?

నా—ఉన్నవి.

న్యా—ఆదినమున మీరు చౌదరిని చంపుటకై తుపాకి నెత్తితిరా?

నా—ఎత్తితిని. కాని, సత్యవతి యంతలో నన్ను ప్రతిరోధించుటచేత తత్కార్యమున కాటంకము గలిగెను.

న్యా—ఆటంకము గలుగకపోయినయెడల, ఆనాఁడే మీరు చంపియుందురుగాదా !

నా—దైవఘటన యెట్లు జరిగియుండునో యిప్పుడు మన మెట్లు చెప్పఁగలము?

న్యా—ఆదినమున వాక్కలహము జరిగినపిమ్మట మీ రెచ్చటికిఁ బోయియుంటిరి?

నా—నాయింటికి.

న్యా—ఆమఱునాఁడు మీ రెచ్చటి కేగితిరో, యేమిచేసితిరో మేమువినవచ్చునా?

నా—నేను పగలెల్ల నల్లబల్లి సమీపమునందలి యడవిలోనికి వేఁటాడఁ బోయియుంటిని.

న్యా—తరువాత మీ రకస్మాత్తుగ నేల పలాయితులుకావలసివచ్చెను?

న్యా—నన్ను పట్టుకొనుటకై చౌదరి పోలీసువారికి వ్రాయుటచేత తాత్కాలికముగ కొంతకాలము మొగము తప్పింపఁదలచి గ్రామాంతరమునకు వెళ్ళియుంటిని.

న్యా—గ్రామాంతరమున తల దాచుకొన్నంత మాత్రమున మీరు పోలీసువారికి దొరకకుండ నుండఁగలనని తలంచితిరా?

నా—ఏమో- అప్పటికి నా కట్లు తోఁచెను.

న్యా—గ్రామాంతరమున కనగా నెచ్చటికి వెళ్ళితిరి?

నా—గౌరీదేవిపేటకు-

న్యా—గురువారమునాటి రాత్రి మీా రెచ్చట నుంటిరి?

నా— ఇచ్చటనే యుంటిని.

న్యా—ఇచ్చట నేమి చేయుచుంటిరి?

నా... అది కొంచెము రహస్యవిషయము!

న్యా—ఐనను చెప్పక తప్పదు.

నా—సత్యవతిని కలసికొనుటకై వచ్చితిని. కలసి మాటాడితిని

న్యా—ఎన్ని గంటలకు?

నా—రాత్రి తొమ్మిదిగంటలు దాటిన మీాదట-

న్యా—ఎంతసేపు మాటాడితిరి?

నా—ఒకగంట కాలము ప్రసంగించితి ననుకొందును.

న్యా—తరువాత మీా రెచ్చటికి వెళ్ళితిరి?

నా—గౌరీదేవిపేటకు మరలిపోవుదమని తలంచితిని, కాని యట్లు చేయలేదు.

న్యా—చేయక యేమి చేసితిరి?

నా—సత్యవతి యింటికి వెళ్ళినతరువాత అరగంటకు మరల సత్యవతిని గలసి మాటాడు తలంపు గలుగగా లక్ష్మీనగరమువంకకు నడచితిని.

న్యా—ఆరాత్రి మీారు మరల లక్ష్మీనగరమునందు సత్యవతినిఁ గాంచగల్గితిరా?

నా—లేదు.

న్యా—ఏల?

నా—నేను చౌదరిగారియింటికిఁ బోయిచూడఁగా గృహమంతయు నంధకారబంధురమై నిశ్శబ్దముగ నుండెను. ఆమె తత్సమయమున నిద్రించుచుండునని తలంచి మేల్కొలుపఁ దలంపనైతిని.

న్యా—అంతకు పూర్వము గంటసేపు మీరు సత్యవతితో సం భాషించినపిదప—మరల నాయంధకారమున, సత్యవతితో రెండవ మారు సంభాషింప నవసర మేమి కలిగినది?

నా—మా వివాహమునకు సత్యవతిమామ సమ్మతింపనందున రహస్యముగ మేము వివాహమాడఁ దలంచితిమి. అందులకై రహస్య ముగ ఇల్లు విడిచి నావెంట రావలసినదని నేను సత్యవతిని కోరితిని. ఐనను, ఆమె వెంటనే నాకోరికను దీర్చఁజాలక తన యుద్దేశమును లేఖామూలకముగ నాకుఁ దెలిపెదనని చెప్పి వెడలిపోయియుండెను. సత్యవతి నాయెదుటనున్నంతవఱకును నా కామెమాటలపై నమ్మకము గల్గియుండెను కాని యామె నా యెదుటనుండి వెడలిపోయిన వెంటనే నా కనేక యోచనములు గలుగసాగెను. సత్యవతి నిజముగ నాతో రహస్య వివాహము నాడుటకు సమ్మతించుట లేదనియును, ఆమాటను సమక్షమున నా కెఱింగించుటకు జంకుచు తరువాత వ్రాత మూల మున తన యసమ్మతిని నా కెఱిగింపఁదలచినదనియును, నే నభిప్రాయ పడితిని. అందుచేత నేను ఆరాత్రియే సత్యవతిని గలసికొని, నిజముగా తనకు రహస్యముగ నన్ను పెండ్లాడ నిష్టము లేనియెడల అట్లు స్పష్ట ముగ నిప్పుడే తెలియఁజేసినచో, నేను విరాగినై—యే సుదూర దేశ ములకో పోవుదునని యామెతో చెప్పి తుదిప్రత్యుత్తరము నందఁ దలంచితిని. అందులకే—మరల నామెతో మాటాడఁదలంచి లక్ష్మీనగర మున కరిగితిని.

న్యా—సరే! ఆరాత్రి మీరు సత్యవతితో మాటాడదలంచి వెళ్ళితిరి గాని మాటలాడుటకు వీలు గలుగ లేదు. కాని ఇంకెవ్వరినైన గలిసితిరా?

నా-ఇంకెవ్వరిని కలిసికొందును? నా కెవ్వరితోడను పని లేదు.

న్యా—ఆరాత్రి మీరు చౌదరిగారిని కలసికొనియుండ లేదా?

నాథముని కొంతసేపు తీవ్రముగ యోచించి, వడంపడి శిరః ప్రకంపనముఁజేసి—"అయ్యో! ఆరాత్రి నేను చౌదరిని కలిసికొని

యుంటెనని పలికినయెడల నేను చౌదరిని హత్యచేసినట్లు నిర్ధారణచేయ దలచితిరా? అని యడిగెను.

అప్పుడు న్యాయవాది శ్రీఘ్రపురస్సరముగ, నాధముని వంకకు జూచుచు,

"నాధమునిగారూ! ఇప్పటికే మీపైన ఈహత్యకు సంబంధించిన దుష్ప్రవాదములును, దుష్ప్రమాణములును చాల నధికముగ నున్నవి. వానినుండి మీరు బహిర్గతులగుట మీ కిప్పట్టుననే మంచి యానుకూల్యముకలదు. మీ వలన హత్య జరిగియుండదని మాకుఁ గల్గిన విశ్వాసముచేత, మే మీ యవకాశమును మీకు గల్పించి యున్నాము. మీరు జరిగిన వాస్తవము నెఱిగించి మీపైఁగల దుష్కీర్తిని తొలగించుకొందురని నమ్ముచున్నాము" అని పలికెను.

నాధముని యాతఁడన్న పలుకులపై బాగుగ యోచించి తన యసమ్మతిని సూచించు వైఖరిని తల నడ్డముగఁద్రిప్పుచు "నేను దీనికి ప్రత్యుత్తర మీయను." అనియెను.

న్యా—మీరు మూర్ఖత్వము నవలంబించి సుగమమగు వ్యవహారమును క్లిష్టపరచుచున్నారు. ఇది తగదు. నిజము చెప్పుడు.

నా—నేను చౌదరిని సజీవిగాఁజూచితినని పల్కినయెడల మీరు హత్యా విద్రోహమును నాపై మోపఁజూచెదరు-నిర్జీవిగాఁ జూచితినని పల్కినయెడల మరియొకవ్యక్తికి హత్యయందు సంబంధమును గల్గించెదరు. నావాఙ్మూలమువలన నాకుగాని, మఱియొకరికిఁగాని ప్రమాదము గల్గు పరిస్థితులను నే నేల కల్పింపవలెను? అందుచేత మీ కీవిషయమునందు నే నెట్టి ప్రత్యుత్తరము నొసంగుటకు సంకల్పింపను. మీ యిష్టమువచ్చిన విధముగా విమర్శనము గాని, తీర్మానములను గాని యొనరించుకొనవచ్చును.

న్యా—హంతకుఁ డెవరైనది నిర్ణయించుటయందు మీసాక్ష్యము మా కుపకారము చేయునని తలంచి యడుగుచున్నాము.

నా—నాంతకు నన్వేషించుమని మీరాదిగాని, నాదికాదు. అందులకై నేను మీకు నాసాక్ష్యముచేత సహాయ మొనరింప బాధ్యుడనై యుండ లేదు.

నాథముని యొనరించిన బహిరంగమైన దృఢనిరాకరణమునకు సత్యవతి ముఖమునం దానందచిహ్నములు పొడసూపెను. గోవిందరావు నాథముని ధైర్యసాహసములకు మెచ్చుకొనెను. అంతవఱకు జరిగిన సాక్ష్యములయందు న్యాయవాది వేసిన కుటిలప్రశ్న వ్యూహములయందు చిక్కుకొనని సాక్షి కనబడలేదు. ప్రతి సాక్షియు తొలుత కొంతధైర్యమును చూపినను తుదకు తల్లడిల్లిపోయి—సరియైనదారికి వచ్చిరి. కాని నాథముని మాత్రము ధైర్యసాహసములతో న్యాయవాది నెదుర్కొని నిరాకరింపఁగలిగెను. అప్పుడు న్యాయవాది గత్యంతరముఁ గానక, తుదకు నాథమునిపై నొక బ్రహ్మాస్త్రప్రయోగమును జేయ సంకల్పించెను. అతఁ డిట్లు ప్రశ్నించెను.

న్యా—సత్యవతి బాల్యమునందలి ఛాయాపటమును నీ వెన్నడైనఁ జూచియుంటివా?

నా—చూచితిని.

న్యా—అది యెవ్వరియొద్ద నున్నది?

నా—దానిని సత్యవతివద్దనుండి నే నపహరించితిని. నావద్దనే యున్నది.

న్యా—ఇప్పు డున్నదా?

నా—ఉన్నది.

న్యా—చూపఁగలవా?

నా—చూపఁగలను.

ఇట్లు పలికినప్పుడు సత్యవతి భీతచిత్తయై యవ్యక్తస్వరమున శోకించెను. ఆమె యేదియో పలుకఁదలఁచి లేవఁబోవుచుండఁగా రావు సాహెబ్ ఆమెను వారించెను. ఈలోపల నాథముని ఛాయాపటము కొఱకై తన జేబులో వెదుకుకొని దానిఁ గానక భయాశ్చర్యములతో "హా! ప్రమాదము! నేను దానిని పోగొట్టుకొంటిని!" అనిపలికెను.

న్యా—పోగొట్టుకొంటివా? ఎక్కడ?

నా—గురువారమునాటి రాత్రి నేను [illegible] తీసికొనియుంటిని. నాదుస్తులను తడిసెను. అప్పుడు నే [illegible] యుంటికిం బోయి వస్త్రములను మార్చుకొని తడిసిన గుడ్డలను మూటగట్టి గోదావరిలోఁ బారవేసితిని. అపటము వాని జేబులందొక దానిలో నున్నది.

న్యా—ఆదుస్తులెట్టివి?

నా—నేను గౌరీదేవిపేటనుండి వచ్చునప్పుడు నన్నెవ్వరును గుర్తింపకుండుటకై కృత్రిమములైన గడ్డములను మీసములను ధరించుకొనియుంటిని! అవియును దొరదుస్తులను ఆమూటలోనుండెను.

న్యా—ఆఛాయాపటము, మీదుస్తుల మూటతో గోదావరీజల గర్భమునకుఁ బోయెనని మీరు నమ్మకమేనా? కాక—మాకేయొక స్థలమునం దెచ్చటనైన పోగొట్టుకొంటిరా? బాగుగ నాలోచించి చెప్పవలెను.

నా—నే నా ఛాయాపటమును ఒక లిఖితాలమైన [illegible] యుండలేదని చెప్పగలను. అది నాదుస్తులతోపాటుగా గోదావరిగర్భమునకే చేరుకొనియున్నది.

న్యా—మంచిది; ఇప్పుడు నే నా ఛాయాపటమును మీకుఁ జూపినయెడల గుర్తింపగలరా?

నా—మీరు దాని నిప్పుడెట్లు చూపగలరు? చూపలేరు.

న్యా—చూపగలిగినయెడల [illegible] ప్రత్యుత్తర మంతవఱకే కావలెను.

నా—అట్లే తప్పక గుర్తింపగలను.

న్యాయవాది వెంటనే [illegible] ఛాయాపటమును చూపి "[illegible]" [illegible] పోయెను.

నా—[illegible]

న్యా—ప్రతివక్త [illegible].

అకస్మాత్తుగ మబ్బులేసి పెనుగాలి వీచినట్లైనది—నాథముని మొగము రక్తహీనమై పోయెను. పెదవులు కంపించెను, ఛాయాపట రహస్యము తుదకు తనపైబడి తన్ను హింసించునని నిరూపింపనున్నదా యని యాతడు భీతిల్లిపోయెను.

నా—అసంభవము? ఇది మృతవ్యక్తి చేతిలోని కెట్లు రాగలదు?

న్యా—మృతవ్యక్తి చేతి పిడికిటినుండి తీసి ఛాయాపటమును బలవంతముగ సంగ్రహించినట్లు - సత్యవతి యింతకుమున్నే సాక్ష్యమిచ్చియున్నది.

అప్రాకృతికమును, అమానుషమును, అనిర్వచనీయమును, అనిర్వర్ణనీయమును నగు దారుణసంఘటనము జరిగిపోయినది! భయంకరమైన పరిస్థితి యిప్పుడు నాథమునితలపైబడినది. అప్పుడే యాతని మెడమీదికి కాలవ్యాళసమానమగు నురిత్రాడు వచ్చినట్లాతనికి భీతి గలిగెను. సభ్యులందఱును సకరుణావలోకనముల నాతనిచూడసాగిరి. తన వద్దనే యుండినట్లు దృఢస్వరమున నాథముని వాదించిన ఛాయాపట మిప్పుడు, మృతవ్యక్తి చేతిలోనుండి గ్రహింపబడినట్లు నిర్ధారణయగుటయందలి రహస్యమేమి? నాథమునిపై హత్యాపరాధము మోపుట కింతకన్న బలవత్తరమగు నాధార మింకొకటి కలదా? సభ్యులలో నొకవిధమైన కలకలధ్వని యారంభమయ్యెను. ప్రారంభము ండియు నేదో విధమున—నాథమునిపైనున్న దోషమును, అను నమును నివర్తింపజేయుటకుగాని, తప్పిపుచ్చుటకుగాని సత్యవతి, శక్తికొలదియు బ్రయత్నించుచుండెను. ఆమె నాథముని ప్రాణ ము రక్షించుటకై—తన స్వజీవమునుగూడ బలిదానము చేయు సందేహింపలేదు. ఈపరిస్థితులయందు సత్యవతి స్వయముగ, ను రక్షింపదలంచిన వాని ప్రాణముల హరించి వేయునట్టి ప్రమాణ ము దెచ్చి పదుపురియెదుటను ప్రదర్శించి ... తన సాక్ష్యము చే ఆతని ప్రాణములను దీయింపనెంచుట మహాదారుణము. ఖ! ఊహింపరానిది.

సత్యవతి మొగము క్రమక్రమముగ నుత్తేజితమైపోయెను. శోకక్రోధముల సమ్మేళనమువలనఁ గలిగిన నరుణరాగ మొకటి యామెవదనమున నలముకొనియెను. ఆమె హఠాత్తుగ లేచినిలుచబడి చేయిపైకెత్తి—

"శాంతింపుడు శాంతింపుడు!! ఎందులకీ గంద్రగోళమంత యును? ఈక పట్టునాటకమున కింతటితో నేనే భరత వాక్యమును చెప్పించెదను" అనియెను.

న్యాయవాది యామెనుగాంచి-"నీవేమి చెప్పఁగోరుచున్నావు? అని యడిగెను.

సత్యవతి యుత్తేజిత గంభీర కంఠస్వరమున సభ్యులందఱకును వినబడునట్లు—

నేను స్వయముగా నా మామను ఖూనీ చేసితిని.

అని పలికెను.

సభ్యులందఱును, నిశ్చేష్టులై పోయిరి.

అఱువదవ ప్రకరణము.

పంచాయితీ తీర్పు.

సత్యవతి వాక్యములనందలి తుదిపలుకులు నిర్ఘనాకాశము నందలి యశనిఘాతమువలె—సభ్యుల శ్రవణరంధ్రములఁ బ్రతిధ్వనించుచు, పరమాశ్చర్యభయప్రదము లయ్యెను. ఆమాట విశ్వసించుట కును, విశ్వసింపక పోవుటకును వారుచిత్తములను స్థిరపఱచుకొనఁజాలక పోయిరి, బాల్యకాలమునుండియు, సత్యవతిహృదయము సర్వజనవేద్యమై యుండెను చౌదరి యాబాలికను చిన్నతనమునుండియు ప్రాణసమా నముగఁ బెంచి—పెద్దదాని నొనరించియుండెను. ఆతఁడు సత్యవతికిఁ బితృసమానుఁ డగు రక్షకుఁడు. చిన్నతనమునుండియు- సత్యవతి, యాతని నత్యంత వినవిధేయతలతోఁ బూజించియుండెను, అట్టి గౌరవ నీయుఁడైన మాతులుని, హత్యగావించితిని. సత్యవతి పలికినపల్కుల

కెవ్వరును విశ్వసింపలేక పోయిరి. కొందఱు— హత్యగావించి యుండునేమోయని తలంచుచుండిరి. పరిపక్వమైన చౌర్యమును— అవమానరోషములకలిమి హత్యను— సహజముగ సర్వప్రాణులును గావింతు రనియును, అనుమాన–మాత్సర్యములును. సాధనములున్నను, భక్తియు, సాహసమునను కోపియు అద్దము రాజాలవనియును. సత్యవతి సహజ ప్రకృతిచేత—చాలకాలము ప్రేమగౌరవములను గల్గినదే యయ్యును, రోషముచేతను, అవమానదుఃఖము చేతను, నిజముగా తన మేనమామనుఖూనిచేసియుండుననియును తలంచుచుండిరి. కొందఱు ఆమె యెన్నటికిని హత్యచేయగల్గు సాహసముగల్గినది కాదనియును ఆమె తాను బహుతరముగ ప్రేమించియుండిన నాథముని ప్రాణము లను రక్షించునభిప్రాయముతో— [illegible] హత్యా పరాధమును బలవంతముగ తనపై నిడుకొనుచున్నదనియును తలంచుచుండిరి. దిగ్భ్రాంతులై యున్న ప్రజాభిప్రాయమునకు నాసభ యంతయును కొన్ని నిమిషముల కాలము నిశ్శబ్దముగ నుండెను. అపుడు తిరిగి న్యాయవాది సత్యవతిం జూచి—

"అమ్మాయీ! నీవు స్వయముగ నీమేనమామను ఖూనీచేసి నట్లు సాక్ష్యములను నిచ్చుచున్నావు. అట్లయిన, ఇదివఱకు నీవిచ్చిన సాక్ష్యమంతయు నబద్ధమేనా?", అనియడిగెను.

సత్య— అబద్ధమే!

న్యా— నీవు వచ్చినపిదప నిద్రింపలేదా? నీమామను చూచి తివా?

సత్య— ([illegible]) నేను నాథమునితో ప్రసంగించి యింటికి వచ్చిన తరువాత, జరిగిన సందర్భముల నెఱిగించెదను వినుడు. నేను మరలివచ్చునప్పటికి నామామ నిద్రించియుండలేదు. అతడు మేల్కొని యుండెను. నన్ను గాంచి యంతరాత్రివేళ నెచ్చటికి వెళ్లి యుంటివని నన్ను నానావిధముల నిర్బంధించి యడిగెను. నేను చెప్పుటకు నిరాకరించితిని. అంతట మాయిరువురకును వాగ్వాదము చాల తీవ్ర ముగ జరిగెను. అంతట నామామ నన్ను మెడపట్టి నులిమి చంపదలం

చుచుండగా వేరు సాధనము లేక యిట్లు వ్రాసియున్న నా రివాల్వరుతో డనే యాతని ప్రేల్చి చంపితిని.

న్యా—నీవు ప్రేల్చుటతోడనే యాతడు మరణించెనా?

స—చెప్పజాలను. ప్రేల్చిన వెంటనే, నే నచట నిలువజాలక ప్రక్క గదిలోనికి వెళ్ళియుంటిని, కనుక నాతడెప్పుడు మరణించినదియు నే నెఱుంగను.

న్యా—అప్పుడాతఁ డెట్టి వస్త్రముల ధరించియుండెను?

స—మరణించిన పిదప నెట్టి వస్త్రములతో నుండెనో మీ రందరును చూచియుంటిరో ఆవస్త్రములే!—

న్యా—చావకపూర్వము నీమామ తన్ను చంపిన వానిని నిర్దేశించి వ్రాసిన అసలు కాగితమేది?

సత్యవతి మారుమాట నొసంగక స్వకీయ వస్త్రాభ్యంతరము నుండి యొక కాగితమును దీసి న్యాయవాదికిచ్చె. ఆకాగితమునందలి యక్షరములను అచ్చటివా రందరును విమర్శించి చూచిరి. అవి నిజముగా చౌదరి వ్రాసిన యక్షరములే యని నిర్ణయించిరి. దానిమీద విస్పష్టముగ చౌదరి స్వహస్తముతో వ్రాసిన నాంతకుని నామము కలదు. "నన్ను హత్యచేసినవాడు నాథముని" అని దానిపై నుండెను. దానిం గాంచి, వారు, సంశయ సముద్రమునకు లోనై పోయిరి.

న్యా—దీనిపై నాథముని పేరు వ్రాయబడియున్నది. దీనితో నీ వాఙ్మూల మేకీభవించినదా?

స—లేదు. నన్ను హత్యచేసినవాడు మాత్రము నాథముని కాడు. నా మామ రెండు తుపాకిదెబ్బలను తినియుండెనని మీరును అభిప్రాయపడుచున్నారు అది నిజమైన యభిప్రాయమే యగును. నామామ నాతో వాదించు సందర్భమున ఇదివఱకే నాథముని తన్ను తుపాకితో ప్రేల్చి చంపదలచెనని వ్రాసియుంచితి ననియును తెలిపియుండెను. ఆమాటలపై నాకు కోపము కలిగి నాథముని నిన్ను ప్రేల్చుట యసత్యము, ఆతఁ డింతవఱకు నిచ్చటనుండి నాతో సంభాషించుచుండెను," అని పలికి—యాతరువాతనే ఖూనీ చేసితిని. నామామ

యెవ్వనిఁ గాంచి నాథమునిగా భ్రమించి యాతని పేరు వ్రాసియుండెనో మొదట నాతని గాల్చిన వా రెవ్వరో నాకుఁ దెలియదు.

న్యా—నీవు నాథమునిని రక్షింపఁదలఁచి నేరమును బుద్ధిపూర్వకముగ నీపై నిడుకొనుచున్నావో— లేక హత్యచేసినవ్యక్తివే నీవై యుందువో— మేము నిర్ణయింపఁజాలకున్నాము. నీవలెనే నీమామను హత్యచేసినట్లు సమ్మతించినట్టివారు మఱియిద్ద రున్నారు! నీవు ప్రమాణముగ—

స—ప్రమాణములవలన నేమి ప్రయోజనము! ప్రమాణము చేసి యబద్ధములాడుటకన్న ప్రమాణమును చేయకుండ నిజము చెప్పినచో విశ్వసింపరా?

న్యా—రావుసాహేబుగారూ! ఇఁకపై విచారణ చేయుటవలన లాభము లేదు. పంచాయతీదారుల నిర్ణయముపై తీర్పును వినిపింపవచ్చును. సత్యవతి హత్య యొనరించినట్లు సమ్మతించినను, ఇంక ననేక సందేహములును, అనన్వయ విషయములును గలవని మాత్రము తెలిసికొనుము. అసలు దేహములను... ... ...

న్యాయవాది యిట్లు పలుకుచుండఁగనే, రావుసాహెబుగారు, పంచాయతీదారులతో నేకాంత స్థలమున కరిగి యొక నిర్ణయమునకు వచ్చినపిదప, పంచాయతీదారులపక్షమున తీర్మానము నిట్లెఱిగించెను,

"సత్యవతి తన స్వహస్తములతో తన మేనమామయగు శ్రీరాములు చౌదరిని హత్యచేసినట్లు సమ్మతించుటచే—సత్యవతియే హంతకురాలని, పంచాయతీ దారులమగు మాయందఱి యొక్క ఏకగ్రీవమైన తీర్మానమైయున్నది."

తీర్మానము వినినపిదప అందఱు లేచిరి. సభ పూర్తియయ్యెను. కాని సందేహములు సందేహములుగనే నిలిచిపోయెను. (1) ఆరాత్రి సత్యవతియొక్క ఛాయాపటము తనవద్దనుండినట్లు నాథముని చెప్పుచున్నాఁడు. అది మృతవ్యక్తి చేతిలోని కెట్లు వచ్చెను?—(2) సత్యవతి రివాల్వరునందొక గుండుమాత్రమే ఖర్చుపడెనని తెలియుచున్నది. దానిని సత్యవతియే తన మామపై పేల్చి ఖర్చుపెట్టియుండినట్లయి

గాడు. [illegible] మనకేఁ జేయునది నన్ను [illegible] మరల [illegible] చెప్పినప్పటికి [illegible] [illegible] [illegible] యొప్పుడు [illegible] చెప్పుమనుటు!" అని పలికెను. [illegible] పెద్ద మేనమామ గోవిందరావు రంగనాథుని సన్నిధి [illegible] నడిగెనుగాన, [illegible] [illegible] ముచే నాతఁ డేమియుఁ జెప్పలేకపోయెను. పిదప, గోవిందరాయ రాధాపతు లిరువురే—లక్ష్మీనగరమునకుఁ బ్రయాణమై పోవసాగిరి. మార్గమధ్యమునఁ గొంత సేపటివఱకును—వారిరువురును నిశ్శబ్దముగఁ బ్రయాణ మొనరించిరి. [illegible] సేపటికి, రాధాపతియే ప్రసంగము ముందుగా నారంభించెను.

రాధా—అయ్యా! పంచాయతీ తీర్మానము [illegible]లకించి యున్నారు గదా! [illegible] సత్యవతి [illegible] [illegible] అనిపో మీరు విశ్వసించుచున్నారా?

గోవిందరావు—[illegible] [illegible] రాధాపతి యెంత ప్రపంచజ్ఞానరహితుఁడైన బాలుఁడో [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] రాధాపతి ప్రశ్నకుఁ బ్రత్యుత్తర మొసంగక—"మీరు తెలుపునది యేమి? సత్యవతి యపరాధిని కాదని వాదింపఁదలచితిరా?" అని యడిగెను.

రాధా—అయ్యా! నాయనగారూ! నేను సామాన్యుఁడను, లోకజ్ఞానరహితుఁడను [illegible] నా యభిప్రాయము [illegible] [illegible] [illegible] శిరోమణులు తెలిసికొనుటకు [illegible] తమకు నేను [illegible] మొసంగఁగలనా? [illegible] [illegible] [illegible] హత్య చేసిన [illegible] [illegible] [illegible] విచారణము [illegible] [illegible] [illegible] [illegible] [illegible] సత్యవతి [illegible] [illegible] [illegible]

ప్రారంభమునుండియు—తొంద వఱకును జెప్పిన వాఙ్మూలమునందు చాల నసంవర్భములు గాల్పించినవి. ఆమె నాథముని ప్రాణములు రేట్టి యుపాయమును రాకుండుటకై—తన సాక్ష్యము నడ్డదిడ్డముగ—ఇష్ట మువచ్చినట్లుమార్చినది. ఆమె సాక్ష్యవాక్యములందు సూనృతమించుక యును లేదని నాదృఢవిశ్వాసము. తనవాఙ్మూలమును ప్రతిరోధించు ప్రతివిషయమును, అతిచమత్కారముగ, క్రియ్మకొనుటయందు దన మానమైన ప్రజ్ఞావిశేషమును బ్రదర్శించినది. ఈశక్తిమాత్రము నేను చాల విస్మితుండనై పోయితిని.

గో—అనగా-మీయభిప్రాయ మేమి? నాథమునిని రక్షించుట యనఁగా తన ప్రాణములను బలియిచ్చుటయనియే యర్థముగదా! అంతటి త్యాగశక్తిని సత్యవతి యిప్పుడు ప్రదర్శించినదనియా మీ నమ్మకము!

రా... సత్యవతి పంచాయితీయందు తన యపరాధము సనుమ తించినంత మాత్రముచేత, నిజముగ నామె శిక్షాపాత్రురాలు గాననియా మీ నమ్మకము?

గో—అవును. కానిచో, నామెకు గత్యంతర మేది?

రా—ఇప్పు డీమె పంచాయితీదారులయెదుట తన హత్యాపరా ధము నామోదించి శిక్షకు సంసిద్ధురాలై నట్లు కాన్పించుచున్నది. ఐనను, మండల న్యాయాధికారుల యెదుట సత్యవతి తనవాఙ్మూలము నంతయు తలక్రిందులుగా నొనరించి, తప్పించుకొనఁగలదు. పంచాయతి తీర్పులో నేనేమి చెప్పితినో చెప్పజాలననియును, దుఃఖపరవశము చే నేనప్పు డున్మత్తప్రాయనై యుంటిననియును, హత్యను నే నొనరించి యుండ లే దనియుఁ బల్కి—యీలోపల హంతకుఁడు చాలదూరము పలా యితుండై పోవు, ప్రాణరక్షణ చేసికొనుట కీమె మంచి యవకాశ మును గల్పింపవచ్చును! ఇప్పుడు సర్కారువారు రామె నేమి చేయుదురు?

రాధాపతి మాటలను విని, గోపాలరావు భావగర్భితమైనశిరః ప్రకంపన మొనరించెను.

గోవిం—అట్లయిన రాధాపతిగారూ! సత్యవతివాఙ్మూలమునం దన్వయసందర్భము లేవియో కలవని వచించితిరే! అవి యేవి?

రాధా—అనన్వయములు చాలగలవు! ప్రథమన్యాయవాది వానిని వక్కాణించుచు నాందోళన పడుచుండగనే—రావుసాహెబు గారు వానిని లెక్క సేయకుండ, పంచాయతిసభ్యులతో నాలోచించి సత్యవతి హంతకురాలైనట్లు తీర్మానించినారు. సత్యవతియొక్క ఛాయా చిత్రము, నాథమునికడ కెట్లు వచ్చెను? అది తిరిగి స్మృతివ్యక్తిచేతి కెట్లు వచ్చెను? సత్యవతి, తుపాకిలోని గుండొక్కటియే ఖర్చుపరచెను గదా! చౌదరి రెండుసార్లు కాల్చినట్లు తెలియుచున్నది. రెండవసారి కాల్చిన తుపాకి యెక్కడ నున్నది? జన్మదినోత్సవమునాడు కోపమున నాథముని తనతుపాకి నచ్చటనే వదలివెళ్ళినట్లు తెలిసినది—దానిని చౌదరి సాక్ష్యముకొఱకై జాగ్రత్తపఱచి యుంచెను. అట్లయిన నిప్పు డాతుపాకి యెక్కడ నున్నది?

నాథముని రివాల్వరుసంగతిని రాధాపతి వచింపగనే—గోవింద రావున కొక నూతనమార్గము కన్నులంగట్టినట్లు తోచెను. అంతకు ము న్నెవరికిని నాథముని, తుపాకి అను విషయములపైననే మనస్సు ప్రసరించియుండలేదు. ఈ క్రొత్తమార్గముతో—నాతని మనస్సు విడిపోయెను.

గో—నిజమేసుండీ! నాథముని తుపాకి యొకటి యుండవలెను గదా! అది యెక్కడ నున్నది?

రా—మనము భద్రాచలమున లాంచి దిగి కారులో కుమ్మ గూడెమునకు వచ్చునపుడు రఘుపతిగారు జన్మదినోత్సవ వృత్తాంత మును వచించియుండెను. నాథముని తనచేతినుండి క్రిందబడిన రివా ల్వరును, మరల గైకొనకయే వెడలిపోగా నాతండెత్తి దానిని సాక్ష్య ముగా నుంచెదనని పలుకుచు తనడ్రాయరులో నుంచుచుండగా వీక్షించితినని రఘుపతిగారు వచించియుండిరి. మీకును స్మృతియం దుండును. ఇంటికి వచ్చినపిదప-నిరాశులగు మీ రిరువురును నిరాప కానంతరమున—రఘుపతిగారిని, నన్నును, గృహమున విడిచివెళ్ళితిరి.

అప్పుడు మాలో మా కీతుపాకివిషయమైన ప్రసంగమువచ్చి, యిల్లంత యును వెదకిచూచితిమి గాని యెందును గానరాలేదు—

గో—ఐనచో—తనసమ్మతిప్రకారముగా సత్యవతిగాక, నాథ ముని హంతకుఁడని మీవిశ్వాసమా?

రా—నిజమైన హంతకుఁడు నాథమునియే యనుటలో సందేహ మేమియును లేదు. సత్యవతి నాథమునికొఱకై—తాను హంతకురా లయినట్లు ప్రస్తుతము సమ్మతించినది. తరువాత జిల్లాకోర్టునందు తాను హంతకురాలు కానట్లు సప్రమాణముగ నిరూపించి శిక్షనుండి విముక్త రాలు కాఁగలదు. ఈలోపల నే, హంతకుఁ డెచ్చటనో సురక్షితుఁడు కాఁగలఁడు అప్పుడు, పంచాయితీదారులును, మండల న్యాయసభ్యులును గూడ తమయొక్క వేషమును లోకమునకుఁ బ్రదర్శించుకొందురు! నా చెంత్రిని చంపిన నోరాంధాలిలాయు నిరంపద్రవముగ తప్పించుకొనఁ గలఁడు!

గో—అట్లు నిరాకరింపక యొకవేళ మండలన్యాయసభ యందు సయితము, సత్యవతి తానేహత్యచేసినట్లు సమ్మతించినయెడల?

రా—అట్టిస్స్నకు సమ్మతింపదు. ఒకనికొఱకై తనప్రాణము లను బలియిచ్చాయవలసినంత యగత్య మామె కేమివచ్చినది? ఏయభి ప్రాయముతో తాను హత్యచేసినట్లు సమ్మతించియుండెనో—ఆయభి ప్రాయము నెరవేరినపిదప—అనఁగా హంతకుఁడు పారిపోయినపిదప—తానునిస్సందేహముగ హత్యచేయలేదని నిరూపించి వాదింపఁ గలదు ఒకవేళ—ఈహత్యాపరాధ మేనాటికైనను హంతకునివిడువదనితలంచి శాశ్వతముగనే తన ప్రాణముల నర్పింపఁదలంచినచో—తమయభి ప్రాయ ప్రకారముగా—మండలన్యాయ సభలోగూడ—తానే హంత కురాలైనట్లు సమ్మతింపనుగలదు. అందువలన న్యాయ పీఠమునకు తీరని యవమానము గల్గినట్లగునుగదా! ఇందఱు నిరూపకులు, ఇందఱు న్యాయవిచారణకర్తలు తమశక్తి సామర్థ్యములను వినియోగించియు తుదకు నిరాపరాధిని యగునబల నొకదాని నన్యాయముగ వధించి, ఘోరహంతకు నొకని రక్షించినవా రగుదురు. ఇంతేగదాఫలము!—

గో—న్యాయాధిపతిగారూ! ఒక్క సంగతి విచారింపుడు! చౌదరి, సత్యవతికి పితృప్రతిమానుఁడగు గణ్ణయను! అట్టివాని నొకఁడు—హత్యచేసినప్పుడు, తానును తన మామపక్షమూని వానిని శిక్షింపఁ జేయుటకు మారుగా—వాని హత్యనుకూడ తనపై నిడుకొని, వానికి మారుగా తాను ప్రాణపరిత్యాగ మొనరించు టెంత యవివేకము!

రా—అదికాదు మన మొక్క పరమార్థమగు రహస్యవిషయము యోచింపవలెను చచ్చినమామ చచ్చినవాఁడే! ఆతఁడిక నేమి చేసినను రాఁడుకదా! చచ్చిన మామకొఱకై—ప్రేమాస్పదుఁడగు బ్రదికి యున్నవానిపైగల నేరమును బలపఱచినఁ బ్రయోజన మేమి?—అదిగాక సత్యవతికి నాథమునిపైఁగల ప్రేమ యసాధారణమైనది! అమూల్యమైనది! ప్రేమకొఱకై సత్యవతి తనప్రాణములనైన సమర్పించి, యాతని రక్షింపఁగలదు! స్థూలదృష్టికి—సత్యవతి యొసంగుచున్న ప్రేమబలి యప్రాకృతికముగ—దోఁచినను సూక్ష్మదృష్టియందు—మహాకార్యమని తెలియక పోదు.

గో—కావచ్చును. అట్లయిన నిప్పుడు, నాథముని గివాల్యగు మాటయేమి?

గా—నాథముని సాక్ష్యమునందలి సంగతులయందే కొంతవాస్తవము గలదేని—ఆనాటిరాత్రి యాతఁడు, వర్షమున తడిసిన తన వస్త్రములను మార్చి పొడిబట్టలను గట్టుకొని, తడిబట్టలను మూటఁ గట్టి గోదావరిలోఁ బడవైచినట్లు నాథముని వాఙ్మూలమునఁ దెలిపెను. గివాల్వారు, పారవేయఁబడిన మూటయందైన నుండవలెను కదా—ఆతఁడారాత్రి గాకినేని [illegible] వెళ్ళి యుండెచ్చోటనైన దానిని పూడ్చి పెట్టియైన నుండవలెను.

గో—అసలుహత్య నెట్లు జఱిగియుండెనని మీయభిప్రాయము?

గా—ఆరాత్రి, నాతండ్రిని హత్యచేయు నుద్దేశముతోడనే, నాథముని వచ్చియుండవలెను! అందుపై నాతండ్రికిని నాథమునికిని వివాదము సంభవించియుండును. అప్పుడు చౌదరి నాథముని, నాచు తనయింటవదలిన తుపాకినే తీసికొని యాతని గాల్పఁదలంచి పైకెత్తిన

తోడనే, బలవంతుఁడుకావున నాధముని యాతని చేతిలోని తనతుపా కిని బలవంతముగ లాగుకొని తిరుగఁబడి యాతనిఁ బేల్చి చంపి యుండును. అదిగాక మరియొక నిదర్శనముగూడ గలదు. అది నాధ ముని యిచ్చిన వాఙ్మూలముతో నేకీభవించుచున్నది!—

గో—ఆ నిదర్శన మేమి?

రా—భద్రాచలమునుండి యిచ్చటికి వచ్చుకారునందలిడ్రైవ రొకఁడు—మనజనార్దనరావుగారితో కొంతసంభాషణ చేయుచుండగా నేను వినియుంటిని. ఆడ్రైవరు—నాతండ్రిని చంపిన హంతకుని తా నెఱుంగుదునని, జనార్దనరావుగారితో చెప్పుచుండెను. జనార్దనరావుగారి ప్రశ్నలపై తేలిన సారాంశమేమనఁగా—హత్య జరిగిన దినమున నొక పురుషుఁడు కూసవరపు కారునీద దుమ్ముగూడెపు కారుమీద భద్రాచలమున దిగి, తనకారు నెక్కి లక్ష్మీనగరమున దిగెనట! కారులో గూర్చుండి ప్రయాణము చేసినంత సేపును అతఁడు నా తండ్రివిషయమే యడుగుచుండెనట—

గో—(అదరిపడి) ఏమేమీ! ఇది క్రొత్తవిషయమే! నాతో నీసంగతి కొంచెమైనను జనార్దనుఁడు చెప్పలేదే! ఆపురుషుని యాకా రమును, వేషమును ఎట్లుండెనో తెలిసెనా?

రా—ఆ విషయములు తెలియుటచేతనే నాధమునిపై గలయను మాన మధికమగుటకుఁ గారణము! నాధముని వాఙ్మూలమున తానట్టి దుస్తులను గడ్డమును ధరించితినని చెప్పెనో అదేయాకారము—దుస్తు లుగూడనట! అతఁడు గౌరీదేవిపేటనుండి వచ్చియుండును.

గోవిందరా వీనూతన విషయములపై బాగుగ యోచించెను. గౌరీదేవిపేటనుండలి చుట్టుముకాణదారుఁడానాఁడు నాధముని బండిపై బ్రయాణముచేసెనని చెప్పెను! ఇతఁడు మోటారు మీదవచ్చిన వ్యక్తి మాటలను చెప్పుచున్నాఁడు—ఇరువురిమాటలకును వ్యత్యాసము కనఁ బడుచున్నది. ఐనను తుపాకికొఱకు కొక సారు గౌరీదేవి పేటయందలి నాధముని యింటిని పరీక్షించుట ముఖ్యము!

ఆమరునాడు గోవిందరావును రాధాపతియుఁగిని గౌరీదేవి పేటకు వెళ్లుటకు స్థిరపరచుకొనిరి. ఈసంభాషణ పూర్తియగు నప్పటికి వారు లక్ష్మీనగరమునకు చేరుకొనిరి.—

ఏడవ ప్రకరణము.

హంతకుని రహస్యము.

మోహనగారు డ్రయినరు తనతోఁ జెప్పిన విశేషముల నాలకించు టతోడనే జనార్దనున కొక దుర్బుద్ధిపుట్టెను. చౌదరి హత్యారహస్య మును తాను స్వయముగ భేదించి, తనకుఁదగిన కీర్తినిగూడ తానే యపహరించి సుప్రసిద్ధ రహస్యశోధక పరిశోధకుఁడనుబిరుదు పొందవలయుననియభిలషించెను. డ్రైవరు మాటలనుబట్టి, రాధాపతి యొక్కడి యనుమానమునకు లోనయ్యెనో యట్టి యనుమానమునే, జనార్ద నుఁడుబొందెను. నాథమునియే ఆట్టివేషముతో వచ్చెనని యాతని యను మానము. కావున నాతఁడు సత్వరము, గోవిందరావునకుఁ దెలియ కుండ గౌరీదేవిపేటకు వచ్చి యాతని పాతయింటిని శోధింపఁదలంచెను జనార్దనుఁడు—పంచాయితీ విచారణ పూర్తియైన వెంటనే-తన ప్రయాణ వృత్తాంతము నెవ్వరికిని దెలుపకుండ, గౌరీదేవిపేటయందలి నాథ ముని గృహమునకు వచ్చెను. ఆప్పటి కింకను నాథముని గౌరీదేవిపేటకు రాలేదు. జనార్దనుఁడు మారుతాళపుచెవితో నింటితలుపుఁ దెఱచు కొని యింటఁ బ్రవేశించెను. ఆయింట విశేషవస్తు సామగ్రి లేవియును లేవు. నాలుగయిదు గిన్నెలును, ఒక "స్టౌ" పొయ్యియును, హరికేన్ లాంతరును కన్పడెను. ఒకమూల నొకతలగడయు, జంపఖానా యును కలిపిచుట్టిన చాపచుట్ట పదిలపరుపఁబడియున్నది. ఇంతకన్న సంసారమున కుపకరించు విశేషవస్తువు లేవియు జనార్దనున కాయింట గాన్పింపలేదు జనార్దనుఁడొకక్షణకాలము నాసీనుఁడై—నాథముని తనవస్తు లను—ఈపాకిని నెచ్చట దాచియుండునాయని యోచింపసాగెను.

"ఇంటిలో నెచ్చటను వస్తువులు గాన్పించుటలేదు. డ్రైవరు చెప్పిన మాటలవలననైననేమి నాథముని వాఙ్మూలమువలననైననేమి,

యాతనివద్ద కృత్రిమమైన గడ్డము, మీసములును, దొరదుస్తులును, ఉండవలెను. నాథముని సాక్ష్యమే నిజమగునని మనము నమ్మిన యెడల, అవి గోదావరీ జలగర్భమునందుండియుండును. అతనిసాక్ష్యము అబద్ధమైనయెడల, వానిని నాథముని యేదో యొకచోట దాచియైన నుండును. కాదా—స్వరూప నాశనము జేసియైన నుండును. దాచె నని తలంచుట కవకాశము లేదు. ఇంటియందన్ని చోట్లను నేను వెదకి తిని. ఆనాడు మోటారుపై బ్రయాణము చేసినవానిచేతిలో నొకపెద్ద రైలుసంచి కలదనికూడ డ్రైవరు చెప్పుచున్నాడు. ఆరైలుసంచి యెక్కడ నున్నది. నాథముని తనదుస్తులను మూటగట్టి గోదావరిలో వైచితినని చెప్పుచున్నాడు. ఇందేది నిజము? ఏది అబద్ధము! ఈసమస్యను భేదించుటకై—ఈయిల్లు సర్వత్ర—మూలమూలలందును శోధింపవలెను. ఈభీషణ హత్యాకృత్యమునందలి నిజమైన హంతకుడెవ్వడో—నేను శోధింపతీరెదను. గోవిందరావు నాయుడనేక హత్యాన్వేషణములను గావించి కీర్తిగాంచినవాడు. ఆయనకు నూతన యశస్సంపాదన మనావశ్యకము. ఈయభియోగమును నేను గైకొందును. ఈకీర్తిని నేను నాస్వాంశమునకై గణించుకొందును"

యశస్సంపాదనమునందలి కట్టుగలచేత, జనార్దనుడు, తీవ్రమైన యుద్దేశ్యముతో గూర్చుండిన ప్రదేశమునుండి లేచి—యిల్లు నాల్గుమూలలను శోధింపనాగెను. కొంతసేపటికి కాతని కృషి ఫలితమునకు రాదొడంగెను. వంటయింటి మూలయందొకచోట నంధకారమున నాతని కొక భస్మరాశి కాన్పించెను. జనార్దనుని మొగము వికసించెను. అత్యంతోత్సాహముతో దనలో—"నేను తలంచినట్లే జరిగినది. నాథముని, రైలుసంచి నిప్పటికే దెచ్చిన గడ్డలతోను, కృత్రిమ వేష పరికరములతోడనుకూడ తగులబెట్టెను. అతను పంచాయతీ సభయందిచ్చిన సాక్ష్యమంతయు అబద్ధము—శుద్ధాబద్ధము. తనగుడ్డలను గోదావరిలో బడవేయలేదు. దీనిని నేనిప్పుడే ఋజువుచేయగలను" అని తలంచి భస్మరాశిని శోధింపదొడంగెను. ఆభస్మరాసిలోన, రెండు పంట్లము బొత్తములును, మూడు కోటుబొత్తములును, ఒక

యినుపతీగెయు—ఒక యినుప చట్రమును దొరికెను. బొత్తాములు కోటు పంట్లముల బొత్తములనియును, ఇనుపతీగె కృత్రిమమైన గడ్డమునకు బిగింపఁ బడిన తీగెయనియును, ఇనుపచట్రము రైలుసంచి తాలూకు చట్రమనియు జనార్దనుఁడు నిరూపించెను. ఆతఁడా చట్రమును జాగ్రత్తగా పరిశీలింప దానిపైన, "శ్రీ—చౌ" యను నక్షరము లాతనికిఁ గాన్పించెను. అది చౌదరి తాలూకు రైలుసంచియని నిరూపకుఁడు గ్రహించి—

"దీనిని నాథముని దొంగిలించి తనదుస్తులను మొదలగువానిని దీనియందుదాచి యిచ్చటికిఁ గొని తెచ్చి తగులఁబెట్టినాఁడు. ఆమందుఁడు పాపము, అగ్నిహోత్రుఁడు సర్వభక్షకుఁడని నమ్మియుండెనే కాని ఆతఁడు సర్వసాక్షులలో నొకఁడని యెఱుంగజాలక పోయెను. తాను భక్షింపగల్గిన వానినన్నిటిని భక్షించియు, నగ్నిహోత్రుఁడు హత్యకు సంబంధించిన ప్రమాణములను మాత్రము భక్షింపక విడిచినాఁడు. ఇఁక తుపాకివిషయమై అన్వేషింప వలసియున్నది" అనితలపోసి, యీ బొత్తాములును, ఇనుపచట్రమును జాగ్రత్తగా మడిచి పొట్లముగట్టి — ఇల్లంతయు చీఁకటిగా నుండుటచేత, హారిక్కేన్ లాంతరును వెలిగించి దానితో మూలమూలలందును శోధింపఁదొడగెను. అట్లాతఁడు వెదకుచు వెదకుచు, ప్రొయ్యిమీదికి లాంతరునెత్తి చూచెను. ప్రొయ్యిలోన కొన్ని బొగ్గులతోఁ గూడినబూడిద రాశిగాఁ గుప్పజేయఁబడియున్నది. అందులో నేమియు నుండదని భావించి, జనార్దనుఁడటనుండి లాంతరును మరల్పఁదలంచు నంతలో—ఆబూడిద రాశిలోనుండి యేదియో వస్తువు తళుక్కున మెఱయుచున్నట్లాతనికి గాన్పించెను! అనుమానముతో జనార్దనుఁడు తనచేతిలోని లాంతరును ప్రొయ్యిగడ్డపైనుంచి, యాభస్మరాశిని చేతులతో గుల్లగింపనారంభించెను. విశేషప్రయత్నమునవసరము లేకుండనే యత్యాశ్చర్యకరముగ నాతని చేతికొక రివాల్వరుదొరికెను. ఆనిరూపకునకప్పుడుగల్గిన యానందమెప్పుడు గలిగియుండదు. అతఁడు తన యదృష్టమును హృదయముననే స్తుతించుకొనుచు—లాంతరు వెలుగున

రివాల్వరుపైనున్న యక్షరములను చదువగా—నాతనిసర్వాంగ దేహములును, విచ్ఛేదములగునట్లు..."నాథముని" యను నక్షరములు దృగ్గోచరములయ్యెను. జనార్దనుని యానందము మిన్నుముట్టెను. నాథమునిపై హత్యాపరాధమును మోపఁదగిన యాధారములన్నియు సమకూర్పఁబడినవను నానందమున నాతఁడు రివాల్వరును తన జేబులో భద్రపఱచుకొని బయటకువచ్చెను. గుమ్మములోనికివచ్చినంతనే—జనార్దనుఁడు దిగ్భ్రాంతుఁడై నిలువఁబడిపోయెను. ఆతనియెదుట నాతనిగురువర్యుఁడగు గోవిందరావునాయఁడును, ఆతనిప్రక్కన రాధాపతియు నిలువఁబడియుండిరి!



ఎనిమిదవ ప్రకరణము.

గురువు—శిష్యుఁడు.

గురుశిష్యు లొకరిమొగముల నొకరు చూచుకొని దిగ్భ్రాంతులై పోయిరి! గురువున కెఱిఁగింపకయే—తాసచటికి వచ్చినందుల కతఁడేమని భావించునోయని శిష్యుఁడుభీతిల్లెను. ఈప్రదేశమున జనార్దనుడేమిచేయుచుండెనో యూహింపజాలక గురువు తెల్లపోయెను. కొంతసేపటికిరువురును ప్రకృతిమితచిత్తులైరి. శిష్యుఁడు, ధైర్యమువహించి "గురూజీ! నేటికి మనప్రయత్నములు ఫలించినవి. హంతకుఁడు సర్వప్రమాణములతోడను దొరికిపోయినాఁడు!" అనిపలికెను. ఇంతవేగముగ జనార్దనుఁడు హంతకు ననుసంధించితినని చెప్పుటవిని గోవిందరావు సందేహాయత్తచిత్తుడై పోయెను.

గో—ఎవ్వనిని హంతకునిగా నీవు తుదకు నిర్దేశింపఁగలిగితివి?

జ—ఇంక సందేహములతో పనిలేదు. నాథమునియే హంతకుఁడు. అందులకనుకూలసాధనములనన్నిటిని నేను జాగ్రత్తపఱచితాను.

ఆమాటలను విని రాధాపతి దరహాసితవదనుడై—గోవిందరావు నభిప్రాయ మెట్లుండునోయని యాతని ముఖలక్షణముల బరిశీలించెను. జనార్దనునిపలుకులు గోవిందరావునకు కర్ణకఠోరములై యుండెను.

ఆతని వదనముం జూచినకోలఁదియు—జనార్దను నిగూఢాలోచనా ప్రవృత్తిఁ దోఁచెను.

గో—ఏమి? ఏమను చున్నారు? నాథమునిని హింసించలేదా? మీరు స్వప్నావస్థయందుండి నాతో సంభాషించుచున్నారా? లేక, భ్రాంతివహించితిరా?

జ—నేను సంపూర్ణమైన జాగ్రదవస్థయందుండి మీతో సంభాషించుచున్నాను. నేను ననంతమైన భ్రాంతిచెందలేదు. నాథమునిని హంతకుఁడు.

గో—తగిన యాధారములనుప్రమాణములను సేకరించినారా?

జ—తగినన్ని—అంతకన్న నధికములగును సిద్ధపఱుచుకొని యే యున్నాను.

గో—ఇటు చూడుఁడు! మనము రహస్యాపరాధపరిశోధకులము. పవిత్రకృతవిషయమూ దుర్భేద్యమైన పరిపాలనా సంబంధించినది. అనేక విషయములలో మీరు రేకాదు నేనే భ్రాంతుఁడనగుట సంభవింపవచ్చును. నిరపరాధిపై మన యవివేకమూలమున—మన భ్రాంతిమూలమున ద్రోహమును మోపుట మహాపాతకము. ఇందువలన మన కీర్తిప్రతిష్ఠలు నన్నగిల్లిపోవును. పైకి—సత్యప్రమాణములవలెనే కాన్పించు విషయములనేకములు తుదకు నసత్యములై పోవుటగలదు. ప్రతివిషయమును బాగుగ తెలిసి విమర్శింపకయే ఒకరిపై—నేరమును మోపుట మనకు తగినపనికాదు.

జ—అయ్యా! అంతమాత్రము తెలియకుండ నేను నాథమునిపై నీద్రోహమును మోపలేదు. తగినన్ని ప్రమాణములు లభింపకయే నేనాతని నెన్నఁడును హంతకుఁ డనుటకు సాహసించియుండను.

గో—కానిండు. మీ ప్రమాణము లెట్టివో వినెదను. సెలవిండు. ఇట్లు పలికి గోవిందరావు అచ్చట నొక యుచితప్రదేశమున సావధానుఁడై కూర్చుండి. జనార్దనుని ప్రమాణముల నాలకింప సంసిద్ధుఁడై యుండెను. జనార్దనుఁడు, తాను సేకరించిన ప్రమాణములను తాను పొందినయనుమానములను— వానిని నిర్ధారణచేయుదగిన విష

యమములను—చిలవలకు పలవలు పలవలకు కొమ్మలు కల్పించి దాని నొక మహాద్రోహభూజమునుగా సృజించి పలుకసాగెను. జనార్దనుడు నాథముని హంతకుండను విషయమును హృదయ పూర్వకముగ విశ్వసించియుండినందున, అతనిపై ద్రోహముమోపుటకై తాను సంపాదించిన యాధారవస్తువులను గాంచియు, తనవిజ్ఞానమునుపరికించియు గోవిందరావు—మిక్కిలి సంతృప్తుండై తన్ను స్తుతించునని యాతఁడు విశ్వసించియుండెను. కాని యట్లు సంభవింపలేదు. సర్వమును, అతని యూహలను పరిపూర్ణవ్యతిరేక ఫలమునే యొసంగెను. ఆతని పలుకులను వినుచు గోవిందరావు తనవదనమునం దెట్టి వికారమును సూచింపలేదు. నిర్వికారుండై యాతని నిరూపణమునందలి భ్రాంతిని గమనించుచుండెను. గోవిందరావువదనమునందలి స్థితి జనార్దనున కత్యంత భీతిని గలిగించెను. కొంతసేపటికి గోవిందరావు, తనసహోద్యోగినిఁ గాంచి,

“జనార్దనరావునాయుడుగారూ!” అని సంబోధించెను.

ఈ యపూర్వగౌరవవాచక మాతనినోట వెలువడుట యొక యాక్షేపణమువలె జనార్దనునకుఁ దోచెను. అతఁడు తెలతెలఁబోయెను. నోటివెంట నేమాటయు నాడకుండ—ముందాతఁ డేమనునో వినఁగోరిన మాడ్కి ముఖవీక్షణములం బరుపసాగెను.

గో—మీరు వ్యవహారమునిప్పు డెంత పాడుచేసితిరో గ్రహించుకొంటిరా?

జ—ఏమి? నేను వ్యవహారమును పాడుచేసితినా? ఎంత యసందర్భము?

గో—అసందర్భము! నిజమే! అసందర్భముల నన్నిటిని సమకూర్చి—అహంభావముచేత, హంతకుఁడుకానివాని పై హత్యాద్రోహమును మోపి పాపము నార్జించుకొంటిరి. నీ యవివేకమువలన చెడినదాని నింతటితో విడిచిపెట్టి, నీ వీ వ్యవహారమునుండి తొలఁగి చనుము. నేను బాగుచేసికొందును; నీ యవివేకముచేత, ఇంతవఱ

కొక నిరపరాధినియగు బాలిక నిర్మలజీవితము, కళంకితమయ్యెను. ఇప్పు డొక--నిరపరాధియగు బాలుఁ డురికంబమున కెక్కనున్నాఁడు!

జ--ఇది యంతయు నాయవివేకమువలననేనా?

గో--నిస్సంశయముగ, నీయవివేకమువలన--నీ స్వాహంభావమువలన--నీ సగర్వ ప్రవర్తనమువలన--నీవు నాక్రింది యుద్యోగివై యుండియు అత్యాచార మొనరించి స్వాధికారమును వహింపఁదలచితివి! నాతో సంప్రతింపక నీవు స్వతంత్రించితివి? ఈ యభియోగము నందలి నిగూఢతంత్రము నన్వేషించి నిర్వహింపవలసిన కార్యభారము నీయందు లేదు, నాయందున్నది. నీవు నాకీవిషయమునందు కేవలము సహాయ మొనరింపవలసినవాఁడవే కాని స్వతంత్రాధికారముగలవాఁడవు కావు. నీ వెద్దానినైన కనిపెట్టియుండినయెడల దానిని వెంటనే నాకెఱింగించియుండవలసినది! నీ వట్లు సలిపియుండ లేదు. ఆమోటారు డ్రైవరు నీకుఁ దెలియఁజేసిన విషయములను నాకుఁ దెలుపకుండ దురుద్దేశముతో నీవు దాచితివి! పంచాయితీసభ పూర్తిగాకుండగనే, హంతకు నన్వేషించి నాకన్న నధికకీర్తినిఁ గాంచవలయును, మహా కాంక్షతో, నిచ్చటికి పరుగెత్తుకొనివచ్చితివి. ఈ కుటిలోద్దేశ్యములతో సుగమములును కాదగిన రహస్యములను జటిలములుగను, మఱింత దుర్భేద్యములుగను నొనరించి పాడుచేసితివి.

గోవిందరావుపల్కిన పలుకులు జనార్దనునకు హృదయాంతకరములయ్యెను. తాను మిగుల తెలివితేటలను బ్రదర్శించి, కనిపెట్టిన రహస్యమునకై గోవిందరాయఁడు ఈర్ష్యాజాలక తనయం దీర్ష్యాబూని యిట్లు తన్ను--రాధాపతియెదుట నవమానపఱచుచున్నాఁడని భావించెను. జనార్దనుఁ డింకను బాల్యదశయం దుండుటచేత యౌవనము నందలి యుష్ణరక్త మాతని నాడులం బ్రవహించుచు, గురుఁడు పల్కిన పలుకులయందలి పరమార్థమును గ్రహించుట కాతని నశక్తునిఁగా నొనరించెను.

జ--నే నెఱింగిన విషయములను మీకు కెఱిగించి, మీకు విధేయుఁడనై యేల నంచరింప బాధ్యుఁడనై యున్నానో తెలియకున్నది.

గో—తెలియదు, తెలియకనే యుండును, ఆ యౌవనగర్వ మట్టిదే? ఆగర్వమువలననే యథార్థమైన నిరూపణము నొనరించుటకు సామర్థ్యము చాల, దొరికినంతవఱకు—ఆయాధారములతోనే తృప్తి నంది, వానికేభ్రాంతి సహితములగు కల్పనములను గావించుకొని, నిరపరాధిపై హత్యాగ్రహమును మోపితిని! ఇప్పటికైనను, నీవు నీ భ్రాంతిని గ్రహింపఁజాలకున్నావు। చేసిన యకార్యమునకై పశ్చాత్తాపము నందఁజాలకున్నావు!

జ—ఏమి? అట్లయిన నాథముని, నిరపరాధియా?

గో—ముమ్మాటికి — నూరుసార్లకు — వేయిసార్లకు — లెక్కలేనన్నిసార్లకు, నిరపరాధి—నిరపరాధి—నిరపరాధి—ఇఁక చాలునా?

జ—మీరు పట్టుదలము చేసి చేతులుత్రిప్పి—నటనివలె నృత్యము చేయుటవలన ప్రయోజనమేమి? నావద్ద నాధారములు గలవు!

గో—ఆ యాధారములవలన లాభము లేదు అవి నీభ్రమకు తోడ్పడిన కృత్రిమసాధనములు—పాడైనంతవరకు చాలును. ఇఁక ముందు నీవు దేనిని పాడుచేయకుండ నింతటితో నీవు రాజమహేంద్రవరమునకు మరలి పొమ్ము.

జ—ఏమి? నన్నుపొమ్మని చెప్పుచున్నారా?

గో—కేవలము చెప్పుటమాత్రమే కాదు. నేను నీకు పైయుద్యోగిని. నిన్ను నే నాజ్ఞాపించుచున్నాను. ఈక్షణమే నీవు వెడలిపోవలయును.

జ—నేను హంతకునిబయలుపఱచు నాధారములనన్నిటిని స్వయముగా శ్రమవహించి సిద్ధపఱచి యున్నాను. ఇంతపనిజరిగిన పిదప నన్ను చల్లగా నేదోమిషపై సాగనంపి, నాకురానున్న కీర్తినంతను మీరుహరింతురా? ఇదిమీకు తగిన పనియేనా? న్యాయమేనా?

గో—వట్టివట్టిప్రసంగములు చేయకుము. నీ కీర్తికొఱకు నే నాశించుటలేదు. నేనాజ్ఞాపించుచున్నాను. వెడలిపోయెదవా? లేదా?

జ—నేను పోకున్న యెడల నేమిచేయుదురు?

గో—పోనిమ్ము మొదలు, పై యధికారుల శిక్షింపించెదను. అది పోస్టు పై జరుగగలవ్యవహారముగా జరుగును.

జ—సూపరింటెండెంటుగారికి నేనును రిపోర్టువ్రాసికొందును. అభియోగమునందు అన్వేషించుట … పరీక్షించి … వహించిన నన్ను … సూపరింటెండెంటు … వలె వివేకహీనుడుగాడు. నేను కార్యమునందు … మీరు మోసపుచ్చి, యోగ్యతలేక, నాయొక్క నిర్దోషత్వము తెలుపుటకై … గాలించుచున్నారు! వ్రాయుడు; నేనేమి చేయగలను?

జనార్దనుని నుడివిన ప్రసంగమున కొంతనివ్వెరగొంది గోవిందరావొక విషవృష్టి … గర్భహాసము గావించి, … "అట్లయిన నీవిప్పుడేమందువు?" అని పలికెను.

జ—అనుటకేమి? సాధ్యమగు … సమగ్రమార్గముగ జిల్లాకోర్టులో బుజువుచేసెదను. ఇంతకన్న కర్తవ్యమేమి?

గో—నీవు పెద్దమోసగాడవు! నీబొంకులు నీవు తెలిసికొనజాలకున్నావు. ఇంకను అనేకభ్రమలలో మునిగిపోయి, జిల్లాకోర్టునందు నరుత్వము నిరూపించబడలేదనుకొనుచున్నావు!

జ—ఔరా—'భ్రమ— పొరపాటు—' అను నొకేపాట పాడుచుండినందువలన ప్రయోజనమేమి? నే నేవిషయమునందు పొరపడితిని?

గో—ఏవిషయమునందో— నీ వింకను గ్రహించుకొనజాలక పోయితివా? డ్రైవరేమని చెప్పెను? తన మోటారుమీద వచ్చిన గడ్డపువ్యక్తి ఎన్నిగంటలకు లక్ష్మీనగరము చేరెనని చెప్పెను?

జ—తొమ్మిదిన్నరకు—

గో—వాడు నాధవుని యేర్పాటైనప్రకారము, తొమ్మిదిన్నరకు వచ్చినవాడు మరల స్టేషనుదాటి వెళ్ళవలసిన అవసరమేల గలెను? అచ్చట సత్యవతితో నెప్పుడు సంభాషించెను? అప్పటికి వర్షము నిలిచిపోయియుండగా—తడవవలసినదేలవచ్చెను? సత్యవతితో సంభాషించిన యనంతరమున లక్ష్మీనగరమునకు మరలివచ్చి చౌదరిని చంపుట

నవకాశ మేది? అదిగాక—అతఁడు తెచ్చి యిచ్చుట కాల్చిన రైలు సంచిపై 'శ్రీ. చౌ' అను గుర్తు గలదని నిరూపించితివి, మంచిదే! కాని యాసంచి కారులో ప్రయాణము చేసినప్పుడే యాతనివద్ద గలదనిగదా డ్రైవరు చెప్పెను! దాని నెట్లు సంపన్నుడు చంపఁగలఁడు? సంశయ రహితమైన ప్రమాణములపైనఁగదా మనము హంతకుని నిరూపింపవలసినది! ఇన్ని సంశయములుండఁగా నాతని ద్రోహియనుట తప్పుగాదా?

జ-హంతకుని సాక్ష్యమునే మన మాధారముగ గైకొనినయెడల సంశయములు గలుగకుండునా! వాని సాక్ష్యము లన్నియు సత్యములు!

గో—మంచిది! జనార్దనా! నీవు నాథమునిని హంతకునిగా నిరూపించి, యుదకంబమున శిక్షింపఁ దలంచుచున్నావు! నీవు నన్ను కాదని, నా సాక్ష్యమును రేకించి-నాతో సంతరించి కొనవలెనో తలగోకికొని యట్లు విరోధము పెచ్చుకొంటివి దీనికి దగినఫలము ననుభవించి జన్మాంతమును పశ్చాత్తాపపడఁగలవు! ఈవిషయమున నాప్రాణములనైన ధారపోసి, నాథముని హంతకుఁడు కాఁడని నిర్ధారణగావించి, నిజమైన హంతకుని సప్రమాణముగఁ గన్పరచెదను. రాధాపతిగారూ! మీ యెదుటనే, నేను ప్రతిజ్ఞ చేసి చెప్పుచున్నాను. ఇందులకు మీరే సాక్షిభూతులు!—"

రాధా—ఇందుకు నేనును, మహానందము నందుచున్నాను. నే నిదివఱలో నాథమునియే హంతకుఁడని తలంచియుంటిని. కాని నేనే భ్రమప్రమాదములకు లోనై యుందును. హంతకుఁడు నాథమునియే కానిమ్ము! మఱియొకఁడు కానిమ్ము! సత్యవతిని నిర్దోషినిగా నిరూపించుటయే నాయభిమతము! నేను బెజవాడలో చదువుకొనుచున్న కాలమున, నొకానొక పరీక్షయందు నేను రూప్యములను గెలుచుకొని యుంటిని. అది నాస్వార్జితమైనధనము! నాతండ్రిని హత్య చేసిన హంతకుని తమరు సప్రమాణముగ బయల్పఱుపఁగలిగినయెడల నే నావేయి రూప్యములను మీకు బహుమానముగ నిచ్చెదను.

తరువాత నా ఇంకేమియును సభకు బ్రసంగింపఁ బోవ లేదు. ఎవరికార్యములపైన వా రరిగిరి.

తొమ్మిదవ పరిచ్ఛేదము.

భావియత్నము.

పూనిన ప్రతిజ్ఞ ననుసరించి, గోవిందరావు నాయుడు, పోలీసు సూపర్నెంటు దొర వద్దకుఁ బోయెను. గోవిందరావును చూచి దొర యాశ్చర్యపడెను. నిరూపకునియాకృతి గంభీరముగ నుండెను. అన్యోన్య మర్యాదలైన పిదప, దొర కూర్చుండుమనిన యాసనమునం గూరుచుండి గోవిందరావునాయఁ డాతనితో నిట్లు సంభాషించెను.

గో-ఇప్పుడు తమరొక్క ప్రశ్నకుఁ బ్రత్యుత్తర మనుగ్రహింప వలెను. జనార్దనుఁడు—నేను—అను మాయిరువురిలో మీ రెవ్వనిఁ గోరుచున్నారు? నన్ను కోరినచో—వెంటనే యాజ్ఞా పూర్వకముగ జనార్దను నిచ్చుటకి రప్పింపవలెను. కాక, జనార్దనుని కోరినచో—నే నిప్పుడే నాయుద్యోగమునకు రాజీనామా యిచ్చుచున్నాను! దానిని గ్రహింపుఁడు!

దొర గోవిందరావుతో నందఱిపాటునుగాంచి, విస్మితుఁడయ్యెను వెంటనే యేప్రత్యుత్తరము నిచ్చుటకును ఆతనికిఁ దోఁపలేదు,

దొ—ఇదియేమి? అకస్మాత్తుగవచ్చి—సంగతియేమో నాకెఱిగింపకుండ తుపాకిగుండువలె నొక్కటేప్రశ్న వేసిన నేనేమిప్రత్యుత్తర మీయఁగలను?

గో—ఎఱిగించుట కదియేమియును లేదు. అడ్డదిడ్డముగా ప్రవర్తించుచు, జనార్దనుడు వ్యవహారమునంతను పాడుచేయుటను నేను సహింపఁజాలకున్నాను. అతనిమార్గము సరియైనదైనచో, అభియోగము నతఁడైనను తుదముట్టింపవలయును. నామార్గము సరియైనదైనచో—నేనైనను తుదముట్టింపవలయును. రెండునావలలో కాలు పెట్టుట యనుచితము.

దొ—నాయుడుగారూ! మాశాఖలో మీవంటి చతురులగు కార్యదక్షులు—సమర్థులు చాలతక్కువ-జరిగిన హత్యయో నిగూఢమై దుర్భేద్యముగనున్నది. ఇట్టి వ్యవహారమునందు మీరు నగములో మమ్ము భంగపఱచి నిరాశాహతులఁ గావించి చనుట న్యాయము

గాదు. ఏ నేరమును చ్ఛూపక యే సరిగా తన కార్యములను నిర్వహించు కొనుచున్న జనార్దనుని తొలగించుట నాకును న్యాయము గాదు. మీరు కొంచెము నిదానింపవలయునని నా ప్రార్ధన-

గో—అన్ని యాలోచనములను ఇదివఱకే యొనరించుకొని తమవద్దకు వచ్చితిని. ఇఁక యోచనములతో పనిలేదు. సెలవిండు. జనార్దనుని కోరుదురా నన్నుఁ గోరుదురా?

దొ—నేను హఠాత్తుగఁ బ్రత్యుత్తర మెట్లీయఁగలను. కొంచెము యోచించుకొనుట కవకాశ మిండు!

గో—యోచనములకు సావకాశము లేదు. కార్యము మీఱి వచ్చినది. ఇప్పుడు నాకు ప్రతినిమిషమును చాలవిలువగలదిగా నున్నది. ఏదో యొకటి శీఘ్రముగ నిప్పుడే తేలిపోవలెను.

జనార్దనుఁ డిదివఱకే దొరకు తంతిమూలముగా—తానొనర్చిన యనుసంధానఫలితమును, హంతకుని నిరూపించుటయు, జిల్లాకోర్టుకు పంపనుండుటయు—మున్నగు విషయములను తెలియఁజేసియుండెను. దొరకు జనార్దనునిపై చాలవిశ్వాసము కుదిరియుండెను. పెద్దవాఁడై నందున, గోవిందరావు మతి చెదరి యిట్లు మొండిపట్టుదలవహించి వాదించుచున్నాఁడని తలంచెను.

దొ—అయ్యా! మీరు మమ్ము కేవల మన్యాయము చేయుచున్నారు! ఎన్నివిధముల చెప్పినను వినక మీరు పట్టినకుందేటికి మూఁడే కాళ్ళనుచున్నారు. దీనినిఁగాని యోచించుకొనుటకు నా కవకాశము నైన నిచ్చుటలేదు. నేను చేయఁగలిగిన దేమియును లేదు. మీవంటి దక్షులగు నిర్వాహకులను పోగొట్టుకొనుటచేత నాకు చాలవిచారముగ నున్నది. నేను విధిలేక-మీ రిచ్చు రాజీనామాను స్వీకరించుచున్నాను.

గో—మంచిది—సెలవు. దయయుంచుఁడు.

ఇట్లు పలికి గోవిందరావు వడివడి నాప్రదేశమును వదలిపోయెను. మరియొకమాటను దొర తననోట నుచ్చరించుటకైనను గోవిందరా వెడమీయలేదు. అకస్మాత్తుగ సంభవించిన యీ విషమసంఘటనము యొక్క ఫలితము భవితవ్యమున నెట్లగునో యని దొర చాలసేపు

తనలోఁదానే తర్కవితర్కములు గావించుకొనుచు దీర్ఘాలోచనయందు మునింగిపోయెను.

*　　*　　*　　*

జనార్దనుఁడు నాథమునిపై నపరాధము బలపఱచు నిమిత్తమై జిల్లాకోర్టున కరిగెనని గోవిందరావు తెలిసికొని జిల్లాకోర్టుయొక్క ఫలిత మెట్లుండునో తెలుపవలయునని యొకరికి వార్తనంపెను. జిల్లాకోర్టునుండి సకాలమునకు జవాబు వచ్చెను. నాథముని హంతకుఁడని నిర్ధారణచేయ బడినట్లు జిల్లాకోర్టునుండి వచ్చిన సమాచారమునుగాంచి గోవిందరావు తానుభావించినట్లే యుండినందున అవార్తవిని ఆశ్చర్యపడ లేదు. ఇఁక నాథమునికి శిక్షజఱుగులోపలనే, తనపట్టుదలను—తననిరూపణ ములను ప్రారంభింపవలయునని తలంచుచుండఁగనే—యాతని దర్శన మునకై—యెవ్వఱో వచ్చినట్లు సేవకుఁడు వర్తమానముం గొని వచ్చెను. గోవిందరావు వచ్చినవా రెవ్వఱో చూడఁదలఁచి దర్శనాగా గారము లోనికి రాగా అచ్చట నాసీనయైయున్న సత్యవతి యాతని కాశ్చర్యముం గలిగించెను.

"ఇప్పుడు నే నిచ్చట మీకుఁ గాన్పించుట విస్మయప్రదముగ నుండియుండును" అని పలికెను.

గో-ఔను. ఆశ్చర్యముగనే యున్నది. మీరు నాకొఱకు శ్రమ వహించి యింత దూరమునకు వచ్చుట కేదియో బలవత్తరమైన కారణమే యుండితీరవలెను.

స—జిల్లాకోర్టులో నెట్టితీర్మానము గావింపఁబడినదో తెలిసి కొంటిరా?

గో—ఆఁ—ఇప్పుడే కాకినాడనుండి తంతి వచ్చినది!

స—నాయాశలన్నియు నిప్పుడిల త్రోసివేయఁబడె, నాకు మారుగా—నాథ మునిపై హత్యాపరాధము స్థిరపఱుపఁబడినది!

గో—ఔను; అట్లే తెలిసినది! కాని, యిది చాల ఘోరము!

స—అట్లయిన నికముందు మీ రేమొనర్ప సంకల్పించితిరి? తా ముద్యోగమునకు క్రొత్తగా రాజీనామానిచ్చితిరని వింటిని! అందు లకు హఠాత్తుగ నెట్టివిపరీత పరిస్థితులు ఘటిల్లెనో నేను వినవచ్చునా?

గో—హత్యావిషయములను సరిగా విమర్శించి సక్రమపద్ధతిని పనిచేయక జనార్దనుఁడు కార్యమును పాడుచేసినాఁడు. అతఁడు నాధమునిని ద్రోహిగా నిరూపింపఁదలఁచినాఁడు. అట్టి జనార్దనుని కార్యరంగమునుండి తొలగింపవలసినదని నేను దొరను కోరితిని. కాని యాతఁడు నాకోరికను నిరాకరించి నారాజీనామాను మాత్రము స్వీకరించెను.

స—అట్లయిన, జనార్దనుని నిరూపణము దోషసంకలిత మని మీరు తలంతురా? నాధముని దోషికాఁడా?

గో—నీవలెనే, ఆతఁడును సంపూర్ణముగ దోషరహితుఁడు. హంతకుని మోసమున జిక్కుకొని జనార్దనుఁడు భ్రమపడెను. ఈసంగతిని నేను మొదటినుండియు బాగుగ నెఱిగియుంటిని.

స—హంతకుఁ డెవ్వఁడని తమరు నమ్మెదరు?

గో—దానిని బాగుగ నిర్ధారణచేయ లేను. వ్యక్తి యెవ్వఁడైనను హత్యాదినమున, మోటారులో ప్రయాణముచేసిన దొరదుస్తుల వాఁడును, నాధమునియు నొక్కఁడేయని జనార్దనుని నమ్మకము. కాని వాఁడు నాధముని కాక వేరొకవ్యక్తియని నానమ్మకము.

స—నాధముని నిరపరాధియనువిషయమున తమ కింత నమ్మక మెందులకు?

గో—ఇప్పుడే కాదు; నేను మొదటినుండియు అట్టినమ్మకముతోడనే యుంటిని. నేను నీవాఙ్మూలమును తొలుతనే విశ్వసింప లేదు. ప్రారంభమునుండియు నీవు నాధమునిని ద్రోహినిగా నిర్ణయించి, ఆ ద్రోహమువలన నాతని కెట్టి యపాయమును గలుగకుండ నీవువైనుండి రక్షింపఁజూచుచుంటివి. అందులకు కారణ మేమి? నీవు నాధమునిని హంతకునిగా నేల సందేహించుచుంటివి?

స—అట్టి సందేహములు కారణాంతరములచేత, నా కిదివఱలో గలిగియుండెను. కాని యిప్పు డట్టిసందేహము తొలఁగి పోయినది. దీనికంతటికిని ఆతఁడు వ్రాసిన యొకలేఖ కారణము. అతఁ డాలేఖను వ్రాసి మా యింటిలోనుంచి వెళ్ళెను. దానిని నేను వెంటనే చూడలేదు. తరువాత చూచి గ్రహించుకొంటిని.

గో—ఇప్పుడా లేఖ నీవద్ద నున్నదా?

స—ఉన్నది!—

ఇట్లు పలికి, సత్యవతి స్వకీయవస్త్రాభ్యంతరమునుండి యొక లేఖను దీసి, నిరూపకుని కందించెను. ఆ లేఖ యీ క్రిందివిధముననుండెను.

"మనోహరీ!

నీవు నీ మనోనిశ్చయమును, లేఖమూలమున నా కెఱిగించెద నని చెప్పితివి! కాని నీమనస్థితినిజూడఁగా నీకడనుండి యనుకూలమైన ప్రత్యుత్తరమును నేను పొందఁగల్గుదునను నమ్మకము నాకు గల్గుట లేదు. అననుకూలప్రత్యుత్తరమును, నాముఖమున నీవు వచించుటకు సందేహించి లేఖామూలమునఁ దెలియజేయుదునని పలికియుందువు, అట్టి దుర్భరమైన లేఖనుగాంచి నేను సహింపఁజాలను. నాహృదయము ప్రస్తుతస్థితియందు—ఐహిక విషయ వాంఛలయందు చాలవిరక్తమై యున్నది. నిన్ను చూచి మఱియొకసారి, యీ రాత్రియే సంభాషించి, మనవిషయమును పరిపూర్ణముగ స్థిరపఱచుకొని పోవఁదలచి వచ్చితిని. కాని, నిన్ను కలసికొని సంభాషించునదృష్టము నాకు కలుగలేదు. ఇక మీఁదట నేను చాలదూర దేశమున కరిగి యచ్చట ప్రశాంతజీవనము నొనరింప సంకల్పించితిని. నిన్ను తిరిగిజూచుట యసంభవమను విషయ మట్లుండఁగా నీప్రత్యుత్తరము నాకు చేరుసంతవఱకైన నే నీప్రాంతములయందుందునో లేదో కూడ చెప్పజాలను.

ఇట్లు నీప్రియమైన

నాధముని."

ఉత్తరమును గాంచి, గోవిందరావు శిరఃకంపనము చేసి, "ఇది నీ కెక్కడ లభించినది?" అనియడిగెను.

స—బయటివరండాలోని స్తంభపునెఱియలో గుచ్చబడి యున్నది?

గో—ఇది నీ కెప్పుడు దొరికినది?

స—నేటికి రెండుమూఁడుదినములకు పూర్వమున—

గో—నీవు, నా సహాయము నపేక్షించివచ్చినట్లున్నావు. ఇప్పుడు నే నుద్యోగమును చాలించికొనియున్నాను. నీ కెట్లు సహాయము చేయఁ గలనో తోఁచకున్నది.

స—నేను మీపైన నాయాశల నన్నిటిని నెలకొల్పి యిచ్చటికి వచ్చితిని; ఉద్యోగమునందుండియే తమరు నాకు సహాయము చేయ నక్కఱలేదు. మీ రెట్లు హృదయపూర్వకముగ నాథమునిని, నిర్దోషి యని విశ్వసించుచున్నారో—అట్లే లోకమునకును ప్రకటనపరుపఁ బ్రార్థించుచున్నాను. మీ కీకార్యభారము తప్పదు.

గో—నేనును అట్లేకోరుచున్నాను. అదిగాక, నామతమునకు వ్యతిరేకముగ సంచరించి, నాథమునిపైన-హత్యాపరాధముం ద్రోసిన, యవివేకియగు జనార్దనునితో—నాథమునిని, నిర్దోషిగా నిరూపించు వ్యవహారమునందు నేను నాసర్వప్రయత్నములను వినియోగింతునని యును, తుదకు ప్రాణత్యాగమునకైన వెనుదీయఁబోననియుఁ బ్రతిజ్ఞ పట్టితిని. ఆప్రతిజ్ఞానుసారముగ, నట్లే నాథమునిని, నిర్దోషిగా నిరూ పింప శతథాప్రయత్నించెదను కాని నీవు నాప్రశ్నలకు యథార్థమైన సదుత్తరముల నొసంగినగాని నేనేమియుఁ జేయజాలను. నీవు హృదయ మును విప్పి ప్రత్యుత్తరముల నొసంగి సహాయపడకుంటివేని—నా యన్వేషణమార్గము సందేహకంటకాకీర్ణము కాఁగలదు.

స—అప్పుడు పంచాయితీ విచారణమున, వాఙ్మూలము నొసం గుటయందు పరిస్థితుల ననుసరించి,కొన్నియెడల ననృతముల నాడవలసి వచ్చినదని నేను సమ్మతింపక తీరదు. అంతమాత్రముచేత, తమతో ఈసందర్భమునందు నయిత మనృతముల నాడి నామార్గమునందు, నేనే ముండ్లకంచెల నిడుకొందునా?

గో—మంచిది. అట్లయిన నాకు గల సందేహములను రెంటిని తొలుత దీర్పవలయును.

స—ప్రశ్నింపుఁడు, అట్లే చెప్పెదను.

గో—మృతవ్యక్తి శరీరమునందు రెండురంధ్రములు గలవనిన సంగతిని, నీ వెట్లెఱుంగఁగల్గితివి?

స—పంచాయతీ విచారణ మధ్యమున కొంత మూర్ఛనందగా వేంకటేశ్వరుఁడును నేనునుగూడ నుపచరించితిమి. ఆ యవకాశము నందు, నేను వేంకటేశ్వరునివలన నీసంగతిని, తెలిసికొనఁగలిగితిని.

గో—ఓ! అట్లు చెప్పుము.-ఆహాహా! నే నీసమస్యను భేదింపఁ జాలక యెంత యోచించి శ్రమపడితిని! పంచాయతీ మధ్యమున సాక్షి యగు వేంకటేశ్వరునకును నీకును సంభాషణావకాశమును గల్గించుట మాతప్పు. అట్టి యవకాశము కల్గెనని యెఱింగియుండినచో తప్పక నే నభ్యంతరపఱచియే యుందును.

స—రెండవ సందేహ మెట్టిది?

గో—నీమామ వ్రాసిన మాంత్రికనామని ర్దేశపత్రము — నాధ మునికెప్పటికైనను ప్రమాదము గలిగించునది యని నీవు బాగుగ నెఱిగియుండియు, పొరపాటుతోఁగూడిన యాపత్రమును వాగ్దానపూర్వ కముగ నేల దాచియుంచితివో—నేను నిర్ణయింపఁజాలకపోయితిని.

స—అదియా మీసందేహము! అందులకై నేను చాలదూరా లోచనము చేసినపిదప, ఆపత్రమును దాచియుంచితిని. తమతో మా ప్రేమరహస్య విషయములను వచియించుట, అనుదానకైన నా కనుచితమైయైనను, తమరు పుత్రికాప్రాయముగ నన్నుఁ బ్రశ్నించు చున్నారు గావున, నిస్సంశయముగ మనవి చేయుదును. నాధమునికిని నాకును, అకళంకమైన యనురాగము నెలకొని యున్నమాట వాస్త వము. ఇప్పు డాతనిపై కళంకము నెలకొనియున్నది. ఈసందర్భమునం డాతఁ డెందేని పలాయితుఁడై పోయి, ప్రజలలో నలజడితగ్గి—ప్రజ నీ కళంకవిషయమును మఱచినపిదప నిటకు మఱల నరుదెంచి, మా పూర్వ ప్రణయ కథను నాకు జ్ఞప్తికిఁదెచ్చి, తన్ను పెండ్లియాడ నిర్బంధ పఱుపవచ్చును. కళంకచరిత్రుఁడై యున్న నాధమునిపై విరక్తినిఁ జెందియున్న నే నాతని నప్పుడు పెండ్లియాడ ననుమతించుట యసంభ వముగదా! అప్పుడు నే నేయాధారమును జూపి యాతని నిరాకరింపఁ గలను? అందులకై యాధారముగ నుండుటకై నే నీకాగితమును దాచియుంచితిని.

గో—మంచిది. నా సందేహములు నివర్తితములైనవి!

స—ఇప్పుడు మీరు హంతకు ననుసంధించుటకు ప్రథమమున నేమి చేయదలంచితిరి?

గో—నాథముని తడిబట్టలపై నా కనుమానము గలదు. అవి గోదావరీజలములందు గలవో లేవో యనుసంధించి తెలిసికొనగల్గిన యెడల మన సందేహములు చాల విడిపోఁగలవు!

స—వానిపై మీకు గల సందేహ మేమి? అవి యేవిషయము నందు మన కాధారము నీయఁగలవు?

గో—మోటారులో ప్రయాణము చేసిన వ్యక్తియు, నాథమునియు, జనార్దనుని యుద్దేశానుసారముగ నేకవ్యక్తి-నాయుద్దేశానుసారముగా రెండు వ్యక్తులు. ఒకవ్యక్తి యొక్కదుస్తులు నాథముని ఇంటియందు దహనపరుప బడినట్లు జనార్దనుని ప్రమాణముగలదు. నాథముని వాఙ్మూలము ప్రకారముగా గోదావరీగర్భమునందు నాథముని దుస్తులమూటనుగూడ, మనము కనుగొనఁగలిగితిమేని, నాథమునియు మోటారుపై ప్రయాణము చేసినవ్యక్తియు నొక్కఁడుకాక యిద్దరను మాట రూఢియగును. అట్లయెనచో... హంతకుఁడు నాథముని యెన్నడును కాఁజాలఁడు! కాక—మోటారుపై వచ్చిన వ్యక్తియే యదార్థమైన హంతకుఁడు! గోదావరిలో దుస్తులే యదృష్టవశమునఁ గాన్పించినయెడల, నింతటి ప్రయోజనకరమైన ప్రమాణములు లభింపఁగలవు!

స—అట్లయినయెడల—నాథముని యింటిలోని కాదుస్తు లెట్లు రాఁగలిగెను?

గో—నీ వూహింపఁజాలవా?

స—నాథమునిపైన, నీయపరాధమును మోపనెంచి, హంతకుఁ డుద్దేశపూర్వకముగఁ గొనివచ్చి దహించియుండవలెను! ఇదేనా మీ యనుమానము?!

గో—సెబాస్! జనార్దనునికన్న నీవు సూక్ష్మబుద్ధి గలదానవు! నీ యూహయే నిశ్చయము! జనార్దనునివంటి మందమతులకు నిరూపకులకంట దుమ్ముగొట్టనెంచిన చతురుఁడగు నాహంతకుఁడు చేసినతంత్ర

మిది! దానిని భేదింపఁజాలక జనార్దనుఁడు హంతకుని యభిప్రాయ ప్రకారమే నాధమునిపై నపరాధమును మోపెను! అది సరిగాని, నీ ఛాయాపట మొక్కటియే కలదా? రెండు గలవా?

స—ఒక్కటియే కలదు.

గో—అనగా--నీవొక్కటియేకలదని యెఱుంగుదువన్నమాట! నీ నెఱుంగకుండ మరియొక పట ముండుట యసంభవమా?

స—కాదు. కాని రెండవది కలదను మాటను నే నెఱుంగను, వినను లేదు—

గో—అట్టివి రెండుగలవని నాయనుమానము! మంచిది— నీ మామ నెప్పుడు దహనము చేసెదరు?

స—ఎల్లుండి చేయుట కాజ్ఞ లభించెనని తెలిసినది!

గో--దహనమునకు పూర్వ మొకమారు నేను శవమును మరల పరీక్షింపవలసియున్నది. మన మీనాఁడే స్టీమరుపై బయలుదేరవలెను.

స—మంచిది. అట్లే చేయుదము!

గోవిందరావును, సత్యవతియుఁ గలసి యానాఁడే బయలుదేరి భద్రాచలమునకు వెళ్ళి యటనుండి మోటారుపై లక్ష్మీనగరమునకుఁ జేరుకొనిరి.

పదియవ ప్రకరణము,
క్రొత్తసంగతులు.

లక్ష్మీనగరమునకుఁ జేరిన తరువాత—గోవిందరావు. మృత వ్యక్తి యొక్క కళేబరమును, పునఃపరిశీలన మొనరించుటకై డాక్టరు సహాయమున, నాగదిలోనికిఁ బోయెను. మృతవ్యక్తి చేతియం దొక విలువగల వజ్రాంగుళీయ ముండెను, అది చౌదరి వ్రేలియందు చాల కాలమునుండియు నుండియుండుటను, జను లందఱు నెఱుఁగుదురు. ఆయంగుళీయకమును నిరూపకుఁడు శవమువ్రేలినుండి బలవంతముగ నూడఁబెఱికి పరిశీలింపసాగెను. చూడఁగా-చూడఁగా-నాయంగుళీయ ముపై రెండాంగ్లేయాక్షరములుండినట్లు గ్రహించెను, అవిచాలయొండ్లకు

పూర్వము చెక్కబడినకతమున అరిగిపోయి యస్పష్టముగఁ గాన్పించు చుండెను. గోవిందరావు విశేష ప్రయత్నమున నాయక్షరములు, "జె-ఆర్" (J-R) అని చదువఁగలిగెను. ఈ "జె-ఆర్" అని యక్షరముల యర్థమేమైయుండునాయని యాతఁడు పరిపరివిధముల నాలోచింపఁదొడఁగెను. "శ్రీరాములు చౌదరి" అను పేరునకు "జె-ఆర్" అను నక్షరములెట్లు సరిపడఁగలవు? "ఆర్" అను నక్షరము శ్రీరాములు అనునర్థము చెప్పినను, 'జె' అను నక్షరమున కర్థమేమి? చౌదరి అను పదమునకు సి-హెచ్ (C-H) అని యుండుట సహజము అదియైనను ప్రారంభమునను ండవలసిన యవసరము లేదు. అసలు "జె-ఆర్" అను విలాసము శ్రీరాములుచౌదరి నామమునకు సంబంధించినదే కాదని తుదకు గోవిందరావునకుఁదోఁచెను. ఇది చౌదరి నామము కానియెడల నెవ్వరినామము? ఈ యంగుళీయ మెవ్వరిది?

సత్యవతి తాలూకు ఛాయాపటముపైన నుయితము కొన్ని యక్షరములను చూచినట్లు గోవిందరావున కిప్పుడు జ్ఞప్తికివచ్చెను. కాని యా యక్షరములనాతఁడు విశేషపరిశీలనము చేసియుండలేదు. చూచిన జ్ఞప్తియు నాతనికి సరిగానుండలేదు. గోవిందరావు హృదయగతమున, "జె-ఆర్" అను నక్షరముల భావమును భేదించుటయు, ఛాయాపటముపైగల యక్షరములను తెలిసికొనుటయు జరిగినయెడల, చాల వరకు రహస్యము బహిర్గతమగునని తలపోసెను. తరువాత, నాతఁడు మృతవ్యక్తివదనమును, తదేకదీక్షతో—చాలతడవు పరిశీలించెను. ముఖ మంతయు నగ్నిజ్వాలవలన కాలి, బొబ్బలెక్కియున్నది.

ముఖము వికారమై వ్యక్తియొక్క స్వరూపనిర్ణయమునకు పోల్చుట కెట్టి యవకాశమును లేకుండెను. గోవిందరావు చాలతడవు మృతవ్యక్తి ముఖమును చాలసేపు పరీక్షించి, హఠాత్తుగ నేదియో నూతనాభిప్రాయము తోఁచినవిధమున మొగము చిట్లించి బొమలెగురవైచి యాప్రదేశమునుండి బయటకు నడచుచు, "డాక్టరు గారూ! నా కీ శవకళేబరముతో పనియైపోయినది! ఇక తలుపులను

బంధించి బయటకు రావచ్చును!" అనిపలికెను. అందఱును బయటకు వచ్చిరి.

గో—డాక్టరుగారూ! ఈ యంగుళీయముతో ముందు కొంత ప్రయోజనము కలుగఁగలదు. కావున దీనిని రావుసాహెబుగారివద్ద జాగ్రత్తపఱచునట్లుచెప్పి వారికొసంగుఁడు నాకవసరమైనపుడు దీనిని నేను కోరుదును.

డా—ఈ యుంగుళీయముతో హత్యావ్యాపారమున కేమి సంబంధ ముండునా?

గో—ఉన్నది. ఏలను—హత్యచేయఁబడి మరణించిన వ్యక్తిని దహనముచేయునపుడు శరీరమునందట్టి సువర్ణాభరణములైన నేల యుండవలయును?

డా—మంచిది. అట్లే దీనిని రావుసాహెబుగారి కిచ్చెదను.

తరువాత డాక్టరుసాహెబు వెడలిపోయెను గోవిందరావును, సత్యవతియు నొకచో నాసీనులై యిట్లు సంభాషించిరి.

గో—అమ్మాయీ! నీ మామచేతిపైఁ గల యుంగరమును, నీ వెన్నినాళ్ళనుండియు చూచుచుంటివి?

స—నాకు బుద్ధివచ్చినప్పటినుండియు జూచుచుంటిని!

గో—ఇది నీ మామ యుంగరమా? కాక మరియెవ్వరి దైననా?

స—ఏమో—నాకాసంగతి తెలియదు!

గో—దానిపైఁగల యక్షరములను, నీ వెన్నఁడయినఁ జూచి యుంటివా?

స—చూడలేదు. దానిపై కొన్ని యక్షరములుగలవా?

గో—కలవు! అవి యాంగ్లేయాక్షరములు "జె-ఆర్" అను విలాసముగలదు. ఇది యెవరిపేరునకర్థమో తెలిసికొనలేక, కొట్టుకొను చున్నాను. మీ అమ్మపేరేమి చెప్పగలవా?

స—మాయమ్మ నా బాల్యమునందే నాకు జ్ఞాపకముకలుగక పూర్వమే మరణించినది. ఆమె నామమును నే నింతవఱకు తెలియఁగను.

ఆవిషయమై నేను నామామను ప్రశ్నించినప్పుడెల్ల—ఆయనముఖమున దుఃఖచిహ్నములు పొడసూపుచుండెడివి! అందువలన కాలడు ప్రత్యుత్తర మీయక పోవుట యట్లుండఁగా, తరువాత రెండుమూఁడు దినములదాఁక నన్నపానీయములనుగూడ సరిగా గైకొనక యేకాంతముగ గూరుచుండి తీవ్రయోచనానిమగ్నుఁడై వెఱ్ఱివానివలె సంచరించుచుండువాఁడు. ఆయనస్థితి యట్లు మారిపోవుచుండుటను జూచి సహింపఁజాలక నేను క్రమముగ ఆయనతో నా ప్రసంగ మొనరించుటయే మానుకొను చుండుదానను.

గో—బహుశః—మీయమ్మపేరు "జ" యను నక్షరముతో ప్రారంభింపఁబడినదై యుండునని నా నమ్మకము.

స—అట్లయిన ఈ యుంగరముకూడ—

గో—ఔను; మీ యమ్మదేయని నావిశ్వాసము.

స—కావచ్చును. ఐనంతమాత్రమున, నామామ హత్యతో నీయుంగరమున కెట్టి సంబంధము గలదని తలంచెదరు?

గో—సంబంధము కలదనియు, లేదనియు, నిప్పుడు నేను దృఢముగ చెప్పఁజాలను. నీఛాయాపటముపై గూడ కొన్ని యక్షరములు గలవు. అవి ఏ యక్షరములో తెలిసిన పిదపగాని యీమాటను ధ్రువపఱచి చెప్పఁజాలను. ఇప్పుడా ఛాయాపటము జిల్లాకోర్టులో దాఖలు చేయబడియున్నది. దానిపైఁగల యక్షరములను కనుఁగొనవలెను. అందులకు నేడే, తంతినిచ్చి యీ వృత్తాంతమును, తెప్పించెదను.

గోవిందరావు ఆదినమే-జిల్లాకోర్టునకు తంతినిచ్చెను. ఆదినము ననే మృతవ్యక్తి దహనక్రియలు జఱిగిపోయెను—సాయంకాలము వేళకు జిల్లాకోర్టునుండి ప్రత్యుత్తరమువచ్చెను! ఛాయాపటముమీఁద, జె— ఆర్ "అను నాంగ్లేయాక్షరములు వ్రాయఁబడి యుండినట్లు—గోవిందరాయని యభిప్రాయానుసారముగ జవాబువచ్చెను. దానిని గాంచి, గోవిందరావు చాలసంతృప్తుఁడయ్యెను. ఆసంగతి నెఱిగించుటకై గోవిందరావు సత్యవతికడ కరుగునప్పటికి సత్యవతియే యాతని కెదురుగ నొక పుస్తకమును గొనివచ్చుచుండుట గాన్పించెను, ఆమె

పదన—మానందసూచకమై సంతృప్తిని దాల్చిన చిహ్నములతోఁ గూడియుండుటఁ గాంచి గోవిందరావు, నూతనవృత్తాంత మేదియో కలదని గ్రహించెను. సత్యవతి యాతని కొకపుస్తకముం జూపెను. అది భగవద్గీత— దానిపై "జానకీ" యను నక్షరము లొకచోటను, అది శ్రీరాములు చౌదరివలన నాతని చెల్లెలగు జానకి కొసంగఁబడిన ట్లింకొకచోటను వ్రాయఁబడియుండెను. దానినిఁ జూచి గోవిందరావు కూడ చాల సంతృప్తుఁడయ్యె.

గో-సత్యవతీ! ఈపుస్తకము సీతల్లిది. ఆమె పేరు జానకియైనట్లు ధ్రువపడినది! ఇది మన కెంతో యుపకారము చేసినది! ఈ గ్రంథము నీ కెచ్చట లభియించినది?

స—నేను నామామ పుస్తకములను తిరుగవేయు చుండఁగా వానిలో నిది కనఁబడినది. నాతల్లిపేరు, జానకియగుటచేత తమరు నిరూపించిన యాయంగుళీయకము నాయమ్మదే కావచ్చును. దానిపైఁ గల "జె" యనునక్షరమునకు జానకి యనుభావము సరిపోవుచున్నది కాదా?

గో—ఔను. నా స్తవమును గ్రహించితివి! కాని ఉంగరము మీఁదను పటముమీఁదనుకూడ కేవలము "జె" అను నక్షరముమాత్ర మేకాక, "జె-ఆర్" అని యున్నది. "ఆర్" అనునక్షరమున కర్థమేమో తెలియుట లేదు. ఒకవేళ సీతల్లిపేరు కేవలము జానకిమాత్రమేకాక "జానకీరమణి" యనిగాని "జానకీరత్నము" అనిగాని యింకేమైన నుండునేమో!

స—దానిని నే నెట్లు చెప్పఁగలను?

గో—అట్లునుగాక, "జె" అనునది సీతల్లిపేరును "ఆర్" అనునది సీతండ్రిపేరును కాఁగూడదా?

స—కావచ్చును. అదియును సంభవమే!

గో—మంచిది. దాని నట్లుండనిమ్ము. ఈరాత్రి నేను గోదావరీ జలములం దన్వేషణ మొనరింపఁ దలఁచియున్నాను.

స—ఎందులకై?

గో—నా ధనముని పారవైచిన బట్టలమూటకొఱకు—

స.—అందువలన నంతగా ప్రయోజన ముండదని నే నను కొనను. గోదావరిలో — ఎప్పుడో పాఱవైచినమూట కొట్టుకొని పోకుండ నింతకాలము నిలిచియుండునా? అదిగాక, రాధాపతి యీ మధ్య వెదకి నిరాశ నందినట్లు నాతో వచించినాఁడు.

గో.—కానిమ్ము. నేనును వెదకిచూచెదను. అందువలన ప్రమాద మేమి?

పదునొకండవ ప్రకరణము.

బట్టలమూట.

ఆరాత్రి గోవిందరావు గోదావరీజలములయం దన్వేషణ మొనరింపఁ బ్రయత్నించి యట కరుగు సన్నాహమునందుండి, ముందుగా సత్యవతినిఁ దిలకించి,

"రాధాపతి కానుపించుట లే దేమి? అతఁ డెచ్చటి కరిగినాఁడు?" అని ప్రశ్నించెను.

స.—అతఁ డీదినమున మధ్యాహ్నభోజనమైన వెంటనే యూరిలోనికిఁ బోయెను. రామసాహెబుగారి యింటికి కరుగుదునని చెప్పినాఁడు. బహుశః ఈరాత్రికూడ వచ్చుటనే గనుపునేమోయని తోఁచుచున్నది.

గో.—ఈరాత్రి నేను చేయఁబోవు నన్వేషణ మెంత రహస్యముగనున్న, నంత శ్రేయస్కరము. ముఖ్యముగ రాధాపతి దీని నెఱుంగకుండ నుండవలయునని నాయుద్దేశ్యము. ఏమనఁగా-అతఁడు, మొదటినుండియు నాథమునిపై నపరాధమును తోఁయ సంకల్పించుచున్నాఁడు. అది యెందులకో నే నాతని యభిప్రాయమును గుర్తింపఁజాలకున్నాను. మన మిప్పుడు చేయుబోవు కార్యము నుద్దేశ్యము నాథముని నపరాధమునుండి తొలగించుటయై యున్నది. కావున రాధాపతి దీని నెఱుంగుట కొంతప్రమాదహేతువగును. కాని ఇప్పుడు మన కొకవ్యక్తి సహాయుఁడుగా నుండుట మంచిది. ఆవ్యక్తి మనసా నాథముని శ్రేయము నభిలషించినవాఁడుగా నుండవలెను. అట్టివాఁ డెవ్వఁడు గలఁడు?

స—ఏమి? అంగుల కింత యోచన యేల? రాజారావు మనకు సహాయుడుగ నుండగలడు. మనము నాధముని శ్రేయస్సు నభిలషించి యీ ప్రయత్న మంతయుం జేయుచున్నామని తెలిసినయెడల రాజారావు తన సర్వశక్తులను వినియోగించి పనిచేయంగలడు?

గో—ఔను. మంచిసంగతి జ్ఞాపకముచేసితివి! మీ లక్ష్మీదేవి యింటివద్దనున్న యెడల, రాజారావును పిలిపింపుము.

సత్యవతి లక్ష్మితో రాజారావును బిలువవలసినదని చెప్పి, వెంటనే యాతనికడకు వచ్చెను.

గో—మీమామ ధరించు పంట్లము-కోటు, నుండినయెడల తీసికొనిరమ్ము-అవి మాయకుండ నుండవలెనన్న నిర్బంధ మేమియును లేదు. చిరిగినను సరియే—మాసినను సరియే!

సత్యవతి వెంటనే యొక పంట్లమును ఒక కోటును తీసికొని వచ్చెను. గోవిందరావు వానిని నీటిలో తడుపదొడంగెను.

స—వీనిని మీ రిప్పు డేమి చేయుదురు?

గో—మూటగట్టి గోదావరిలో వేసెదను.

స—గోదావరినీటిలో వేయందలంచిన గుడ్డలను ముందుగ తడుపకున్న నేమి?

గో—అదిగాదు. నాధముని, వర్షమున తడిసిన తన గుడ్డలను మూటగట్టి గోదావరిలో విడిచెను. ఇప్పుడు మనమును అట్టి గుడ్డల మూటనే తడిపి నాధముని యేస్థలమున నీట విడిచెనో ఆస్థలమునందే అంతరాత్రివేళకే వేసి —ఆమూట ప్రవాహ వేగమున నెంతదూర మరుగునో పరీక్షింపవలెను. మన మిప్పుడు విడిచినమూట యెచ్చట మునిగి నిలచునో యచ్చటనే నాధమునిచేత విడువంబడిన మూటయు దొరుకును. అట్లు చేయక, రాధాంతి వెదకిన స్థలనిర్ణయముగాని, యొక పద్ధతిగాని లేకుండ వెదకినచో- నెన్నడును దొరుకదు. తడిబట్టలు వెంటనే మునుగును. పొడిబట్ట కొంతసేపు తేలిపోవును—

స—ఈపని రాత్రియే చేయుటయం దర్థముగలదా?

గో—కలదు. ఇతరు లెఱుంగకుండ, రహస్యముగ చేయుటకు రాత్రికాల మనుకూలమైనది. అదిగాక జలవేగమునకు రాత్రి—పగలు కొంత భేదము కలిగించును. జనులు పగటివేళ జలమును కలంచుటచేత నాథముని మూటప్రకారమే యీ మూటయు మునుగునని చెప్పుట కవకాశము లేదు.

సత్యవతితో గోవిందరా విట్లు సంభాషించుచుండగనే రాజారావును వెంటబెట్టుకొని లక్ష్మీదేవివచ్చెను. గోవిందరావు రాజారావునకు భావిప్రయత్నము నెఱింగించి, బట్టలమూటతో గూడ నారాత్రివేళ గోదావరికిం బోయిరి.

అది వెన్నెలరాత్రి; చంద్రభగవానుడు నభస్స్థలమునం బ్రకాశమానుండై నిశాసామ్రాజ్యముం బరిపాలించుచుండెను. ప్రకృతియంతయు, నిశ్శబ్దమై—కల్లోల రహితమై యానందప్రదముగ నుండెను. గోవిందరావును, రాజారావును, సత్యవతియు. పెద్దలాకువంతెనమీద వెన్నెలలోన, మూడు నల్లని శిలాప్రతిమలవలె నిలువంబడిరి.

గో—రాజారావుగారూ! నేను, నాథముని యెచ్చటనుండి మూటను గోదావరిలో వదలెనో, యచ్చటనే వదలెదను. మీరు ప్రవాహమునకు క్రిందుగా నడచుచు, దాని పోకడను గమనింపుచుండుడు. అది యెచ్చటనైన దేనికైన తగుల్కొని యాగినయెడల నాకు తెలియంజేయుడు.

రాజారావు గోవిందరావు సూచనల ప్రకారము ప్రవాహవేగము ననుసరించి క్రిందుగా నడచుచుండెను. లాకుతలుపులు తెరువంబడియుండెను. జలము తలుపుల మధ్యనుండి కాలువలోనికి బ్రవహించుచున్నది. గోవిందరావు మూటను నీటిలో వదలెను. మూట స్వల్పకాలముమాత్రమే నీటిపైం దేలి క్రమక్రమముగా మునిగి ప్రవాహవేగమునం గొట్టుకొనిపోవుచు అడుగుబట్టి మునిగిపోవ నారంభించెను. అతిసూక్ష్మదృష్టితో రాజారావు దానిపోకడను గమనించుచుండెను. అది కొంతదూర మట్లు కొట్టుకొనిపోయి దేనికో స్వల్పకాలము తగుల్కొని మరల యథాప్రకారముగ కొట్టుకొనిపోవుచు, కొంత సేపటికి

కేవల మదృశ్యమైపోయెను. ఈలోపల గోవిందరావును, సత్యవతియు నచ్చటికి వచ్చిరి. ఏమి జరిగినదని గోవిందరావు రాజారావును ప్రశ్నించెను. జరిగినదానిని రాజారావతనికి విశదపరచెను. గోవిందరావు విని, నిరాశాపూరిత కంఠముతో—"పోవుచున్న మూట స్వల్పకాలమొకచోటనిలచుటకు కారణ ముండకతప్పదు. అదియచ్చట తగుల్కొనుట కేదియో నిరోధముండవలెను. అడుగుననే వెదకినయెడల మన ప్రయత్నము సఫలము కావచ్చును" అనిపలికెను. రాజారావొక క్షణకాలమైన నాలస్యముచేయకుండ నీటిలోని కురికెను. గోవిందరావును సత్యవతియు, తీరమున నిలువంబడి యనిమిషలోచనములతో నావంకకే చూచుచుండిరి. కొంతసేపైన పిదప—నీటిలోనుండి యొక కేక వినంబడెను. వెంటనే రాజారావు నీటిపైకి దేలి, యానందముతోం గేకలు వేయుచు—"గోవిందరావుగారూ! మనము చాల నదృష్టవంతులము; మూట దొరికినది. ఒక పెద్దముండ్లకంపకుం దగుల్కొనినది." అని పలుకుచు, మూటతోగూడ, తీరమునకు వచ్చిచేరెను. సత్యవతీగోవిందరావుల ముఖములు వికాసవంతములయ్యెను. గోవిందరావుమూటను విప్పకుండనే పరిశీలించెను. నాధముని వాఙ్మూలప్రకారముగా నా మూటలో వస్తువు లున్నట్లు తోంచెను.

గో—పంట్లము—కోటు—ఛద్మవేష పరికరములు దీనిలో నున్నట్లే తోచుచున్నది. ఛాయాపటముగూడ కోటు జేబులో తప్పక దొరికి తీరవలెను.

స—అట్లయిన మూటను విప్పిచూడ రేమి?

గో—వలదు. ఇచ్చటనే విప్పవలసిన యగత్య మేమివచ్చినది? ఒకవేళ, పంట్లముజేబునుండి జారి యీ బురదలోను నీటిలోను పడవచ్చును. అదిగాక మనరాజారావు తడిగుడ్డలతో వణకుచున్నాడు. ఇంటికి వెళ్ళిన పిదప నావకాశముగ పరీక్షింపవచ్చును. ఇచ్చట మనకిక పనియేమియును లేదు. ఇంటికి పోవుదము రండు.

గోవిందరావు చూపిన యాత్మనిగ్రహశక్తికి, సత్యవతియు, రాజారావును విస్మయమొందిరి. వారందఱునుగలసి వెంటనే యింటికిం

బోయెను. రాజారావు తడిబట్టలను విడిచి, పొడిబట్టలను ధరించినపిదప, గోవిందరావు, బట్టలమూటను విప్పి పరిశీలింపసాగెను. బట్టల మూటలోని, కోటుజేబునందు, రాజారావు వాఙ్మూలమును నిజము చేయునట్లు ఛాయాపటము కాన్పించుటతోడనే, గోవిందరావు ప్రమోదసూచకమైన పెద్దవెఱ్ఱినవ్వును నవ్వి-భూమిపైబడి చంటిపిల్లవానివలె దొర్లసాగెను. గోవిందరావుచేయుచున్న యస్వాభావికచర్యనుదిలకించి యేమియుఁబలుకనేరక, సత్యవతీరాజారావులుకూడ నవ్వసాగిరి. కొంతసేపటికి, గోవిందరావు భావోద్రేకముం జల్లార్చుకొని, సత్యవతినిఁ జూచి,

"ఆనాడుమోటారునందు ప్రయాణము చేసినవ్యక్తియు నాధమునియు, నొక్కడుగాక, వేరువేరువ్యక్తులనియును, రెండు ఫోటో గ్రాపులు కలవనియు—నేను పొందిన యనుమానమే నిజమైనది. మోటారునందు ప్రయాణముచేసిన వ్యక్తియే హంతకుఁడనుటతథ్యము. ఆవ్యక్తి యెవ్వఁడో మాత్రము తెలియుటలేదు. ఈరెండవఫోటో ఆ వ్యక్తిదగ్గఱ కారణాంతరమున నుండుటగాని నీ మామవద్ద నీ వెఱుగకుండ మరియొక పటముండుట గాని, సంభవించి యుండును. హత్యాసందర్భమునకును, ఈ పటమునకు కొంతసంబంధముమాత్రము గలదు. నీతండ్రిపేరు తెలిసికొనుటకేదియైన నాధారముదొరికిన బాగుండును. అత డెవ్వఁడైనను, అతనినామమునందలి మొదటి యక్షరము మాత్రము రకారముతో ప్రారంభింపఁబడియుండును. ఇంతవఱకు ప్రస్తుత మన్వేషింపఁగలిగితిని" అనియెను.

స—అనగా—ఉంగరముమీఁదను, పటముమీఁదను గల "ఆర్ (R)" అను నక్షరముయొక్క సాంకేతికము నాతండ్రిపేరని మీ యభిప్రాయమా?

గో—ఔను.

స—అట్లయిన నాతండ్రి జీవించియుండునని మీరనుకొందురా?

గో—జీవించియుండుటయే కాక, హంతకుఁడుకూడ నాతఁడే యని స్ఫురించుచున్నది.

స—హా! హా! ఇదియేమి విపరీతము! సంఘటనము దారుణముగ పరివర్తించునా యేమి?

పండ్రెండవ ప్రకరణము.

పదునాలుగేండ్లక్రిందటి సంగతి.

ఆరాత్రి యంతయు నచ్చటనే వారందఱును సుఖనిద్రఁ జెందిరి. మఱునాటి యుదయమున రాజారావు ఇంటికి బోఁబోవుచున్నాఁడు, గోవిందరావాతనిం గాంచి యాంతరంగికముగ,

"రాజారావుగారూ! గతరాత్రి జరిగిన విషయములను మీ రెవ్వరికిని తెలియఁజేయఁగూడదు. ఈలోగా మీరు జెయిలునకు వెళ్ళి నాథమునితో నేనను సంభాషింపవలదు. అతనికిఁగూడ నీ విషయ మింతలో తెలియుట మంచిదికాదు. సంభాషణమధ్యమున, మీనోటి రహస్యము నొకవేళ జారవిడువవచ్చును" అని పలికెను. ఆమాటల కామోదించి రాజారావు వెడలిపోయెను. పిదప, గోవిందరావు—సత్యవతిదగ్గఱకు వచ్చెను.

గో—సత్యవతీ! నే నొక విశేషాద్భుతవృత్తాంతమును నీ కెఱింగించెదను. దానిని, కొన్నినాళ్ళవఱకును, నీ హృదయమునందే యుంచుకొనవలయునని కోరుచున్నాను.

స—అది యేమి రహస్యవృత్తాంతము?

గో—నేను రాత్రియంతయు బాగుగ నాలోచించి, తెలిసికొన్నాను. నీమామ బ్రదికియేయున్నాఁడు!

అద్భుతమగుమాట అబద్ధమాడని గోవిందరావునోట వెలువడుటంగాంచి, సత్యవతి చాల గందరగోళపడెను. ఆమాటను నమ్ముటకును, నమ్మకపోవుటకునుఁగూడ, నామె కేమియు దోఁచలేదు. ఇంత మధురమైనమాట గోవిందరాయునినోట నెట్లు వచ్చెను? చావరి బ్రదికియున్నాఁడనుమాట కర్థమేమి?—

స—అయ్యో! మీరు నాకట్టి ఘోరాశామృత మేల పోయుచున్నారో తెలిసికొనలేకున్నాను. నిజముగా నామామ బ్రదికియున్నాఁడా?

మీనాయనగారిని నిజముగనంతటి భాగ్యముగల్గునా? బ్రదికియున్నట్లయిన నాయనాయన యెక్కడ నున్నాడు? ఈ మహారహస్యమును భేదింపఁజాల కున్నాను.

గో—అమ్మాయీ! ఈ గోవిందరావు తన జన్మమధ్యమునం దెన్నఁడును, ఒకరికి నకారణముగ నాశజూపియుండలేదు. ఇప్పుడును, నీకు వట్టియాశాపూరితముం జేయలేదు. నా నిర్ణయమే నిజమైనచో నీనాయన తప్పక బ్రదికియే యుండవలెను.

స—అట్లయిన నెచ్చట నున్నాఁడు? ఇన్నినాళ్ళనుండియు నదృశ్యమైపోవుటకుఁ గారణ మేమి?

గో—ఎచ్చటనున్నాఁడో — ఇన్నినాళ్ళనుండియు నదృశ్యమై పోవుటకుఁ గారణమేమో—నే నింతలో వచింపఁజాలను. స్వల్పకాలమున నావిషయము గూడ బహిర్గతము కాకపోదు.

స—ఇదియేమి? తమ రిట్లు వాదించుచున్నారు? నాకు పరమాశ్చర్యకరముగానున్నది. ప్రత్యక్షముగ మనము శవమును చూచితిమి! దహనపరచితిమి. మరణింపనే లేదనుట కేమి హేతువు?

గో—అన్నియు జరిగినమాట వాస్తవమే కాని, ఆశవము మాత్రము నీనాయనదికాదు.

స—అట్లయిన శవ మెవ్వరిది?

గో—ఆవిషయము తెలిసినయెడల మహత్యారహస్యమంతయు బట్టబయలై పోఁగలదు. అది తెలియుటకే యిఁకనుండు నేను ప్రయత్నింపవలసియున్నది. ఈరహస్యమును మాత్రము నీ వెవ్వరితోడను బలుకవలదు. నే నొకకార్యాంతరమున నీదినమే వెళ్ళవలసియున్నది. తిరిగి వచ్చునప్పటికి నాల్గుదినములు కాగలదని తోచుచున్నది.

స—ఇంతకాలమును, నాథముని కారాగృహమున శ్రమపడు చుండవలసిన దేనా?

గో—అందులకు మన మేమిచేయఁగలము? ఇదియంతయు జనార్దనుని యవివేకమునకు ఫలము! కానిమ్ము. ఈనాల్గుదినములు శ్రమపడనిమ్ము. రహస్యభేదనమునకంతకన్న నధికాలవ్యమేమియును కాదు.

-ఈనాల్గుదినములు యనంతరమున నేను మరలివచ్చుటతోడనే రహస్యమును భేదించి నాథమునకు బంధవిమోచనమును గలిగింపఁగలను.

స—మీ పలుకులు యథార్థములగునట్లు జగదీశ్వరుఁ డనుగ్రహించునుగాక!

* * * *

నిరూపకుఁ డాదినముననే బయలుదేరి భద్రాచలమువద్ద గోదావరినిదాటి మోటారునిూద కొత్తగూడెముస్టేషనుకు వెళ్ళి యటనుండి బెజవాడ చేరుకొనెను.

బెజవాడ చేరినతరువాత నాతఁడు తన దినచర్యపుస్తకముందీసి యందలి యొక పత్రికపై వ్రాయబడియున్న "రాధాపతిరావు—జగన్నాథశాస్త్రి మందిరము; కొత్తపేట—బెజవాడ" అనియున్న గృహనామమును గమనించుకొని, కొత్తపేటవంకకు వెదకఁకొనుచుఁ బోయెను—కొత్తపేటయందలి జగన్నాథశాస్త్రి చాలకాలమునుండి పూటకూటియింటిని స్థాపించుకొనియుండినందున ప్రసిద్ధికెక్కియుండెను. అతని పూటకూటియింటిని "మందిరము" అనిపిలుతురు. అందువలన, ఆతని మందిరమును వెదకి కనుగొనుటలోన, గోవిందరావు కితేమియు శ్రమింపనక్కరలేకపోయెను— ఇప్పటికే జగన్నాథశాస్త్రి చాల పెద్దవాఁడైయుండెను. అతఁడు పరిజనులచేత మందిరకార్యములను చేయించుచు, తాను పైనపెత్తనముచేయుచు సుఖజీవన మొనరించుచుండెను. గోవిందరావు మందిరమునఁ బ్రవేశించునప్పటికి జగన్నాథశాస్త్రి కన్నులకు సులోచనములను ధరించి యొకబాలీసున కానుకొనియుండెను. గోవిందరావు శాస్త్రికి వినయపూర్వకముగ నమస్కరించి యనుజ్ఞాతుఁడై సమీపమునఁ గూర్చుండెను. తరువాత వారి కిట్లిది సంభాషణ జరిగెను.

జగ—మీ రెవ్వరు?

గో—అయ్యా! రహస్యాపరాధ పరిశోధక శాఖలో నొక యుద్యోగిని.

జగ—కావచ్చును. నావద్ద తమ కేమి పని యున్నది?

గో—అయ్యా! నేను పోలీసుఉద్యోగినై నంత మాత్రముచేత నన్ను మీరు వేరుగాభావింపవద్దు. ఇప్పుడు నేను వచ్చినపని పోలీసు శాఖకు సంబంధించినదికాదు. నామిత్రుని హితము సల్పుటకై నేను ప్రయత్నించుచున్నాను. అందులకై తమ రించుక సహాయము చేయ వేడుచున్నాను.

జగ—మీమిత్రుని కార్యమును మీరుచేయుటలో నాసహాయ మేమియుండును? అతనినిగాని, మీయిష్టులనుగాని, నే నిదివఱ కెన్నడు నెఱుంగనే!

గో—ఎఱిగియుందురు. అసలుసంగతిని మనవిచేసినయెడల తమరే బోధపఱచుకొనఁగలరు. విశేషధనశాలియగు నామిత్రుఁడొక డీనడుమ, మృతినందియున్నాఁడు. ఆయనకొక కుమారుఁడుండవలెను. ఆబాలుఁడు మీమందిరమున భుజించిచదువుకొనుచుండెనని నామిత్రుఁ డనుచుండువాఁడు. ఇది యిప్పటిమాటకాదు. చాలకాలమునకు క్రిందట—అనగా పండ్రెండు, పదునాలుగేండ్ల క్రిందట సంగతి—ఆ బాలుఁడు మీమందిరమునందు భుజించి చదువుకొనుచుండెనో లేదో—చిట్టాలను చూచిగాని, జ్ఞప్తికిఁ దెచ్చుకొనిగాని చెప్పవేడెదను.

జగ—పదునాలుగేండ్ల క్రిందటి సంగతి నా కిప్పుడు జ్ఞప్తికి వచ్చునా?

గో—దయచేసి యెట్లయినను జ్ఞప్తికిఁ దెచ్చుకొని చెప్పవలెను. లేనిచో విస్తారమాస్తి నిష్కారణముగ దూరపుజ్ఞాతులకు చెంది పోవును.

జగ—(ఆలోచించి) నే నెంతయోచించినను, నామందిరమునందుండి భోజనముచేయుచు పాఠశాలలో చదువుకొనిన బాలు రెవ్వరును లేరు. ఆ రామశర్మగారొకఁడు నాకు శనివలె దాపురించె. పోటీ హోటలు నొకదానిని బెట్టి బడిపిల్లలనందఱను, తనవంక కాకర్షించుకొనుచున్నాఁడు. ఆ శర్మగారు హెడ్మాస్టరుకు దగ్గఱచుట్టమట! మాస్టరే పిల్లలను బలవంతపరచి వానిహోటలుకు పంపుచున్నాఁడు. అందుచేత నామందిరమున బడిపిల్లలెవ్వరును భుజించువాఁడుక లేదు.

గో—అదికాదు. ఆబాలుడందఱివలె సరళమైన స్వభావము గల్గిన వాఁడుకాఁడు. చాలదుందుడుకువాఁడు. చిన్నప్పుడు తండ్రిమాట వినక లేచివచ్చినాఁడు. అప్పుడు, తండ్రియే స్వయముగానచ్చి, మీ వద్ద బాలు నప్పగించి చనిపించెనని తెలిసినది.

జగ—ఆబాలుని నామ మేమో చెప్పగలరా?

గో—రాధాపతిరావు

"రాధాపతిరావు" అనుమాట చెవిలిఁ బడుటతోడనే, జగన్నాధశాస్త్రి ముఖము వికసించెను. అతఁడు సంభ్రమముతో గోవిందరావును గాంచి, "ఏమి? ఏమి?—మీరేమనుచున్నారు! రాధాపతిరావు మరణించినాఁడా?" అనియెను.

గో—లేదు. రాధాపతిరావు మరణింపలేదు. ఇప్పుడు నేను ప్రశ్నించు బాలుఁడే రాధాపతిరావు అతనితండ్రి మరణించెను. ఇప్పుడు ఆస్తి ముట్టవలసినది రాధాపతిరావునకే!

జగ—ఓస్! అదిగాదు. మీరు చాల అన్యతవృత్తాంతము నాలకించి దానినే నమ్ముచున్నారు. అసలు రాధాపతిరావు బాలుఁడు కాఁడు. అతఁడు చాల పెద్దవాఁడు. నాకు బాగుగ నిప్పుడన్నియు జ్ఞాపకమువచ్చుచున్నవి. మీ కిన్నటిప్పటికి పదునాలుగేండ్లకు పూర్వమునసే, నేను చాల దరిద్రస్థితియందుంటిని. రామశర్మ నాపై పోటికి వచ్చి, హోటలుపెట్టి నన్ను దివాలాతీయింపఁ దలఁచి యుండెను. నేనువానితో తూఁగలేకపోయితిని. అట్టిసమయమున అన్నదాతవలె నాకడకు రాధాపతిరావు వచ్చెను. ఆమహాత్ముని హృదయముననే నమస్కరింపవలెను. దీపముపెట్టి మ్రొక్కవలెను. ఆయన యనుగ్రహము చేతనే నాకిప్పటి యైశ్వర్యమంతయు వచ్చినది. అతఁడొక లక్షాధికారి వలె నాకుఁ దోఁచినది. అతఁడు నాదరిద్రస్థితింగాంచి నన్ను బాగుచేయుదునని వాగ్దానము చేసెను. ఆయున తన కొక కుమారుఁడు గలఁడని యును, ఆబాలుని ఈయూరిలో చదివింప నుద్దేశ్యము గలదనియు, నావద్ద నుంచెదననియును అందులకు ఫలముగా, నాహోటలు చాల వృద్ధికి రాదగినంత పెట్టుబడిధనము నిచ్చెదననియుఁజెప్పి, యప్పుడే ఐదు

వేలరూపాయలను నా కుచితముగ నిచ్చెను. మీ రిప్పుడు చెప్పుచున్న దాతని కుమారునిమాట! బహుశః అతఁడే మరణించి యుండును. మీరు పొరపాటుగ వినియుంటిరి.

గో—రాధాపతిరావు కుమారుడు కాడనియు తండ్రిపేరే రాధాపతిరావనియు మీరింత బాగుగ జ్ఞప్తియున్నదిగదా!

జగ—బాగుగ జ్ఞప్తియున్నది. అతనికి తన యింటివద్దనుండి వచ్చు లేఖలమీద సంతతము "రాధాపతిరావు" అను చిరునామా యుండు టను నే ననేకసారులు చూచితిని.

గో—అతఁ డిచ్చటనుండినప్పు డింటివద్దనుండి లేఖలువరుస వచ్చుచుండెడివా?

జగ—ఆహా—కావలసినన్ని.

గో—ఏచిరునామాకు వచ్చుచుండెడివి?

జగ—ఇదియొక శుద్ధజ్ఞానహీనమైన ప్రశ్న; అతఁడు నామందిర ముననే బసచేసెనని చెప్పుచుండఁగా, ఇంకొక చిరునామాకు లేఖ లేల వచ్చును?

గో—'జగన్నాథశాస్త్రి మందిరము, కొత్తపేట, బెజవాడ' అను చిరునామాకు వచ్చుచుండెడివనినమాట!

జగ—అంతే! సరిగా అదే చిరునామాకు వచ్చుచుండెడివి.

గో—అతఁ డిచ్చట నెన్నిదినము లుండెను?

జగ—సుమారు మూఁడునాలుగు నెలలు.

గో—తుద కాలములో మీ బసలోనే నివసించెనా?

జగ—లేదు. పాప మొకదినమైన నాతఁ డిచ్చట నివసింపలేదు. ఆవిచారమే నన్నిప్పటికిని కాల్చివేయుచున్నది. అన్యాయముగ నేను రాధాపతిగారిధనమును స్వీకరింపవలసిన వాఁడనైతిని. తిరిగి యాతఁ డిచ్చినధనమునుండి నేనొకపైసయైనను రాధాపతిగారు నావద్దనుండి స్వీకరింపలేదు. తన కుమారున కీయూరిలో చదువుకొను నభిలాష లేదని చెప్పి యావద్ధాన్యకేశభూమునిఁ డిచ్చటినుండి వెడలిపోయెను. నోటు వ్రాసియిత్తునన్నను ఆయన సమ్మతింపలేదు.

గో—మీ రెన్నడైన ఆయనకుమారునిఁ గాంచియున్నారా?

జగ—లేదు నే నెన్నడును చూడలేదు.

గో—(పెదవివిఱచి) అట్లయిన, మిమ్ము శ్రమపెట్టి మీతో నింతసేపటినుండియు నేనుసంభాషించినందులకు ఫలమేమియుఁ గనఁబడదు. ఆ రాధాపతి వేరు! ఈ రాధాపతి వేరు! నాకథలోని రాధాపతి కుమారుఁడుగాని తండ్రిగాఁడు. మీకథలోని రాధాపతి తండ్రిగాని కుమారుఁడుగాఁడు. ఈకథలకు రెంటికిని సామ్యము కనుపడుట లేదు. మరియొకచోట విచారించెదను. నాకు సెల విప్పింపుఁడు!

ఇట్లు పలికి, గోవిందరావు జనార్ధనశాస్త్రికడ సెలవుగైకొని చాలవఱకుఁ గృతకృత్యుఁడైనట్లు తృప్తిగల్గినహృదయముతో ఆదినము ధూమశకటమార్గమున క్రొత్తగూడెము స్టేషనుకు వచ్చి అటనుండి మోటారుమీద భద్రాచలము చేరుకొనెను.

పదమూడవ ప్రకరణము

రాజాపతి

గోవిందరావు భద్రాచలమునందలి మోటారుస్టాండువద్దకుఁ బోయెను. అచ్చట దుమ్ముగూడెపు మోటారు సిద్ధముగనుండెను. జనార్దనునితో నిదివఱలోఁ మోటారునందు ప్రయాణముచేసిన వ్యక్తి వృత్తాంతమును జెప్పినడ్రైవరుకూడ నదృష్టవశమున నచ్చట నేయుండెను. గోవిందరావా డ్రైవరుఁ గాంచి యాతనితో సంభాషింపఁదలఁచి పిలువ నుంకించుచుండెను. ఇంతలో నా డ్రైవరే, గోవిందరావునుగాంచి దరహసితవదనముతో దగ్గరకువచ్చి నమస్కరించి, "అయ్యా! చౌదరిగారిని చంపిన హంతకుని వృత్తాంతమేమైనఁ దెలిసినదా?" అని యడిగెను. గోవిందరావు అతనితో నించుక రహస్యముగ సంభాషింపఁదలఁచి వివిక్తస్థలమునకుఁ గొనిపోయెను.

గో—మీతో నించుక భాషింపవలసియున్నది.

డ్రై—నేనిదివఱకే సాంతకునివిషయమును—మీతో వచ్చిన మఱయొక యపరాధపరిశోధకునితోఁ జెప్పియుంటిని. కాని వారావిషయమును నిర్లక్ష్యముచేసిరని తోఁచుచున్నది. అన్యాయముగ నాథమునిపై అభియోగమును బలపఱచిశిక్షింపఁజేయనున్నారని విని నేను చాలవిచారించితిని. పోలీసువారనిన సామాన్యులు గారనియును ఎట్టి దుర్ఘట రహస్యములనైన బహిరంగపఱచి సత్యాన్వేషణము చేయఁగల సమర్థులనియును నేను విశ్వసించియుంటిని. కాని యావిశ్వాసమంతయు తుదకు నేతిబీరకాయవంటిదై పోయినది. ఒకసామాన్యుడగు డ్రైవరునకు తెలిసినమాత్రమైన వారికి తెలియకపోయెను. చెప్పినను తుదకు తెలిసికొనలేకపోయిరి. నిరపరాధి నపరాధిగా నిరూపించి పాపముగట్టుకొనిరి. ఇదిచాలఅన్యాయము! అతిఘోరము?—

గో—ఆదినమున, ఆవ్యక్తియెచ్చటనుండివచ్చెనో మీకు తెలియునా?

డ్రై—కూనవరపుకారుమీద, ఆప్రక్కనుండియే వచ్చియుండెను. ఏయూరినుండివచ్చెనో నేను చెప్పఁజాలను.

గో—ఆదినమున కూనవరమునుండి వచ్చిన కారుమీది డ్రైవరు నడిగిన యెడల తెలియదా?

డ్రై—నెలదినములయినామధ్య—కూనవరము భద్రాచలముల నడుమ నొక్కకారుమాత్రమే తిరుగుచున్నది. దానిపై నిన్నినాళ్ళ నుండియున్న డ్రైవరును తీసివేసి క్రొత్తడ్రైవరును పెట్టినారు. అతని కేమియుఁ దెలియదు.

గో—మంచిది. అట్లయిన నాకారు యజమానివద్దకు నన్నుఁ గొనిపోవఁగలరా?

డ్రై—ఓ! అదియెంతపని? వారిసమీపమునందే యున్నారు! దయచేయుఁడు!

డ్రైవరు గోవిందరావును కారుయజమాని దగ్గఱకుఁ గొనిపోయెను. యజమాని గోవిందరావును పోలీసు అధికారిగా నెఱింగి గౌరవించి కూర్చుండఁబెట్టెను. ప-ల్యాదినము యొక్క తేదిని కారు

అధికారి కెరిగించి గోవిందరావు—"ఆదినమున కూనవరమునుండి వచ్చిన కారుమీద ప్రయాణముచేసిన ప్రయాణికుల కియ్యబడిన టిక్కెట్ల పుస్తకము మీవద్దనున్నదా?' అని యడిగెను. యజమాని దానిని వెదకితీసికొనివచ్చి గోవిందరావునకిచ్చెను. దానిలో టిక్కెట్లనకళ్లుగలవు. నిరూపకుండు హత్యాదినమున ఖర్చుపడిన టిక్కెట్లను తిరుగవేసెను. ఆదినమున టిక్కెట్లన్నియును కూనవరమునుండి భద్రాచలమువరకు ప్రయాణముచేసినవారి కియ్యబడినవే! ఇద్దఱుమనుష్యులు మాత్రము గారిదేవిపేటలో నెక్కి చోడవరమునదిగిపోయినట్లు కనఁబడెను. గోవిందరావు టిక్కెట్లపుస్తకమును ముడిచివేసి యజమానికిచ్చెను.

"అయ్యా! నాపనిపూర్తియైనది. మీరిప్పుడొసగిన యుపకారమును నేను చాలవిలువైన దానినిగా భావించుచున్నాను. ఇంక సెలవు పుచ్చుకొందును." అనిపలికి, యచ్చటనుండి లేచి, యాదినమే, కూనవరమునకు వెళ్ళు మోటారుమీద బయలుదేరిపోయెను.

కూనవరమునకు చేరినతోడనే, గోవిందరావు తొలుత పోలీసు స్టేషనుకుం బోయెను. అచ్చటి సబ్ ఇన్స్పెక్టరు గోవిందరావునకు పూర్వ పరిచితుండే! అన్యోన్య మర్యాదలైనపిదప, వారిరువురును సుఖాసీనులై యిట్లు సంభాషించిరి.

గో—ఈ ప్రాంతములలో, నెవ్వఁడైన నొకమనుష్యుఁడు కాన్పింపకుండఁబోయినట్లు మీకు రిపోర్టు వచ్చియుండ లేదా?

స—ఆఁ! వచ్చినది. పదారుదినములకు పూర్వమునందొక, క్రిస్టియనుయువతి స్టేషనుకువచ్చి, తనభర్త యిల్లువిడిచి యెచ్చటికో వెళ్ళెననియును మరలిరాలేదనియును రిపోర్టు నిచ్చియున్నది. అవిషయమై తమరేమైన నెఱిఁగియుందురా?

గో—దుమ్ముగూడెంపద్దనున్న లక్ష్మీనగరమునందొక హత్య జరిగినది. మృతవ్యక్తి యాలక్ష్మీనగర నివాసియేయగు చౌదరియని లోకులు తలంచుచున్నారు. ఇచ్చటనొక వ్యక్తి యదృశ్యమైనాఁడు. మొత్తముమీఁద ఈతాలూకాలో రెండుఖర్చుపద్దులు కనబడుచున్నవి. ఈఖర్చులు రెంటికిని ఒకజమపద్దు గూడనున్నవి.

స—అది యెట్టిది?

గో—హత్య చేయబడినట్లు తలంపబడుచున్న చౌదరియొక్క కుమారుండనని యొకవ్యక్తి హత్యజరిగిన మరునాఁడే వచ్చి—యింటిలో జేరియున్నాఁడు—

స—ఓహో! ఇదియంతయు నొకచిత్రకథవలెనే యున్నది. అట్లయిన ఇచ్చటనదృశ్యమైన వ్యక్తియే, చౌదరిని చంపి—ఆతనికుమారుని రూపమును ధరించెనని మీరు నిర్ణయించుచున్నారా?

గో—ఇంకను నేనీవిషయమును సరిగా నిర్ధారణ చేయఁజాలను. అక్రిస్టియను కాంత, అదృశ్యమైన తనభర్తనామ మేమని తన రిపోర్టునందు తెలియఁజేసినది?—

స—అతని పేరు, రాజాపతి.

గో—ఏమనుచున్నారు? రాజాపతి యా? అట్లు చెప్పకు.

స—అదేమి? మీరు రాజాపతియనుపేరు విని యాశ్చర్యపడుటకు హేతువేమి?

గో—మరేమియును విశేషము లేదు. చౌదరి కుమారుఁడనని వచ్చిన నూతనుని పేరు రాధాపతి.

స—"రాధాపతి—రాజాపతి" సెబాస్! చక్కగా నతికిపోయినది. రాజాపతియే రాధాపతిగామారిపోయినాఁడని మనము నిర్ణయింపవచ్చునుగాదా? ఏమందురు?

గో—ఆనిర్ణయము నెట్లు చేయవచ్చునో ఇప్పుడే నేను చెప్పఁజాలను. నాకుగలయనుమానమేమో నాకుఁగలదు. నేను ఆక్రిస్టియను కాంతతో తొలుత సంభాషింపవలెను. ఆమె పేరేమి?

స—అజంతమ్మ.

గో—వారీప్రాంతమునకు చిరపరిచితులా? నూతనులా?

స—వారు కొలది దినములనుండిమాత్రమే యిచ్చటనివసించుచున్నారు.

గో—ఆపడతి గృహమును చూపుటకు నావెంట నెవరినైనఁ బంపుఁడు. అతఁడునాకు కొంతసహాయముగూడ చేయవలసియుండును.

సబిన్‌స్పెక్టరు గోవిందరావువెంట నొకబాలునిఁ బంపెను. ఇరువురునుఁగలిసి యఁజంతమ్మ యింటివంకకు నడిచిరి.

పదునాల్గవ పరికరణము.

అజంతమ్మ.

బాలకుని బయట నిలువఁబెట్టి—గోవిందరావు, అజంతమ్మ యింటిముందరనిలువఁబడి తలుపుతట్టెను. అనతికాలముననే, యింగ్లీషు దుస్తులతోనున్న యువతి యొకతెవచ్చి, 'మీరెవ్వ' రని యడిగినట్లు ముఖసూచన మొనరించి యెదుట నిలిచెను. నిరూపకుఁడు తన చిరునామాగలచీటి నామెచేతికందించెను. అజంతమ్మ దానిని చదువుకొని "మీరు నిరూపకులని తెలిసికొని సంతోషించితిని. నాభర్త యిల్లువెడలిపోయి మరలరాలేదు. ఆయన హత్యచేయబడెనేమోయని నాకను మానముగలదు. ఆ విషయమై తమరేమైన నాకెఱిగింపఁగలరా?" అని యడిగెను.

గో—మీతో నేను చాలసేపు సంభాషింపవలసియున్నది. మనము సావకాశముగ కూర్చుండి సంభాషించుట మంచిది.

అందుల కజంతమ్మ సమ్మతింపఁగా—నిరువురునుఁగలసి లోపలకుఁబోయిరి—గోవిందరావొక యాసనముపైఁ గూర్చుండెను. అజంతమ్మ తత్సమీపమున నిలువఁబడెను. అంతట వారిరువురు నిట్లు సంభాషించిరి.

గో—మీభర్త యేదినమున గృహమువిడిచివెళ్ళెను?

అ—గురువారమునాఁడు—

గో—ఆయన యేకార్యముకొఱకై గృహత్యాగియయ్యెనో చెప్పెనా?

అ—నాతో చెప్పలేదు. నాకు తెలియదు. మీకు తెలిసిన వచింపవేఁడెదను.

గో—గురువారమునాఁడాతఁడు మోటారుమీఁద ప్రయాణ మొనరించుటను మాత్రమే నే నెఱుఁగుదును. మిగతవిషయములను

మే వలనఁదెలిసికొనఁగోరి వచ్చితిని—ఆతఁడిల్లువిడిచి పోవునపుడు మీతో నేవిషయమును చెప్పలేదా?

అ—చెప్పలేదు. చెప్పలేదు.

గో—అట్లయిన మీవలన కొన్ని సంగతుల నెఱుంగవలసి యున్నది. నేనడుగు ప్రశ్నల కుత్తరమొసఁగుఁడు.

అ—అవసరమైన విషయములకు—అవసరమగునంతవఱకు మాత్రమే నేను త్తరమిచ్చెదను ప్రశ్నింపుఁడు.

గో—ఈప్రాంతములకు మీరు కాపురమునకై వచ్చి యెంత కాలమైనది?

అ—నెలదినములలోపు—

గో—ఇంతకుపూర్వము మీరెచ్చట నుండువారు?

అ—నిజాము రాజ్యమునందు.

గో—ఈప్రాంతములకు మీరువచ్చుటకు, ప్రత్యేకకారణ మేమైనఁగలదా?

అ—కలదు.

గో—ఆకారణమేమి?

అ—దానిని నేను వచింపను. నాభర్త యొక్క కార్యమును సాధించుటకై యిచ్చటికివచ్చెను. ఈకార్యసాధనము విషయమైన యభిలాష మాతని హృదయమున చిరకాలమునుండి యున్నను అది నేటివరకును నెరవేరలేదు.

గో—అట్లయినచో—గురువారమునాడాయన బయలుదేరిన కార్యము కూడా ఆకార్యమును సాధించుటకే కాఁగూడదా?

అ—కావచ్చును.

గో—అదిమిక్కిలి భయంకరమైన విపత్కరకార్యమా?

అ—అదియేమో నేనెఱుంగను. ఆకార్యమెట్టిదో నాకు తెలి యదు.

గో—ఈప్రాంతములందు మీ భర్తగారికి శత్రువులు గలరని నేను భావించుచున్నాను.

అ—మీరెట్లయిన భావించుకొనుడు. నాభర్తగారికి శత్రువులు గలరని నేను చెప్పలేదు.

గో—సరే మంచిది. అట్లయిన, మీరు "శ్రీరాములుచౌదరి" యను కమ్మసంసారినామము నెన్నడైన వినియున్నారా?

"శ్రీరాములుచౌదరి" యనుశబ్దము శ్రవణములంబడినంతనే, యజంతమ్మ మొగము వైవర్ణ్యమందాల్చెను. ఆమె కళవళపడుచు— "ఆతనిసంగతి మీకేమైనఁ దెలియునా?" అనియడిగెను.

గో—ఇట్లుమీరు ప్రశ్నించుచుండుటచేత మీరాతని బాగుగ నెఱుగుదురని యర్థమగుచున్నది.

అ—చౌదరి నామమును నేను నాలుగైదు సారులు విని యుంటిని. ఆతనితో మీకిప్పుడేమి పనియున్నది?

గో—ఇప్పుడు నాకు గలపనియంతయు నతనితోడనేయున్నది. గురువారమునాడు నీభర్త చౌదరినివాసమగు లక్ష్మీనగరమువైపులకు వెళ్ళియుండెను. ఆరాత్రియే చౌదరి హత్యచేయఁబడెను.

"హత్య" యనుమాట విని యజంతమ్మ మరింత యాందోళనముపాలయ్యెను. ఆమె మొగమునందు భయచిహ్నములు విస్పష్టముగఁ గాన్పించెను. ఆమె తనచేతులతో మొగమును గప్పుకొని "ఆహా! అనుకొన్నంతయైనది. ప్రమాదమువచ్చినది?" అని యస్పష్టముగ గొణుగుకొని దుఃఖింపఁదొడగెను. ఆమె యాందోళనమించుక శమించినపిదప, గోవిందరావు—"అజంతమ్మా! ఇటువినుము; నేనింకను నీకు చెప్పవలసినది కొంచెమున్నది. ఈహత్యాపరాధమునకు నిరపరాధియగు నొకయువకుఁడు గురియై యురిశిక్షకు బాల్పడనున్నాఁడు అనిపలికెను.

అ—(చీత్కారము చేయుచు) ఈవిషయములన్నియు మీరు నాతోఁజెప్పుచున్నందువలన ప్రయోజనమేమి? వీనితో నాకు సంబంధమేమియును లేదు, చౌదరిని కొంచెముగా నిదివఱకెఱిగియున్నందున అతనిహత్యోదంతమును విని యాందోళనపడితిని. అంతకన్న నాకీవిషయములతో సంబంధమేమియును లేదు.

గో — ఉన్నది. సంబంధము లేదని మీరుపలికినంత సులభముగా నా సంబంధము వదలిపోదు. చౌదరికి మీయందు అతిసన్నిహితమైనరక్త సంబంధము కలిగియుండునని నాయభిప్రాయము!

అ — సంబంధమా! ఆనీచునితో నాకు సన్నిహితమైన సంబంధమా? అసంభవము! అబద్ధము!!

గో — (నవ్వి) అజంతమ్మా! ఊరక లేనిపోని టక్కులెన్ని చేసినను ప్రయోజనము లేదు. ఎన్నికపటములను నీవభినయించినను నీ మొగమునందలి వైవర్ణ్యమును, హృదయమునందలి చాంచల్యమును దాచుకొనఁజాలవు. చౌదరిహత్యచేయఁబడెనని నేను చెప్పుటతోడనే, నీవు "అనుకొన్నంతపనియైనది; ప్రమాదమువచ్చినది." అని నీలో నీవు గొణుగుకొనుటయు — దుఃఖించుటయు, నేను గ్రహింపలేదను కొంటివా?

అ — అన్యాయము! అన్యాయము! ఈదోషములనన్నిటిని నీవు నాపై నారోపించినందువలన నీకేమిలాభము? నామనస్సాందోళనము నొందుచున్నదనియును ముఖమున వివర్ణము గలదనియు, మీరెట్లు గ్రహించితిరి? ఒకదుర్మార్గుని చావునుగని దుఃఖింపవలసినయవసరము నాకేమియున్నది?

గో — సర్వవిధములచేతను మీకాతనిచావు విని దుఃఖింపవలసిన యవసరమున్నది. మీరునిస్సందేహముగ కాతరులై యున్నారని నేను ప్రమాణపూర్వకముగ నిరూపింపఁగలను. గురువారమునాడు మీభర్త చౌదరిని హత్యచేయునుద్దేశ్యముతోడనే బయలుదేరి పోయెను. అతఁడీ ప్రాంతములకు వచ్చుటకు కారణమైన మహాకార్యము మీ హత్యయే! ఈవిషయములనన్నిటిని మీరు బాగుగ నెఱుఁగుదురు.

అ — అబద్ధము! నాభర్త చౌదరిని హత్యచేయునుద్దేశ్యముతో బయలుదేరలేదు. ఆయన తనకుమార్తెను, ఆమెయాస్తిని ఉద్ధరించు కొనుటకై వెళ్ళియుండెను.— దుర్మార్గుడైన చౌదరి — నాభర్త కుమార్తెను బలవంతముగ దొంగిలించుకొని పోయియుండెను.

గో—ఓ! సరిసరి! ఇప్పుడంతయు నర్థమగుచున్నది—అట్లయిన మీకుమార్తె పేరు సత్యవతియా? చౌదరి మీ సహోదరుడా?

అ—ఏమీ! ఏమనుచున్నారు? కుమార్తెయా? సహోదరుడా? మీరు వెఱ్ఱియెత్తి మాట్లాడుచున్నారు. ఆపాపాత్ముడు నాకు సహోదరుడెట్లగును?

గో—పోనిమ్ము—నీభర్తకైనను సత్యవతి కుమార్తెయేకదా! భర్తసంబంధమును బట్టి భార్యకును బంధుత్వము తప్పదు.

అ—భర్త బంధువులైనంతమాత్రముచేత వారందరితోడను నాకేమియును సంబంధము లేదు. ఇంతవరకు మీరు నన్ను చాల ప్రశ్నల నడిగి చాలసంగతులను తెలిసికొన్నారు. ఇక నేను నోటివెంట నొక్క మాటయైనను జారనీయను.

గో—నీవట్లు భావించుచున్నావు! కాని యొక పెద్దమనుష్యుడు నీయింటికివచ్చి మంచియు చెడ్డయు ప్రశ్నించుచుండగా ప్రత్యుత్తర మొసంగకుండుట నీకు సాధ్యమగునా? నీవంత యనాగరికురాలవు కావని నానమ్మకము.

అ—నీవు పెద్దమనుష్యుడవు కావు. తుంటరివని నాకు దోచుచున్నది. నిన్నునమ్మి జవాబులిచ్చుట ప్రమాదకరము!

గో—అపరాధులగు వారందఱును సాధారణముగ నాకు ప్రసాదించు బిరుదునే నీవును ప్రసాదించితివి, ఇది నీయొక్కతె దోషమే కాజాలదు. దానికేమిగాని, నీభర్త శ్రీరాములుచౌదరిని గురువారమునాడు హత్యచేసి, పలాయితుడై పోయినాడు. అతనిని వెదుకుటకు చాలమంది నలుదిక్కులకును వెళ్ళియున్నారు. అతడింతవఱకు దొరుకలేదు.

అ—అట్లయిన నిక నెన్నటికిని ఆతనినిపట్టి బంధింపజాలరు. ఆతనికి పరమేశ్వరునికృప పరిపూర్ణముగనున్నది.

గో—వెఱ్ఱినమ్మకము! ఆపోలీసువారు బంధింప నసమర్థులైనను నేను బంధింపగలను. బంధించితీరెదను.

అ—నీవు లజ్జాభిమానవర్జితుండవై నాయెదుట నాపతి నాశనమునుగూర్చి ప్రసంగమొనర్చుటకు సిగ్గుపడుట లేదా? నాభర్త పరిశిక్షకనుకూలమగు-సహాయము నావలన గాంచుటకు నీ వెట్లాశించుచున్నావు?

గో—ఇందు లజ్జాభిమానములతో సంబంధము లేదు. నేను సిగ్గుపడవలసిన యవసరమును లేదు. ఇది మాయుద్యోగధర్మము. దాని ననుసరించి దోషులను పట్టుకొనుటకై అవసరమువెంట నెట్టి సంభాషణమునైన నొనరింపక తప్పదు. నే నేమిచేయుదును? ఒకనిర్దోషిపై నేర మారోపింపఁబడినప్పుడు మే మూరకుండరాదు.

అ—ఆనిర్దోషి యెవ్వఁడు? అతనితో నాకు సంబంధ మేమి?

గో. సంబంధమేమో నాకన్న నీవే బాగుగ నెఱింగియుందువు; కాని యీహత్యతో నీకుమార్తెయైన సత్యవతికి సంబంధము గలదని మాత్రమే నే నెఱుఁగుదును.

అ—చాలసంతోషము. ఇంతకన్న నా కానందకరమైన సంగతి యుండదు.

గో—ఛీ! ఛీ!! నీవు దయాధర్మముల నెఱుఁగని రాక్షసప్రకృతి వని నాకుఁ దోఁచుచున్నది. ఇద్దఱు నిరపరాధులు అన్యాయముగ శిక్షాపాత్రులగుచుండగా సంతోషించుచున్నావా? నీది హృదయముగాదా? పాషాణమా?

అ—అపరాధులను గుర్తించి శిక్షించుటకు—నిరపరాధులను రక్షించుటకు సర్కారువారు గలరు. న్యాయశాస్త్రము గలదు. అది పోలీసువారి కర్తవ్యము! నా కేమిసంబంధము గలదు? నావలన ఆ నిరపరాధుల కెట్టి యుపకారము గలుగును? ఏమియును గలుగదు.

గో—ఆనిరపరాధి యెవ్వఁడో తెలిసినయెడల నీకు కొంత కనికరము గలుగవచ్చును. అతఁడు నాథముని హత్యాపరాధ మాతనిపై మోపఁబడినది. అతఁడిప్పుడు కారాగారమునందున్నాఁడు.

అ—ఏమీ! నాథమునిపైననా? సత్యవతిపైనని పలికితివే?

గో—పలికితిని. కాని యిప్పుడు సాధుమూర్తి ప్రిన్సిపాలుగారు కారాగృహమునం దున్నాఁడు. కష్టము ననుభవించుచున్నాఁడు. నాల్గుదినములలో ఉరిదీయఁబడును.

అ—హా! హా! ఎంతదారుణవృత్తాంతము! ఎంతవిచారకరము!

గో—అతని కుపకార మొనరించుటకైనను నీవు నిజము చెప్పకతప్పదు.

అ—చెప్పను. ఇకఁ నే నేమియుఁ జెప్పఁదలంచుకొనలేదు.

గో—ఒకప్రశ్నమాత్రిమే యడిగెదను, దానికుత్తరమిమ్ము.

అ—అది యేమి?

గో—చౌదరికిని నీభర్తకునుఁగల సంబంధ మేమి?

అ—నేను చెప్పను.

గో—చెప్పవా?

అ—చెప్పను. చెప్పను. నీయిష్టమువచ్చినట్లు చేసికొనుము.

గో—అజంతమ్మా! నీవు ఇంకెతనము చేయుటవలన లాభము లేదు. నీవు కాలిబురదను దీసి తలకు రాచుకొనుచున్నావు. సన్మార్గము కోరుచున్నావు. నిష్కారణముగ కష్టములు పాలుగాకుము. నేను చెప్పుచున్నాను విను.

అ—ఏమి యీదురంతము! నాయింటికి వచ్చి నన్ను బెదరించుచున్నావా? ఇచ్చటనుండి వెంటనే లేచిపొమ్ము.

అజంతమ్మ గోవిందరావుపై—తాను గృహాధికారిణిగ దానను గర్వమున నధికారము నుపయోగించి బెదిరింపఁ దలంచెను. కాని యింతమాత్రిపు ఆఁడుదాని గుర్రిబెదరింపునకే వెఱచినయెడల గోవిందరావు తనయుద్యోగమున కృతకృత్యుఁడగుచు నింతకీర్తి నెట్లు గణింపఁగలఁడు?

గో—అజంతమ్మా! నీవు నిష్ప్రయోజనమైన యాత్మరక్షణోపాయములను వెదకుచున్నావు. నీవుచిక్కుకొనిన పరిస్థానమెంత బలవత్తరమైనదియో గుర్తింపఁజాలకు దీని నంతను చిల్లరాంశముగా

భావించుచున్నట్లున్నావు! ఈయుత్తరక్షణమందే నిన్ను నేను కారాగృహమున కంపగలను. ఒడలెఱింగి జాగ్రత్తగా సంభాషింపుము.

అ—ఓహో! కారాగృహమా? కారాగృహము పేరు చెప్పి నన్ను బెదరించుచున్నావా? నేను కారాగృహమునకు భీతిల్లుదాననుగాను! యే యపరాధమునకై నీవు నన్ను కారాగృహమునకుం బంపఁగలవు!

గో—కారణములకై వెదుకుకొన వలెనా? కావలసినన్ని యున్నవి. నీవు నీభర్తను ప్రోత్సాహించి హత్యచేయుటకై పంపితివి. నీ భర్త హత్యచేయు నుద్దేశ్యముతో నింటినుండి బయలుదేరెను. ఆసంగతిని నీ వెఱింగియుండియు నాకు చెప్పవైతివి. అసలు హత్యాప్రయత్నములతోడనే మీరీ ప్రాంతములకు వచ్చినట్లు న్యాయముగా చెప్పితివి ఇన్నికారణములచేత నీ వపరాధివి. హత్యచేసినవానికన్న అందులకు ప్రోత్సహించిన వ్యక్తియే—ఎక్కువ యపరాధ మొనర్చినట్లు న్యాయశాస్త్ర నిశ్చయము.

అ—నీవు తగులఁబడి కాలి బూడిదయై పోవుదువుగాక!

గో—ఓహోహో! చాలమంచిదీవన! నీవంటి నా శ్రేయోభిలాషులు చాలమంది, అహోరాత్రములు నాపైఁ దమ యాశీర్వాదములను వర్షించుచుందురు కాని, నా దురదృష్టవశమున ఆయాశీర్వాదములింతవఱకు ఫలితమునకు రాలేదు. నీవు దురాగత మొనరింపక, సక్రమముగ నే నడుగు ప్రశ్నలకు సదుత్తరముల నొసంగిన యెడల, నేను నిన్నంతగా శ్రమపెట్టఁదలచుకొనలేదు.

అ—నే నిక నొక్కప్రశ్నకైనను బ్రత్యుత్తర మీయను.

గో—మంచిది. అట్లయిన నాకార్యమును నే నొనరించుకొనుటకు ఆలస్య మెందులకు? నా కావల చాల నవసర కార్యములు గలవు.

ఇట్లు పలికి గోవిందరావు గవాక్షసమీపమునకరిగి బయటనున్న బాలునిఁ బిలిచెను. బాలుడు వచ్చి యెదుట నిలువఁబడెను. గోవిందరావొక చిన్నకాగితపు ముక్కమీద,

"ఒక నమ్మకమైన రక్షకభటుని కోరుచున్నాను ... ...

... ... గోవిందరావు."

అని వ్రాసి యాతనిచేతి కిచ్చి చెవిలో నేదియో చెప్పి పంపెను. బాలుడు చీటీగైకొని వెడలిపోయెను.

అజంతమ్మ వెలవెలంబోవుచు, "ఈవర్తకంతయు నర్థమేమి?" అని యడిగెను. గోవిందరావు చిరునవ్వు నవ్వుచు, "అర్థమా? అర్థము కాంగలదు. కొంచెము వేచియుండుము." అని పలికి, యచ్చటనున్న పడకకుర్చీలోన స్వేచ్ఛగా పరుండి యొకవార్తాపత్రికను చదువుచు, సిగరెట్టు కాల్పందొడంగెను.

అ-ఇది యేమి దురాగతము? నాయింటిలోం జేరి యింత స్వేచ్ఛగాం బ్రవర్తించుచున్నావు. తలవని నాయిల్లు పట్టుకొని వదలకున్నావే? ఎంతకాల మిట్లుండెదవు? ఒంటరిగనున్న యాడుదానివద్ద మానవుండవగు నీవు పీటను వేసుకొని కూర్చుండుట మర్యాదయేనా?

గో—అజంతమ్మా? ఆందోళనపడకుము. నేను నీసహోదరునితో సమానుండను. నేను విశేషకాల మిచ్చట నుండను. నాకు చాలపనులు గలవు. వెళ్లవలెను. నీపైన కొంచెము కాపలాయుంచుటకై ఒక పోలీసువానికొఱకు వ్రాసితిని. అతండు వచ్చువఱకును నేను నిన్ను కాచియుండవలదా?

అ—పోలీసువాండా? ఎందులకు? నే నేమియపరాధము చేసితిని?

గో—అపరాధము చేసితివని కాదమ్మా! ఊరక నాందోళన మేల పొందెదవు? నీతో ననతికాలముననే మాకు పనియుండును. అప్పటివఱకును, నీవు పాఱిపోకుండ చూడవలెను. పోలీసువాం డట్లు నిన్ను కనిపెట్టియుండుటకు మాత్రమే!

అజంతమ్మ చాల భీతిల్లిపోయెను. అట్లు పలుకుచున్నాండనిన మాట యేకాని, గోవిందరావు తన్నిప్పుడే బంధించి జెయిలునకు బంపునని యభిప్రాయపడెను. ఈలోపలనే తాను పాఱిపోవచ్చునని యూహించి యజంతమ్మ ద్వారమును సమీపించి త్రోసెను, కాని యదివిడలేదు. గోవిందరావామె యొనరించుచర్య నంతను, గమనించుచుండియు నిశ్చింతతోం గూర్చుండెను. ద్వారము బంధింపబడియున్నదనియును, తాను తనయింటిలోనే, అప్పుడే ఖైదిగా నొనరింపంబడిపోయినదనియు

గ్రహించుకొని చాల నాంకోళన భయమూకలచి తయైపోయెను. ఆమె గోవిందరావు నసహాయకు తోఁ జూచి యిట్లనుకొనె,

"నాయింట జెట్టి నన్నే బంధించితి వేమి? తలుపు వేయ నేల?" అని యడిగెను. గోవిందరావు వికటముగ మందస్మిత మొనరించి,

"నా కేమియు నావిషయమై తెలియదు. పోవునప్పుడు తలుపునకు గొళ్లెము వేయవలసినదని మాత్రము బాలునితోఁ జెప్పియుంటిని." అనియెను.

జా—గొళ్లెము వేయ నేల?

గో—నీవు దానినిఁ దీసికొని పారిపోవఁ బ్రయత్నింప నేల?

అ—నేను పారిపోవఁ బ్రయత్నించితి నని నీ వెట్లు భావించితివి?

గో—ఓఁ నీ కాప్రయత్నము లేని యెడల చాలసజ్జనురాలవే! నిన్ను విశేషకాలము బంధింపను. అదిగో! పోలీసు అధికారి వచ్చినాఁడు, ఇప్పుడే తలుపు తెఱచుకొని లోనికి రాఁగలఁడు.

ఇంతలో నొక పోలీసు వాఁడు లోనికి వచ్చెను. గోవిందరావు లేచి— "ఈ దొరసానిగారిని కొంచెము నిఘాలో నుంచుము" అనిపలికి, మరి యెవ్వరిని ప్రత్యుత్తరములకొఱకు నచ్చట వేచియుండక బయలు దేరిపోయెను.

పదునైదవ ప్రకరణము.

సమస్యా భంగము.

గోవిందరావు మోటారుమీఁద భవానీచలమునకు వచ్చి యచ్చట నొక పదునైదు నిముసములమాత్రమే నిలచి, యచటనుండి మరల బయలు దేరిన, దుమ్ముగూడెము కారుపై నెక్కి లక్ష్మీనగరమునకు వచ్చెను. సత్యవతి యాతని రాకకే వేచియుండెను. ఆమె యెదురుగా వచ్చి కాళ్లకు నీళ్లు నిచ్చి, యాసీనుఁడై నపిదప తానును గొండొక యాసనమున నుపవిష్టురాలయ్యెను. అప్పుడు గోవిందరావు మొగము మాంద్యోళనావిరహితమై ప్రశాంతమై సంతృప్తిని సూచించుచుండెను. కాని తత్సమ

యమున తానుగొనివచ్చిన సమాచారము సత్యవతికి సంతోషప్రదము కానందున నట్లు తెలియఁజేయుదునాయని సందేహించుచుండెను.

స—నీవదనము, శోకవిజయమును సూచించుచున్నది. ఆయుదంతమును నాకు తెలియఁజేయుదువని యాసపడుచున్నాను.

గో—హంతకుఁడు దొరికిపోయినాఁడు.

స—దొరికినాఁడా? సంతోషవార్తయే! కాని, యాతఁడెవ్వఁడు? ఎట్లుదొరికినాఁడు? ఎచ్చట దొరికినాఁడు? నా మామను చంపిన దుర్మార్గుని యుదంతమును వినుట కభిలషించుచున్నాను.

గో—అమ్మాయీ! ఆ యుదంతము నీకంతగా సంతోషకరమైనదికాదు.

స—సంతోషకరమైనను—సంతాపకరమైనను, ఇది తప్పనిదేకదా! నిజమైనసంగతి యీనాఁడుకాకున్న రేపైనను తెలియక తప్పదుగదా! దీనిని దాచినందువలన ప్రయోజన మేమి? ఎవఁడాహంతకుఁడు?

గో—హంతకుఁడు మనరాధాపతి,

స—ఏమీ? రాధాపతి హంతకుఁడా? మీమాటలు నా కాశ్చర్యముం గొలుపుచున్నవి. రాధాపతి స్వయముగా తండ్రిని చంపవలసిన యగత్య మేమి వచ్చెను?

గో—వెఱ్ఱిదానా? ఎక్కడితండ్రి! ఎక్కడికుమారుఁడు? అసలు నీమామకు పుత్రులే లేరు. అతఁ డపుత్రకుఁడు!

స—అపుత్రకుఁడా?, నామామ స్వయముగా తనకుఁగుమారుఁడు కలఁడని చెప్పుచుండెడివాఁడే!

గో—ఓ! దాని కెంతో గాథ యున్నది. ఇది యంతయు విచిత్రమైన మహారహస్యము!

స—అట్లయిన నీదుర్మార్గుఁడగు నీ రాధాపతి యెవ్వఁడు?

గో—ఆసంగతి నే నిప్పుడే తెలియఁబని లేదు. క్రమముగా నెఱుంగగలవు.

స——అట్లు కాదు. నాకిప్పుడే తెలియవలెను. ఆదుర్మార్గు డెవ్వడో నేను తెలిసికొనితీరవలెను. ఇదివఱకు నామామ బ్రదికి యున్నాఁడని అనృతవార్తలు వచించి యాశఁజూపితిరి.

గో——సత్యవతీ! నేను నీతో నేకాదు, ఎవ్వరితోడను అనృతములు వచింపను. ఎవరికిని రిత్తయాశలు కల్పింపను. నేను చెప్పిన వన్నియు వేదాక్షరములవలె వాస్తవములు——

స——అట్లయిన నామామ నిజముగ జీవించియున్నాఁడా? జీవించి యున్నచో నెచ్చట నున్నాఁడు?

గో——ఉన్నాఁడు. ఇచ్చటనే యున్నాఁడు.

స——ఇచ్చటనే యున్నాఁడనగా నేమి? మీరా? నేనా? నాకు నిజము చెప్పుడు.

గో——సత్యవతీ! ఈచరిత్రమంతయు హృదయవిదారకమగు నొక మహాద్భుతరహస్యముతో గూడియున్నది. జనార్దనుఁడు సులభముగా సాధువుని ద్రోహిగా నిరూపించినాఁడు. ఆ మందబుద్ధికి యద్భుత చరిత్రమంతయు తెలియదుగదా!

స——అయ్యా! మీరొక విషయమునకన్న, నొకవిషయము నాశ్చర్యకరముగ వచించుచు నాయాతురమును నధికము చేయుచున్నారు! ఆయద్భుత చరిత్రమేమి?——

గో——ఈచరిత్రమంతయు విన్న మొదల నీవు చాల దుఃఖింతువు. ఒక్కసారిగా నీకు దుఃఖవార్తను వినిపింపఁగూడదని నేనాందోళనమందుచున్నాను.

స——అది యెట్టి దుఃఖసమాచారమైనను సరియే! నేను ధైర్యముతో విని భరింపగలను. వినిపింపక తప్పదు.

గో——అట్లయిన నిన్నొకటడిగెద నాప్రశ్నకుఁ బ్రత్యుత్తర మిమ్ము. మీయింట నున్న కుక్క యెట్టి స్వభావము గలది?

స——అది చాల దురంతస్వభావము గలది. అపరిచితులు కంటఁ బడిరేని వారిని జంపివేయును. ఇప్పుడు మీరా దానిస్వభావముతో పని యేమి?

గో—మాకు పనిలేని వస్తువొకటి కలదా? ఒక్కొక్కప్పు డొక్కొక వస్తువుతో పనిగల్గుచుండును. అట్టి దురంతస్వభావము గల శునకము రాధాపతియందు ప్రసన్నతను గన్పరచుట కేమి కారణమో నీ వెన్నడును యోచింపలేదా?

స—బాల్యమునందాతని నెఱింగిన విశ్వాసమున నట్లు చరించె నని తలంచితిని.

గో—రాధాపతి గృహము నెన్నడు విడిచిపోయెను! ఈ శునకమును మీ మామ యెప్పుడు పెంచెను?

ఆమాట విని సత్యవతి తెల్లపోయెను. ఆమె మెల్లమెల్లగా జరిగిపోయిన సంగతులను జ్ఞప్తికి దెచ్చుకొనుచు, "అవును సుమీ! నేనీ విషయము నెన్నడును యోచింపలేదు. నాకు జ్ఞానమువచ్చిన పిదపనే— నామామ, యీప్రాంతముల యందే, యీశునకమును పెంచెను. రాధాపతి యను నొక కుమారుఁడు నా మామకుఁ గల్గియుండినను, అతడీశునకమునే యెఱుంగఁడు. ఒకనాడు రాధాపతి యొంటరిగ నీశునకముతో నాటలాడుకొనుచుండెను. నేను రాగనే యాతఁడు దానిని ప్రక్కకుఁ ద్రోసివేసెను. నామామ నొక్కనిఁదప్ప యీ శునక మెట్టివానినిగాని సమీపమునకు రానీయదు. కాని నే నింతదూరము నెన్నడును విమర్శింపలేదు" అని పలికెను.

గో—అది యట్లుండనిమ్ము. నీ బావకంఠస్వరము సరిగా నీమామకంఠస్వరము ననుకరించుట లేదా?

స—ఔను. ఆసంగతి తొలుతనే ప్రచురమైనది. ఐనను అతఁడు నామామయొక్క కుమారుఁడనుటకు మరింతబలమైన యాధారముగా నుపకరించెను.

గో—ఈపరిస్థితుల కన్నిటికిని నీ వేమి యర్థము చెప్పెదవు?

స—ఏమో! నా కగమ్యగోచరముగా నున్నది. ఏమియుఁ దోఁచుటలేదు. ఇందు నాకు సంతాపకారణమేమో సూచించినారుగారు.

గో—ఈ హత్యాభియోగమునందు, నీ కత్యంతాత్మీయులగు వా రిరువురకుఁ గల్గినమహాదుర్గతియే నీసంతాపమునకు హేతువు.

స—ఏమేమి! ఎవ రా యాత్రికులు! వారికి గల్గినదుర్గతి యేమి?

గో—ఒక యాత్రికుఁడు హత్యచేయఁబడినాఁడు! ఇంకొకఁడు సర్పాహవారివలన [illegible] నోసరింపఁబడి యొంటి శిక్ష ననుభవించుచున్నాఁడు! ఆ వివరము లన్నియు తరువాత తెలియఁగలవు. నే నిప్పుడు రాధాపతిని వెంటనే చూడవలెను. అతఁ డెక్కడ నున్నాఁడు?

స—ఎక్కడ నున్నాఁడని చెప్పఁగలను? బహుశః అతఁడు మన కిఁక దొరకఁడేమో!

గో—దొరకఁడా! ఎట్లు దొరకకుండ గలఁడు? ఎందుదాఁగి యుండఁగలఁడు? ప్రపంచమంతయు గాలించి వెదికి కనుగొందును.

స—నే నెఱిఁగినంతవఱకు కొంతకాలము తనగదిలోనుండి బయటికి [illegible] జాడ కాన్పింపలేదు. కాని గదిలో లేఁడు. రాత్రుల [illegible] యింటికి వెళ్లెనేమోయని నా తలంపు. అప్పుడుకూడ కనఁబడలేదు.

ఇదివరలో నొకసారి యిట్లే రాధాపతి గదిలోనివాఁడు గదిలోనే యదృశ్యుఁడైపోయినట్లు జనార్దనుఁడు చెప్పినమాట లిప్పుడు గోవిందరావునకు జ్ఞప్తికివచ్చెను. అతఁడు కొంతసేపు యోచించి, యిట్లనెను.

"సత్యవతీ! రాధాపతి యెచ్చటికిని పోలేదు. ఈ యింటనే యున్నాఁడు."

స—ఈయింట నున్నాఁడా? ఇల్లంతయు వెదికితిని.

గో—నీకు కనఁబడనిచోట నున్నాఁడు!

స—నాకు కనఁబడనిచో టింటిలో నున్నదా?

గో—ఉన్నది. ఈయింటిలో నెప్పుడో రహస్యమందిర మొకటి యుండితీరవలెను.

స—గుప్తమందిరమా? ఉన్నయెడల? బాల్యమునుండియు నే నీయింటనే సంచరించుచున్నాను. ఎక్కడను నాకట్టి మందిరము కాన్పింపలేదే!

గో—ప్రతియింటి రహస్యములు [illegible] తెలియునా? [illegible] రాధాపతి యిప్పు డా గుప్తమందిరమునందే యున్నాఁడు.

స—కానిమ్ము, మీకొసఁగిన యాజ్ఞ చేయుదును. మీరే సత్యాత్ముని రక్షింపుఁడు!

ఇద్దఱును రాధాపతిగదిలోనికిఁ బోయిరి. అచ్చట వారికొక మహోద్భుతదృశ్యము గాన్పించెను. పుస్తకములుగల బీరువాలోని మొజాయిక్ వైన వెనుకకాళ్లపై నిలుచుండి ముందుకాళ్లతో పైనున్న మేడసొరంగమును గోకుచు, మోఁకపై కత్తిసంతానమిడుచుగ నేడ్చుచుండెను. గోవిందరావు శునకమును సత్యవతికిఁ జూపి, "అమ్మాయీ! మీ కుక్క యేమి చేయుచున్నదని నీయభిప్రాయము?" అని యడిగెను.

స—ఏడ్చుచున్నదని తోఁచుచున్నది.

గో—ఎవరి కొరకు?

స—ఎట్లు చెప్పఁగలను?

గో—నీమామకొఱకే యేడ్చుచున్నది.

స—నామామ యెచ్చట నున్నాఁడు?

గో—ఈయింటనున్న గుప్తమందిరమునందున్నాఁడు!

స—గుప్తమందిరమున రాధాపతియున్నాఁడని యెట్లు చెప్పితిరి!

గో—రాధాపతియో చౌదరియో—చౌదరియో రాధాపతియో... తెలిసి కొనిన భేదము లేదు.

సత్యవతి నిర్ఘాంతపోయి నిలువఁబడియెను. సత్యవతి మొగ్గ ... ముగ నటించఁగ గోవిందరావు గుప్తమందిరము జాడఁ దెలిసికొనుటకై వెనుక సాగెను. ... పుస్తకముల బీరువా మొజాయిక్ పైసరంగమును పరిశీలించుచు సుందరమైన మీటగాని విలఁగాని కలదేమోయని నొక్కి చూడసాగెను. ఒక్కచోఁగల శిలను నొక్కఁగానే యది తిరుగుచు క్రిందికి ఒక సొరంగము కన్పించెను. గోవిందరావును సత్యవతియు నాయుధపాణులై ... గోవిందరావు రంధ్రమునుండి లోనికి తలదూర్చి చూచి కెవ్వున నొక్కకేక వేసెను—

హా! రాధాపతి యిందు మరణించియున్నాఁడు!

పదునాఱవ పరిచ్ఛేదము.

ఆత్మకథ.

చౌదరిమందిరమునకు క్రిందనున్న విశాలమగు గదులకు రెంటికిని సరిగా రెండుగదులు మేడమీఁదనుగూడ నిర్మింపఁబడి యున్నవి. స్థూలదృష్టితోఁ బరికించువారికి పైగదులును క్రిందిగదులంత విశాలములుగనే యున్నట్లు తోఁచును. కాని సూక్ష్మపరిశీలన మొనరించువారికి, క్రిందిగదులకన్న పైగదులు రెండడుగులు చిన్నవిగానున్నవని తోఁపకపోదు. ఆరెండుగదులకు నడుమనున్న నాల్గడుగులచిన్న గదియే గుప్తమందిరము. అది సరిగా నొక్కమనుష్యుఁడు తిరుగుటకు మాత్రము అవకాశము గలదు. అందొక చిన్న మేజాయును, నొకకుర్చీయు వ్రాతపరికరములును గలవు. ఇవిగాక యొక చిన్నసీసాయును ఖాళీగానున్న గాజుగ్లాసును క్రిందఁబడి దొరలుచున్నవి. కుర్చీలో గూరుచుండి తలను చేతులను మేజాపై వాలుకొని రాధాపతి యచ్చట నిర్జీవియై పడియుండెను. వానితల దగ్గరనే మేజాపై నొక కాగితములకట్ట యుంపఁబడియున్నది. ఆకాగితములపైన "ఆత్మకథ" అని వ్రాయఁబడియున్నది. గోవిందరావు, క్రిందనున్న సీసాను గ్లాసును వాసనచూచి—

"ఆ! భయంకరమైన విషపాషాణము!" అనిపలికెను. తరువాత నాతఁడా కాగితములకట్టను బయటకుఁదీసి, గుప్తమందిరమును మరల జాగ్రత్తగామూసి, హాలులోనికివచ్చి గూర్చుండి కాగితములను విప్పెను. అప్పుడాంతము నాతఁడు సత్యవతికిని మిత్రులకు చదువసాగెను. అది యీక్రింది విధముగానున్నది—

ఆత్మకథ

"ఇప్పుడు నేను ముఖ్యముగా నాఘోరాత్మకథను నాఘోరమైన యాత్మహత్యాకారణమును లోకమునకు వివరించుటకు పోతును— కొన్నిదినములనుండి నేను మహాశయుని నేనుత్కృష్టగుణసంపన్నుఁ డగు పెద్దమనుష్యునిగా నెంచి గౌరవించుచుంటినో యానిరూపకశిఖామణియగు గోవిందరావును నన్ను ఘోరరాక్షసునిగఁదలంపక, విధి

సంఘటనములోఁ గల్గినది! తత్తత్కార్యములను జేసినమనుజుల యం దొకానొకప్పుడు కలిగిన [illegible] దండించినఁ బ్రయోజనమేమున్నదని మాత్రమే! ఆ సుహృదయుఁడొక్కఁడు [illegible] నాబిడ్డాయియును [illegible] గుర్తింపఁగలిగినవాఁడో—[illegible] సామాన్యులోక [illegible] [illegible] నాకీ మహోన్నతమైన [illegible], నేను చిన్ననాటినుండియు పెంచి పెద్ద దానిఁగాఁ జేసి [illegible] హృదయపూర్వకముగఁ బ్రేమించిన నా మేనకోడలగు [illegible] భావిజీవనసౌఖ్యము నాకొఱ కిప్పుడు నాప్రాణములను నేను మనసార [illegible]త్యజించుచున్నాను. అనిర్దిష్ట తన ప్రేమసర్వస్వము నెవ్వనికి [illegible] యా [illegible] నియుండు నే [illegible] సంకల్పించితిని. కాని, నా [illegible] స్వయముగ [illegible] యపరాధమేమి యున్నదో [illegible]. అట్టిచో నే నాతనిపై నిట్టి మాత్సర్యము వహించుట [illegible]! [illegible]! లజ్జాస్పదమైనది!

“నేను బ్రతికియున్నంతవఱకును ఆయువకునిపైఁ బ్రజ్వరిల్లుచుండు మన్మానసాంతర్గత హేతుశూన్యశాత్రవాగ్నిజ్వాల చల్లారనేరదు. అది చల్లారనంతవఱకును నామేనకోడలి ప్రాణములకు శాంతి లేదు—సౌఖ్యము లేదు. అందులకై—నాప్రాణములను గోల్పోవుట తప్ప సాధనాంతరము లేదు. నాయాత్మహత్యకిది యొక్క ముఖ్యకారణము—స్థూలదృష్టితో విమర్శించువారికి నాయాత్మహత్య యొక నీచతమకార్యము! కాని, సూక్ష్మదృష్టితో నాలోచించినచో నే నొక మహోత్తరమగు స్వార్థత్యాగము నొనరించితినని తోపకపోదు. ఇట్టి మనస్సంతృప్తి—ఇట్టి గర్వము—నాకు చింతాశూన్యమగు నానందమును, ఈమరణ సమయమునందు నాకు గలిగించుచున్నవి.

“అత్యంత లాఘవముతో—అతి చాతుర్యముతో—ఎన్నఁడో భగవంతుఁడు కల్పింపనున్న యవిలంఘనీయపరిస్థితుల నెఱుఁగుటకై ముందుగనే తగినపన్నుగడలను బన్నుకొనుచు నే నెట్టి చిత్రాతిచిత్రకార్యములనో యొనర్చితిని. కాని. భగవత్సంకల్పమనూహ్యమైనది!

అనివార్యమైనది! మానుష ప్రయత్న [illegible] మొదట కన్పించని బనికి గాదు. [illegible] నేను [illegible] తెలిసి కొనఁ గలిగితిని! [illegible]! ఎట్టి [illegible] ఎట్టి జీవనవిధా నము!! ఎట్టి భగవల్లీల!!

"ఆత్మమాహాత్మ్యసిద్ధి [illegible] ఈ చ [illegible] మనియు, నసేగలు సామాన్యముగ [illegible] . [illegible] సుల భము! ఆచరించుట [illegible]! నా జీవనమార్గమున ఘటిల్లిన దుర్ఘటపరి స్థితులే—మరియొక వ్యక్తి [illegible] ఘటిల్లి యుండిన యెడల ఆ వ్యక్తి మాత్రి [illegible] మేమి యుండునో— ఇంత [illegible] నాకు [illegible] బుద్ధి మంతులు యోచింతురుగాక!

"నేను [illegible] రాజ్యమునం దొక యున్నత శ్రీమంత కమ్మ వంశమున జన్మించితిని. నా [illegible] నేను. నా తరువాత నొకయాడు బిడ్డయు జన్మించెను! [illegible] మాతాపితరుల [illegible] దమయంతి. నా [illegible] నా. నా [illegible] దే నా జనని [illegible] మా జానకియు నేనును, మహైశ్వర్యము [illegible] యున్న [illegible] దొక [illegible] ఘటనము సంభవించెను. ఆఘటన [illegible] నా మాహాత్మ్యము గలుగ [illegible]! [illegible] దుండి యుండెను!

"[illegible] విశ్వ [illegible] ధ్యానమయ మున, నేనును—నా [illegible] ధ్యానాంతరమున, చింత దక్కి [illegible] యుండి [illegible] ద్యోగి [illegible] మై [illegible] విని మే మిరువురము [illegible] జూచు చుంటిమి. ఇంతలో—[illegible] జరిగెను. అశ్వారోహి [illegible] ద్వారమును [illegible] యున్న

నొందుచేతనో జెవరి యాయుద్యోగిని శిక్షింపబడ జేసెను. ఉద్యోగికి బలమైన దెబ్బలు తగిలినందున నాతఁడు నిస్సహాయుఁడై పడిపోయెను. ఆ పరిస్థితులలో నేను నిశ్చేష్టుఁగాఁ జూచుచుండిన నే నాయుద్యోగి దగ్గఱకుఁ బోయి చూచితిని. అతని తలమీఁద గాయమై రక్తము వెల్లువ ధారగాఁ గాఱుచుండెను. బీదవాఁడగు నాతనిపై నా కత్యంత జాలి గలిగి లాంచలము చించి, తలగాయమునకుఁ గట్టుగట్టితిని. తరువాత నాయువకుని వైద్యశాలకుఁ దీసికొనిపోయి చికిత్స చేయసాగితిమి. నాతండ్రి యీ నా యాదరణబుద్ధికి మిగుల నానందించెను.

“అప్పటికి నా చెల్లెలు సంపూర్ణయౌవనమున నలరారుచుండెను. ఐనను మా జానకి యానూతనుని ఉపచరించుచుండుటకు నాతండ్రి యెట్టియాటంకము నొనరింపలేదు. అదియే నేటి యనర్థముల కన్నిటికిని మూల కారణము. జానకి ప్రథమవీక్షణముననే యానూతనుని హృదయమున నాక్రమించెను. అపూర్వగాత్రము లాబాలిక సుగుణశ్రీ నావహించి, యాతనికి పరిచర్యచేయుచు, నాతనికి వాంఛనీయవస్తువులను సమకూర్చుచు సన్నిధి నెడబాయకుండ నుండెను. కాలక్రమమున వారి ప్రేమ బలవత్తరమై పోవుచుండె. ఐనను, మా తండ్రిగాని, నేను గాని యామె నెట్టి యాటంకమును బెట్టకుంటిమి. ఆ యాగంతుకుని పేరు రాజాపతి. రాజాపతి శరీరము రెండు నెలలకు నయమయ్యెను. అతని శరీరము నయమై వెడలిపోవునంతలో, మా జానకికి, గర్భచిహ్నములు పొడసూపెను. ఆదినము నుండియు నా బాలిక లజ్జావతియై మాకుఁ దన మొగము చూపుటకు భీతిల్ల జొచ్చెను. నాతండ్రి యామె గర్భచిహ్నమును స్పష్టముగఁ దెలిసికొని, యగ్నిహోత్రునివలె భగ్గున మండిపడియెను. ఆయన నా సోదరి ప్రవర్తనమునందు మిగుల విరక్తుఁడై పోయెను. రాజాపతి క్రైస్తవమతస్థుఁడుగ నొనరించినవాఁడగుటయే నాతండ్రి యాగ్రహమునకుఁ గారణము. అతఁడు నాతండ్రి కోపమునకు భీతిల్లి పలాయితుఁడై పోయెను. నేను నాతండ్రి యాగ్రహమును తగ్గించుచు— నా సోదరిపక్షముం బూనియుంటిని. కొన్ని నెలలకు నాసహోదరి కొక

ముద్దుబిడ్డ గలిగెను. ఈలోపల నాతండ్రి చాలవ్యాధిగ్రస్తుడై [illegible] పంచమ బ్రాహ్మణ [illegible] తనయులలోనుండి తేరుకొన్నట్టుగూడ లేక పోయెను. జానకి యొక [illegible] తనముద్దుబిడ్డం గొనివచ్చి నాతండ్రి యొడిలోనుంచి క్షమాపణ వేడుకొనదొడంగెను. అత్యద్భుతజనకుని హృదయము కరగిపోయెను. దౌహిత్రివదనమును బరికించినంతనే గూలతని మనస్సున విపరీతపరివర్తనము గలిగెను. అయన యాబాలిక తన సూటిపోటిమాటలకు సంతాపించు జానకికిఁగల్గిన దుర్గతికి దుఃఖింపఁ దొడఁగెను.

"సత్యవతి యనుపే రాబాలికకు నాతండ్రి పేరు పెట్టెను. తరువాత నాతండ్రి తనస్వార్జితమునంతను మూడుభాగములుగా నొనరించి. ఒకభాగమును నాకును, ఒకభాగమును జానకికిని, మూడవభాగమును సత్యవతికిని పంచియిచ్చి, యుక్తమరణశాసనము నొకదానిని రచించి. రచించిన నాల్గవనాఁడే పరలోకగతుడయ్యెను. నాతండ్రి మరణించినపిదప నేనును నాసోదరి కేశవమును గలుగకుండ కాపాడుచుంటిని. సత్యవతి కొకసంవత్సరప్రాయము వైన నింతకుమునుపే విపరీతమైన మరియొక దుస్సంఘటనము జరిగెను. ఒకదినమున నాసోదరి యొక వార్తాపత్రికం గొనివచ్చి దానిని నాయెదుట నిడి యేడువఁదొడంగెను. ఆపత్రికయందు జానకిభర్తయగు 'రాజాపతి' వృత్తాంతమున్న [illegible] వెలిసెను. ఆతని కొక పెద్దయుద్యోగము ప్రాప్తించినట్లును, హైదరాబాదునందలి యొక క్రైస్తవాలయమున నాతఁడు అజాతమ్మయను నొక క్రైస్తవయువతిని వివాహమాడు నట్లును ఆపత్రికయందు ప్రచురింపఁబడియెను. తనభర్త తిరిగి వివాహమాడువార్త నాలకించి యాజానకి సహింపజాలక దుఃఖింపఁదొడఁగెను. ఆమెను నే నెన్నివిధముల సాంత్వనవాక్యముల నూరార్చఁబ్రయత్నించినను ఫలమును గలుగకుండెను. [illegible] జబ్బుగనిముగా నిలిచెను, [illegible] తన్ను హైదరాబాదునకు వెంటఁబెట్టుకొని పొమ్మని [illegible] నాసోదరి నిర్బంధపరుపఁజొచ్చెను. అందులకు నేనను మతింపలేదు. నాసోదరియొద్ద

త్యము నెరవేరుటకుఁ బ్రయత్నించుచు, నే నిట్లంటిని— 'అమ్మాయీ! నీ దౌర్భాగ్యవశమున నా వాక్యములో నీ కట్టి సంతాపము జనిగెను. అతఁడు నీపై [illegible] కొంపకు విసర్జించి పోయె, గాని నీ వాతనిమీఁద నున్నావు. అట్టి విశ్వాసహీనునితో నీ కేమి సంబంధము? నీవు వానిని సంపూర్ణముగ మఱచిపొమ్ము. దైవానుగ్రహము! నీకు సజీవసువర్ణ ప్రతిమా సదృశమగు నొక స్త్రీరత్నము కలిగినది. ఈబాలికం జూచుకొని, సంతృప్తితో కాలము గడుపుము. ఈవెఱ్ఱియాశను మానుము

నా పలుకులను విని నాసోదరి యలుకఁదాల్చెను. అన్నా! నా యెదుట నాస్వామిని నీవు నిందించుట నా కెంత హృదయవ్యథాకరముగ నుండునో నీవు తెలిసికొనలేకున్నావు! ఇంతటినుండియు, నీవు నా పతిని నిందించితివేని, నేను విని సహింపజాలను. ఆయన యెట్టివాఁడైనను, రాజీవితేశ్వరుఁడు కాకపోయినను నీవు నా వెంట వచ్చుట కనుమతింపక పోయితివేని, నేనే స్వయముగా, పోయెదను. నాభర్త [illegible] కాగ్రహించి, తన స్వహస్తములతో నన్ను వధించినను నా కదియే స్వర్గము అని పలికెను. జానకి చాల పట్టుదలగలది. ఆమె నిర్బంధ మధికమై పోయెను. నేనన్నివిధముల ప్రయత్నించియు సఫలీకృత ప్రయత్నుండను గాఁజాలకపోయితిని; కాని యాకార్యము నా కత్యంత దుర్ఘటముగాఁ దోఁచుచుండెను. వార్తాపత్రికయందు వివరము లేమియును లేవు. రాజాపతి యెచ్చటనుండెనో— హైదరాబాదువంటి పెద్ద పట్టణములోఁ దెలిసికొనుట సులభసాధ్యమైన కార్యము కాదు. కనుక నేను ప్రయాణమగునప్పుడు [illegible] బిడ్డను దాదులవద్ద నింటనే యుంచి, నేనును నాచెల్లెలును మాత్రమే బయలుదేరితిమి. నాచెల్లెలు బయలుదేరునప్పుడు, సత్యవతి ఛాయాపటములను రెండింటిని, తీయించి వెంట నుంచుకొనెను.

"హైదరాబాదునకుఁ జేరిన పిమ్మట; రాజాపతియునికి గ్రహించుటకు నేను చాల శ్రమపడితిని. తుదకు కష్టముగ గ్రహింపగల్గితిని. ఒక నాటి యుదయము కాలమున, నేనును నాసోదరియుఁ గలసి యాతని నివాసమునకుఁ బోయితిమి. ఆమందిరముయొక్క ముందరి యంగణమున

మా కెవ్వరును గాన్పింపలేదు మేమిద్దరమును అచ్చటనున్న యాసనములు రెండింటిలో మాయంతట మేమే కూర్చుంటిమి. కొంతసేపటికి ఇంగ్లీషుదుస్తులతోనున్న యొకకాంత వచ్చి మా యాగమనముంగూర్చి ప్రశ్నించెను. అప్పుడు నేను "రాజాపతిగారితో నించుక సంభాషింపవలసియున్నది! వా రెచ్చట నున్నారు?" అని యడిగితిని. ఆ రమణి- "నేను రాజాపతిగారిభార్యను, మీరు వచ్చిన కార్యమేమో నాతోఁ జెప్పవచ్చును!" అని పలికెను.

"ఆ మాటలు చెవినిఁ బడుటతోడనే నాసోదరి కాపాదమస్తకమును జ్వలించిపోయెను. ఆమె పండ్లుకొఱుకుచు, క్రోధావేశమున వణకిపోవుచు—"ఏమేమీ! నీవు రాజాపతిగారిభార్యవా? అనృతప్రలాపము!—నీవు కావు! నిజమైనభార్యను నేను, ఆయన నన్ను విధ్యుక్తముగ వివాహమాడి సంతానముంగూడఁ గాంచియున్నాఁడు!" అని పలికెను. ఆ మాట విని యాపడతి నాసోదరిం గాంచి పరిహాసము చేయుచు, "ఓహోహో! ఇప్పుడు తెలిసినది! నీవా? ఆ వెఱ్ఱివాఁడు నీ తండ్రియా? ఇతఁడు నీయన్నయా! నాభర్త కేదియో తానుచేసిన యుపకారమునకుఁ బ్రతిఫలముగా తన పుత్రికను పెండ్లియాడుమని బలవంతపరుపగా నాభర్త విధిలేక నీతో కొన్నినాళ్ళుండవలసివచ్చెనట! ఆసిగ్గుమాలిన యాడుదానవు నీవేనా?" అని పలికెను. ఆ యాక్షేపణమునకును- అనృతాలాపములకును, నాకు జాల కోపము వచ్చెను. నేను బిగ్గఱగా కేకలు వేయుచు, "నీవు మమ్ములను నిందించుట మాత్రమే యెఱుంగుదువుగాని, నీభర్త యొనరించిన కార్యమువలన నెంతప్రమాద మిప్పుడు మీతలపై నున్నదో నీ వెఱుంగఁజాలవైతివి! నాసోదరిని నీభర్త వివాహమాడి కొన్నినాళ్లు కాపురము చేసినట్లు నీవే యొప్పుకొనుచున్నావు! ఇట్టి నీవు రాజాపతిని మఱ లెట్లు వివాహమాడితివి! ఒకభార్య యుండఁగా రెండవపెండ్లి చేసికొనుట క్రైస్తవ ధర్మవ్యతిరేకము గాదా? అందులకై నేను నీభర్తను నిర్వాక్షేపణముగ జైలునకుఁ బంపఁగలను!" అని పలికితిని.

"ఆ మాటలతో గృహాంతరమునందున్న రాజాపతి కలుగు లోని తాచుపామువలె బయటకు వచ్చెను. అతనిం గాంచుటతోడనే, నాసోదరి శోకించుచు పాదములపైఁబడి, తనచేతిలోని ఛాయాపటము నాతనికిచ్చి—"మహాప్రభూ! ఇది నీప్రతిబింబము! మన ప్రేమఫలము ఈబాల ముద్దుమొగముం జూచియైనను నన్ను కరుణించి పాలింపుము నేను నీదాసిని. నన్నన్యాయముచేయుట నీకు శ్రేయస్కరముగాదు." అని రాళ్లు కఱఁగునట్లు శోకించుచు, ప్రార్థించెను. కానియారాశిలామయ మానసుని మనస్సు రవంతైన ద్రవింపలేదు అతఁడాపటమునుమాత్ర ముగైకొని, "జానకీ! నన్ను వెదకుచు నిట్లు శ్రమవహించి నీవిచ్చటికి వచ్చితివి. కాని నీకిక నిచ్చట నావద్ద స్థానములేదు, మనకొక స్త్రీ శిశువు జనించినయెడల దాని సంరక్షణభారము నాయదియే! ఆశిశు వును నాకప్పగింపుము. నీకేమైన ద్రవ్యము కావలసినయెడల నాకు లేఖామూలకముగఁ దెలియజేసినచో పంపుచుందును" అని పలికెను.

వాని యన్యాయ బద్ధవచనశ్రవణమున, నాకత్యంతాగ్రహము గల్గెను. నేను వానిని చంపివేసినను పాపములేదని తలంచితిని. అట్టి హాసముచేయుచు, నేను రాజాపతిని చంపుటకై మీదికిఁ బోయితిని. కాని నాసోదరి నాచెయిదమున కడ్డుపడి శాంతింపఁజేసెను. మేము రాజాపతిని నయభయోక్తులచే నెంతెంతరచినను ఫలముగలుగకపోవుట చేత నచ్చటినుండి కదలిపోవలసినవారమైతిమి.

"క్రైస్తవ మతధర్మముల యందు, బహు భార్యాపరిగ్రహణము మహాపరాధము. అందుచేత నేనొక్క ఘటికుఁడగు న్యాయవాదిని నియమించి, తుదకు రాజాపతికి కోర్టుమూలకముగా. పదిసంవత్సరముల కఠినకారాగృహశిక్షను గల్గింపఁ గలిగితిని. న్యాయస్థానము తీర్చినతీర్పు నాలకించి జానకి చాలదుఃఖించెను. జెయిలునకుఁ బోవునప్పుడు, రాజాపతి నన్నుఁగాంచి తీవ్రకంఠస్వరమున— తాను కారాగృహమునుండి మరలి వచ్చిన.వెంటనే నన్ను చంపుదునని బెదరించెను.

"నిజముగా రాజాపతి యన్నంతపనియుఁ జేయఁగల సమర్థుఁడే. కావున నాతఁడొనర్పబోవు. ఘోరపరిస్థితి నెదుర్కొని, తుదకు వానినే

హత మొనర్చి పోలీసువారికిఁగాని, రహస్యాపరాధ పరిశోధకులకుఁగాని దొరుకకుండ నుండవలయునని తలంచి యందుల కనువగు వ్యూహములనన్నిటికి ముందుగనే యాలోచించితిని. తొలుత నాస్థావరమును మార్చి లక్ష్మీనగరమున నిల్లుఁగట్టితిని. లక్ష్మీనగరముఁజేరినప్పటినుండియు నూతనజీవన విధానము నవలంబించితిని. ఇక్కడికివచ్చిన మరుసటి సత్సరమే—నాసహోదరి యీలోకమును విడిచిపోయి నన్నొంటరినిఁ జేసినది. సత్యవతిని రక్షించి పెంచుభారమంతయు నాపైఁబడెను. ఈ ప్రాంత వాసులకు నేనుచాల వృద్ధునివలె కనఁబడుటకై గడ్డమునకును, తలకును తెల్లరంగు వేసికొనుచుంటిని. గడ్డమును మీసములను కేశములను, సరిగా రాజాపతివలెనే కత్తిరించుకొంటిని. నేను సహజముగ సంతానరహితుఁడనయ్యును నాకొక కుమారుఁడుగలఁడని యును, అతఁడు చెప్పినమాట వినక బాల్యముననే గృహమును విడిచిపోయెననియు బెజవాడలో చదువుకొనుచుండెననియు ప్రకటించితిని. ఎందులకైన నుపయుక్తమగునని గృహనిర్మాణసమయము నందే గుప్తమందిరము నొండు నిర్మించితిని. బెజవాడకుఁబోయి యొక హోటలు అధికారితో పరిచయముఁ గల్గించుకొని, యచ్చటి చిరునామాకు నేను వ్రాసిన లేఖలే నాకు రాధాపతియను పేర చేరున ట్లేర్పాట్లు చేసికొంటిని హత్యజరిగి మరునాడు. రాధాపతియను నాకృతితో మీయందఱకనుఁ గాన్పించినవాఁడను నిజముగా చౌదరి నగు నేనేకాని వేరుగా రాధాపతియనువా డెచ్చటను లేఁడు.

"నాసహోదరియగు జానకి క్రైస్తవమతస్థుఁడగు రాజాపతి నెట్లు ప్రేమించెనో యట్లే నామేనగోడలగు సత్యవతి సయితము క్రైస్తవమతస్థుని వంశపువాఁడగు నాధమునిని ప్రేమించెను. అదిగాక నాధమునికిని, రాజాపతికిని దూరపుబంధుత్వముగూడ గలదని తెలిసిన తరువాత, నాకు నాధమునిపైఁగల రోత యధికముకాగా శత్రుత్వముగ గాఢముగ హృదయమున గుప్తపఱచుకొని సమయమునకు ప్రతీక్షించుచుంటిని. ఈవిధముగా పదిసంవత్సరములు జరిగిపోయెను. కారాగృహమునుండి వెలువడినవెంటనే రాజాపతి నన్ను హత్య గావింప

వచ్చునని తలంచితిని. కాని యాతఁడట్లు రాలేదు. మరి యేదేం ట్లేయాందోళనములును లేకుండగనే జరిగెను. తుదకు మా సత్యవతి జన్మదినోత్సవమునాటి పరిస్థితులు ఘటిల్లెను. ఈతరుణమునందే నాకు నాథమునిపైఁగల వైరమును దీర్చుకొనఁదలఁచి యాతనిపై నేరము మోపి సర్కారునకు రిపోర్టు చేసితిని.

ఒకనాటిరాత్రి నేను భోజనానంతరమున నా పుస్తకములగదిలో కూర్చుండియుండగా — నాకొక తుపాకిదెబ్బ తగిలెను. ఆదెబ్బ నా గదిలో గవాక్షముగుండ వచ్చి గోడకుఁదగిలి క్రిందఁబడిపోయెను. నాథముని నన్ను చంపఁదలఁచి తుపాకి పేల్చెనని, యుపోహపడి బల్ల పైనున్న సత్యవతితుపాకిని దీసికొని గవాక్షముగుండఁ గాల్చితిని. ఇంతలో నాకునక మొకవ్యక్తిని కలుచుచుండుటఁగాంచి నాదురభిప్రాయమును మరలించుకొంటిని. అంతలో యింకొక తుపాకిగుండు రివ్వునవచ్చి నాశిరఃపార్శ్వభాగమునుండి దూసికొనిపోయి యెచ్చటనో తగిలెను. ఈచర్యల కన్నిటికిని నాథమునియే కారణమని భావించుచు నేను కొంతసేపు యోచనముచం దవుల్కొని యచ్చటనే విశ్రమించితిని. ఇదివఱకు పేల్చిన తుపాకిగుండ్లెవరెవరు పేల్చిరో యావివరములు నాతోపాటుగా విచారణసమయమున మీరును దెలిసికొనియున్నారు. నేను యోచనమునందుండగనే మరల వీధితలుపు తట్టినధ్వనియయ్యెను ఈసారి నిశ్చయముగ నాథముని నన్నుముఖాముఖిగ నెదుర్కొనఁదలంచి వచ్చి తలుపుతట్టుచుండెనని నిశ్చయించుకొంటిని. ఎందులకైన మంచిదని యాత్మరక్షణమునకై నాథముని వదలిపోయినపుడు తీసి నేను జాగ్రత్తపరచిన తుపాకిని పంట్లముజేబునందిడుకొని, పోయి తలుపు తెఱచితిని.

"నేను తలంచిన తలంపునకు వ్యతిరేకముగ జరిగెను. ఈసారి యొకదీర్ఘశరీరముగల గంభీరవిగ్రహుఁడు లోనికి వచ్చి తనంతటతానే గదిలోని యొక యాసనమునందు కూరుచుండెను. ప్రథమవీక్షణమున నే నావ్యక్తిని పోల్చుకొనఁజాలక పోయితిని. అతని మొగమువంకకు నేను తెల్లపోయిచూడఁజొచ్చితిని. అతఁడు నన్నుఁ గాంచి "నన్ను గుర్తించి

తివా?" యని యడిగెను. నేను "గుర్తింపలే"దని పలికితిని. అంత నాతఁడు తనజేబులోనికి తనచేతి నిడి "నాపేరు రాజాపతి; నేను జెయిలునకు ......" అని యేమో చెప్పఁబోవుచుండఁగనే నాకు, పదునైదువత్సరములకు పూర్వమునఁ బ్రవర్తిల్లిన సర్వవిషయములును, ఒక్కమారుగ తళుక్కని మానసమున మెఱసిపోయెను. అతఁడు తుపాకినిఁ దీసి నన్ను చంపనుంకించుటకే జేబులోన చేయిదూర్చెనని యనుమానపడి, ఆతఁ డింకను చేయి తీయకమునుందే నాధమముని తుపాకితో నాతనిని కాల్చితిని.

"ఆయభాగ్యుఁడు దెబ్బతిని క్రిందఁబడి మరణింపక పూర్వము నావంకకు జాలినించుచూపులం బ్రసరింపజేయుచు—"సోదరీ! నీవు నన్నన్యాయముగ, చంపితివి. ఆనాడు నేను నీతో నేమంటినోకాని, యిప్పటిస్థితియందు నాహృదయ ముద్రేకపూరితమై యుండలేదు. నీపై నా కెట్టి శత్రుత్వమును లేదు. నిన్ను చంపుటకై నేను రాలేదు. నీతో సాత్త్విక మార్గమునఁ బ్రసంగింపవచ్చితిని. నావద్ద నే యాయుధమును లేదు. నాజేబులోనిది నాతనయ ఛాయాపటము, నేను నీకు దీనిని చూపి......" ఇంతవఱకు చెప్పి యూపిరి డవసన్నబలుఁడై మాటలాడఁజాలక మరణించెను.

"నేను ఛాయాపటమునుగాంచి చాల పశ్చాత్తాపపడితిని. కాని నాచిరకాలశాత్రవము తీరిపోయినదనియును, తలంచినకోరిక, పన్నిన వ్యూహము—సరిగ నెరవేరినదనియుఁ దలంచి సంతృప్తినందితిని. వ్యూహమంతయు నిదివఱకే యేర్పరచుకొనియుండుటచేత, దాని నాచరణమునఁ బెట్టుట కారంభించితిని. నాదుస్తులను విడచి యాతనికిఁ దొడిగితిని. రాజాపతి యుదివఱలో తమయుభయుల విలాసమును చెక్కించి, మాజానకి కొసంగియుండిన యంగుళీయము నప్పటివఱకు నా వ్రేల ధరించుచుంటిని. ఆయంగుళీయముఁ దీసి, రాజాపతి వ్రేలికి పెట్టితిని. నేను తొడిగిన దుస్తులుండఁగానే హత్య జఱిగినట్లు లోకులు తలంపవలయునని, తుపాకిని దీసి, శరీరముపైనున్న రంధ్రమునకు సూటిగాగుఱిపెట్టి దుస్తులపైగాల్చితిని. కాని యించుక గుఱితప్పుట

చేత, సుజాతయొక్క కోపము గాంచుచుంటిని. ఈవిషయమును విచారణ సమయమున చాల సాక్ష్యములు జరిగెను. అది మీ రందఱును విశదమే!

“నేనే హత్య చేయబడితిని, దానికి నాథముని యొసరించి నట్లును లోకులు తెలంపవలయునని యొక కాగితముపై “నన్ను హత్య చేసినవాడు నాథముని” యని వ్రాసి నాముఖమును బట్టి గుర్తింపరాక యుండుటకై—యొక గడ్డను వెలిగించి యాజ్వాలను ముఖమును కాల్చి, లాంతరు బోరగిలబడుటచే కాలినట్లుండుటకై యొక లాంతరును దెబ్బ తగ్గు సమీపమున క్రిందికి పడవేసితిని. రక్తము— జ్వాలయు గలిసి ముఖమును వికృతముగా నొనరించుటచేత రాజాపతి యని యెవ్వరును గుర్తింపజాలక హత్యచేయబడినది నేనేయని తలంచిరి. ఈగందరగోళమునకును—ఇంతగ్రంథము జరుగుటకును కారణము.

రక్తజ్వాలయే!

“తరువాత నేను రాజాపతిదుస్తులను కృత్రిమ వేషమున కర్త్వా ములుగుగడ్డమును మీసమునుగల తీసికట్టును, ఒకరైలుసంచిలోనుంచు కొని, ఆరాత్రిరా బయలుదేరి యచ్చటనుండి నాథముని, నివసించుచుండిన గాంధీ పేటలోని జీర్ణగృహమున కరిగి తెల్లవారువరకును వేచియుండి ఉదయమున నాతడు గోదావరీతీరమునకు బాహిరమునకై చనిన సమయముం గనిపెట్టి రహస్యముగ నాయింటం బ్రవేశించి, యారైలు సంచిని వస్తువులతో సహా కాల్చివేసి, నాథముని తుపాకిని పొయ్యిలో బూడ్చిపెట్టితిని. కొంతసేపటికి నాథముని వచ్చుచున్న యలికిడిని గనిపెట్టి గోదావరీతీరమున కరిగితిని. అప్పటికిసరిగా సీతాలాంచి గాజు మహేంద్రవరమునకు వచ్చుచుతీరమున నిలిచెను. ఆలాంచిపై నెక్కి భద్రాచలమున దిగి, రాధాపతి వేషముతో—బెజవాడ నుండి వచ్చి నట్లు లోకమునకుం బ్రకటనమైతిని.

తరువాత జరిగిన విషయములందఱును తెలిసినవే! కాని— శ్యామునకు మొకటి నన్ను గుర్తించి, నా ప్రయత్నములను చాల భంగ

వరించెను. ఏనను నన్ను గుర్తించువా రుండరనియే నమ్మితిని. నామేన కోడలు నాథమునిని మనసారఁ బ్రేమించి యిరువుర హత్యాపరాధమును తనపైని నిడుకొనుట నామనస్సును మార్చెను. అప్పటికిని నే నెట్టియైన నీనేరమును నాథమునిపైఁ ద్రోయదలంచి గోవిందరావుగారితో వాదించితిని. కాని యాయన నావాదమును నమ్మక జనార్దనునితో ప్రతిఘటించి హంతకుని యందలి నిజరహస్యము నన్వేషించుటయందు కృతార్థులగుచుండుటచేతను, అకారణముగ నాథమునిని ద్వేషించినందువలన నాకు గల్గిన పశ్చాత్తాపము చేతను. నేను మరణించినంగాని సత్యవతికి సౌఖ్యము గలుగదని నేను నమ్ముటచేతను న్యాయముగానే నాత్మహత్యను తలఁచి నిశ్చింతతో జీవత్యాగము చేయుచున్నాను."

పరిశిష్టము

పదునేడవ ప్రకరణము

మనమోహను వ్రాసిన యాత్మకథను విని, యాతఁడు తన సౌఖ్యము నభిలషించి జీవములను విడిచెనని తెలిసికొని సత్యవతి చాల సేపు దుఃఖించెను. గోవిందరావు సత్యవతి నోదార్చి, యాకాగితములన్నిటిఁగూడ తన రిపోర్టునకు గలిపి సర్కారువారికిఁ బంపి నాథమునిపై జనార్దనుఁ డవివేకమున నారోపించిన యపరాధమును తప్పించి రక్షించెను.

అత్యద్భుతమైన గోవిందరావు నిరూపణమునుగాంచి లోకు లందఱును, విస్మయసాగరమున మునిఁగిపోయిరి. జనార్దనుఁడు చాల పశ్చాత్తాపమునొంది గోవిందరాయని పాదములపైఁబడి క్షమింపఁ బ్రార్థించెను. పెద్దవారు తన తప్పును తెలిసికొని. దానిని దిద్దుకొనుటకై గోవిందరావునకు సర్టిఫికేటు నిచ్చుటయేగాక గొప్ప బహుమానము చేయుటకును సర్కారువారికి సిఫార్సు చేసెను.

తరువాత సత్యవతీ నాథమునులకును, శాంతా వేంకటేశ్వరులకును ప్రశస్తాదరముతో వివాహములయ్యెనని వేము తెలుపనక్కఱలేదు. ఆ వివాహములందు గోవిందరావు బహువిధముల సత్కరింపఁబడెను.

ఆయనను కొంతకాలము తన యింటనుండుమని సత్యవతి కోరినను ఆతని యుద్యోగధర్మ మాతని నట్లొనరించుట కవకాశ మొసంగ దయ్యెను. ఆతఁ డొక వార్తాపత్రికను దెచ్చి సత్యవతికిఁ జూపెను. అం దిట్లున్నది.

"భయంకర మగు హత్య! రాజమహేంద్రవరము ఇన్నీసుపేట లోన, విశ్వనాథముగారి గది తాళము వేసియుండఁగనే, లోపల నొక యాగంతుకుఁడు హత్యచేయఁబడియుండెను. విశ్వనాథముగారు రాత్రి నాటకమునుండి యింటికివచ్చి తలుపు తెఱచి చచ్చినవాని గాంచి భీతిల్లి పోలీసువారికి రిపోర్టు నిచ్చెను. పోలీసువారు విశ్వనాథముగారిపై ననుమానించి ప్రస్తుతము జైలులో నుంచిరి. అనుమానింపఁబడిన వ్యక్తి హత్య నెఱుంగనని, నిరాకరించుచున్నాఁడు! హత్యారహస్య మభేద్యముగ నున్నది!—' గోవిందరావా వార్తను సత్యవతికిఁ జూపి,

"అమ్మాయీ! భగవంతుఁడు నాకొఱ కింకొక హత్యాభియోగవిమర్శనమును సిద్ధముగ నుంచినాఁడు. ఈవృద్ధజీవిని, ముసలితనమునందు, శాంతముగ నుండనిచ్చుట యీశ్వరుని సంకల్పము కాదు గాఁబోలును" అనిపలికి, యాహత్యాభియోగమును విమర్శింప నరిగెను.

— సంపూర్ణము —

